
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

21-27, మార్చి 18
రు. 2-50





భయమే అబద్ధాలకి మూలం!

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

స్వేచ్ఛ ఉన్న దేశం మనది ఎవరేధైనా చెప్పవచ్చు దూరదర్శన్‌లో అయినా సరే అందువల్లనే పిబ్రవరి 10న జరిగిన బంద్ విపలమైందని దూరదర్శన్ అన్నా నిజంగానే నాకు ఆశ్చర్యం కలగలేదు అయితే సమాచార శాఖ మంత్రికి బంద్ విపలం కాలేదన్న విషయం స్పష్టంగా తెలుసు రోడ్డు మీదకి వెళ్ళి కొద్ది నిమిషాల పాటు చూసిన వారెవరికైనా అవి నిర్మానుష్యంగా కనిపించాయి ఏవో కొన్ని బస్సులు తిరిగినప్పటికి వాటిలో జనం మాత్రం లేరు కానీ మంత్రిగారు ఏమి చేసారు? పత్రికల వారికి ఫోన్ చేసి వాళ్ళంతా అబద్ధాలు చెపుతున్నారని అన్నారా? అలా చెయ్య లేదు పైగా సమాచార మంత్రి చెప్పిన సాకులు ఎలా ఉన్నాయంటే వాణిజ్య వేత్తల మీద విశ్వనాద్ ప్రతాప్ సింగ్ ధ్వజ మెత్తినప్పుడు ఎందుకలా చేసారని ఆయనని అడిగితే చెప్పిన సమాదానాల లాగే ఉన్నాయవి విధానానికి సంబందించిన విషయాలనే తాము చూస్తున్నా మని వ్యాపారస్తులు వేదింపుకి గురవుతున్నారన్న విషయం అసలు తమకి తెలియదని శ్రీ సింగ్ చెప్పారు సమాచార మంత్రికి ఒక్క నేషనల్ హెరాల్డ్ మాత్రమే చదివే అలవాటు ఉన్నా కూడా బంద్ బ్రహ్మాండంగా విజయవంతం అయిందన్న విషయం ఆయనకి ఆ మర్నాడు తెలిసే ఉండాలి అప్పుడు ఆయన తమ డైరక్టర్ జనరల్‌ని పిలిచి అడిగారా? అడిగి ఉండరు ఎందుకంటే ఇద్దరూ తమ పదవులలో ఉంటారు కాబట్టి కానీ దూరదర్శన్ కొత్త కుర్రకారు మాత్రం ఎప్పటిలాగే ఆనందంగా ఉన్నారు

అబద్ధాలకి వార్తలకి తేడా తెలియని సోవియట్ రష్యా వంటి చోట తప్ప మరో దేశంలో అయితే ఈ పాటికి కొన్ని పెద్ద తలకాయలు పదవులని పోగొట్టుకుని ఉండేవి భారత దేశంలో తైవాన్ వెళ్తేనే అలా జరుగుతుంది ప్రభుత్వ అజమాయిషీలో ఉన్న దూరదర్శన్ అబద్ధాలు చెప్పడం అన్నది ఇది మొట్ట మొదటి సారికాదు శ్రీమతి గాంధి హత్య జరిగిన రోజున ఎప్పుడూ లేనన్ని అబద్ధాలని అది ప్రసారం చేసింది అంతకు ముందే లెప్టినెంట్ గవర్నర్‌గా పదవీ స్వీకారం చేసిన వలీ అనే ఆయన కొద్ది గంటలకి ఒకసారి టెలివిషన్ తెరపై దర్శనమిస్తూ నగరంలో వందలాది మంది వదింప బడుతున్నా పరిస్థితి అదుపులో ఉన్నదని అందరికీ హామి ఇచ్చారు

వి ఎన్ గాడ్గిల్‌ని నిజంగానే నేను తప్పు పట్టను ఎందుకంటే గాడ్గిల్ కూడా బలిరామ్ బగత్ లాగే ఆయన మంత్రిత్వ శాఖకి పేరుకి మాత్రమే అదిపతి సాంకేతికంగా సమస్యలని పరిష్కరించాలనుకుంటున్న ఇప్పుడు ఈ దేశం ఎన్నిక అయిన ప్రజా ప్రతినిదుల చేత పరిపాలింప బడటం లేదు ప్రదాన మంత్రికి అత్యంత సన్నిహితులైన కొందరు అదికార వర్గం వారిచే పాలింప బడుతున్నది మంత్రివర్గం లోని పార్టీ వారికన్నా ఆ అదికార వర్గం వారే ప్రదానికి చాలా దగ్గరివారు తన సంస్థ మీద ద్వేషం ఉన్న నాయకుడు ఉన్నప్పుడే ఇలాంటిది జరుగుతుంది ఆయన ఆ పార్టీలో పెరగలేదు ఆచరణాత్మక మైన రీతిలో ఎలా చూసినా ఆయన బయటి వారే అని చెప్పాల్సి ఉంటుంది అసలు అదికార పార్టీలో గొడవంతా లోపలివారికి బయటి వారికీ జరుగుతున్న సంఘర్షణే బయటి నించి తీసుకు వచ్చిన కాకస్‌కి సంస్థాగతంగా ఉంది దానిని నడుపుతున్న కాకస్‌కి మద్య జరుగుతున్న యుద్ధం లోపల ఉన్న కాకస్‌కి పైవారి కటాక్షం లేదు

శ్రీమతి గాందికి కూడా ఇలాంటి ఇబ్బందే ఎదురైంది పదవిలోకి వచ్చిన కొద్ది సంవత్సరాల లోనే ఆమె తమ సంస్థలోని వ్యక్తులతో పోరాడాల్సి వచ్చింది అప్పుడు ఆమె పార్టీని చీల్చి సంస్థాగత మైన వ్యక్తులందరినీ బయటికి నెట్టారు సంస్థా కాంగ్రెసు వాళ్ళమని వాళ్ళని వాళ్ళే పిలుచుకున్నారు బంగ్లాదేశ్ యుద్ధం వచ్చి ఆమెకి ఊరట కలిగి ఉండకపోతే అప్పుడు శ్రీమతి గాంది ఇబ్బందులలో పడి ఉండేవారు రాజీవ్ కూడా అలాంటి ప్రయత్నమే చెయ్య వచ్చు రాజీవ్ భారతదేశం వ్యవహారం చూస్తుంటే అలాంటి సూచనలే కనిపిస్తున్నాయి కానీ ఇప్పుడు తేడా ఎమిటంటే శ్రీమతి గాంది బయటివారు కారు ఆమె పార్టీ అద్యక్షురాలిగా చాలాకాలం పని చేసి తమ తండ్రి గారిదగ్గర కొన్ని సూక్ష్మాలని గ్రహించారు కానీ రాజీవ్ కనుక పార్టీని చీల్చినట్లయితే ఆయనని పార్టీనించి బయటికి నెట్టే అవకాశాలే ఎక్కువ ఉన్నాయి మొదట నాయకుడు తర్వాత కొందరు దిష్టి బొమ్మలలాంటి వారు మాత్రమే ఆయనతో పాటు బయటికి వెళ్తారు

ఘన విజయాన్ని సాదించిన సంవత్సరంలోపే మొట్ట మొదట తమ విజయానికి తోడ్పడిన మూడు శక్తులని రాజీవ్ బృందం తమకి విరోదులని చేసుకోడంతో విజయాన్ని సాదించింది ఆ మూడు శక్తులు ఆయన పార్టీవారు మద్యతరగతి వాణిజ్య వర్గం శత వార్షికోత్సవ సందర్భంగా బొంబాయిలో ఇచ్చిన అద్యక్షోపన్యాసం కూడా పార్టీకి విదేయుడైన వ్యక్తి కాకుండా రాజ్ నారాయణ్ రాసినట్లుగా ఉన్నది తమ పార్టీలోని వ్యక్తులని వారు ఎక్కువగా పిలవరు గౌరవించరు పైగా ప్రత్యేకమైన పదజాలంతో నిందిస్తారు బహుళ జాతి సంస్థలు విదేశాలలో స్థిరపడిన భారతీయుల ముందు మోకరిల్ల వలసిన అగత్యం లేదు వారిని సగౌరవంగా ఆహ్వానిస్తూ ఇక్కడి మన వాణిజ్య వేత్తలని చిన్న చూపు చూస్తూ వాళ్ళని జైలుకి పంప కూడదు మన ఆర్ధిక వ్యవస్థని అందంగా చిత్రించడం తగదు వనరులు లేనటువంటి భారీ సప్తవర్ష ప్రణాళికలని రూపొందించ కూడదు అన్నిటి దరలూ పెంచి మద్యతరగతి సహనాన్ని పరీక్షించడం మంచిదికాదు రాజీవ్ బృందానికి వాళ్ళు చేస్తున్నదేమిటో వాళ్ళకే తెలియదన్న విషయం స్పష్టమవుతున్నది అంటే దానికి వాళ్ళు కొత్త వారని కాదు అసలు తగిన వాళ్ళే కాదు అయిదేళ్ళ కిందట బహుశ రాజీవ్ గాందికి పంచవర్షప్రణాళిక గురించి దానికి వనరులు కల్పించడం కర్చు పెట్టడం ఎలాగో తెలిసి ఉండదు లోటుబడ్జట్ అంటే తెలియదు ఆ తెలియక పోవటం అన్నది ఇప్పటికి అలాగే ఉన్నది

తెలియక పోవటం అన్నదానిలో నించి బయం పుట్టుకు వస్తుంది బయం నించి అబద్ధాలు పుట్టుకు వస్తాయి మంత్రివర్గ సమావేశంలో చెప్పిన అబద్ధంతో పోల్చి చూస్తే దూరదర్శన్ పై ప్రసారం చేసినది అసలు అబద్ధం కానే కాదు రాజీవ్ బృందం దరల పెరుగుదలతో తమకి ఏ మాత్రం సంబందం లేదన్న బావాన్ని వెలిబుచ్చారు జరిగినదేదీ తమకి తెలియదని అన్నారు ఏదీ సత్యదూరం కాదు దరలు పెంచడం అన్నది ఎందుకు అవసరమైనదో విశ్వనాద్ ప్రతాప్ సింగ్ వివరిస్తూ ఉండగా మధ్యలో సాఠే అడ్డుతగిలారు అయితే సింగ్ ఆయన్ని ఎక్కువ మాట్లాడనివ్వ లేదు సాఠే మాట్లాడేటప్పుడు తాము అడ్డుతగలలేదు కాబట్టి ఆయన కూడా తమకి తమ వాదనని చెప్పడానికి అవకాశం యివ్వాలని సింగ్ అన్నారు ఇంతలో ప్రదాన మంత్రి కల్పించుకుని ఇద్దరూ దేని విషయం తగాదా పడుతున్నారని ప్రశ్నించారు సాఠే అప్పుడు ఒక సంస్కృత శ్లోకాన్ని ఉదహరించారు డూన్ స్కూల్ మాపియా చెవులకి అది అయోమయంగా ఉంది అయితే అది వేరే కథ దరలు పెంచిన విషయం ప్రదాన మంత్రికి పూర్తిగా తెలుసు వాటిని పెంచడానికి ఆయన ఒప్పుకున్నారు కాబట్టే అవి పెరిగాయి ఆ తర్వాత జరిగిన సంఘటనలన్నీ కేవలం ఒక తమాషా కార్యాచరణ సంఘం సమావేశం కూడా బూటకమే ఉన్నత స్థానంలో ఉన్నవారే ఇంత పచ్చి అబద్ధాలు చెప్తుంటే ఇక దూరదర్శన్ నిజం చెబుతుందని ఎవరైనా అనుకుంటారా? □

ఆయన సలహా. విద్యార్థులు ఏ ఇజానికి లోబడక అన్నిటినీ పరిశీలిస్తూ తమ చదువు సాగించాలి అన్నారు స్వామి దయానంద సరస్వతి ఈయనకు పెన్సిల్వేనియాలో ఒక సంస్థ వుంది ఇది భారతీయులకు అమెరికనులకు వేదాంత శిక్షణ కక్ష్యలు నిర్వహిస్తుంది ఈ సంవత్సరం అక్టోబర్ నుంచి మూడేళ్ల తరగతులు ప్రారంభించదలచానన్నారు స్వామిజీ విద్యార్థులు మూడేళ్లపాటు అక్కడే గురుకుల పద్ధతిలో వుండాలి

విజ్ఞానదీపిక 26వ వార్షికోత్సవం -

జంటనగరాల ప్రముఖ సాంస్కృతిక సంస్థ విజ్ఞానదీపిక 26వ వార్షికోత్సవం జనవరి రెండవ వారంలో త్యాగరాజ గాన సభా భవనంలో వైభవోపేతంగా జరిగింది 13వ తేదిన జరిగిన ప్రారంభ సమావేశానికి శ్రీ అక్కిరాజు వాసుదేవరావు అధ్యక్షత వహించగా ఆచార్య దివాకర్ల వేంకటావధాని ప్రారంభోత్సవం జరిపారు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎ రఘువీర ముఖ్య అతిథిగా వున్నారు ఆర్ష దర్శశ్రీ శ్రీ మాటూరి వెంకటసుబ్బరావు ప్రముఖ నాట్యాచార్యులు డాక్టర్ నటరాజ రామకృష్ణను సన్మానించారు ప్రముఖ నర్తకి కుమారి జొన్నలగడ్డ అనూరాధ కూచిపూడి నృత్యం ప్రదర్శించారు డాక్టర్ నటరాజ రామకృష్ణ కుమారి అనూరాధను నాట్య కౌముది బిరుదంతో సన్మానించారు

ఉపశ్రుతి -

వ్రాసిన కాగితాలు చింపి ముక్కలు చేసి ఎక్కడ పారేయాలో తోచక ఒక నిమిషం తటపటాయించి పక్కన వున్న మిత్రులు నిడుదవోలు సుందరేశ్వరరావుగారిని అడిగాను చెత్తబుట్ట వుందా? అని ఆయన వెంటనే జర్నలిస్టుల వద్ద వుండేవే అవి ఇక్కడ పడేయండి అన్నారు

-తిరుమల రామచంద్ర



ముఖచిత్రం

ఆ కళ్లల్లో అమాయకంగా కదలాడే మూగబావాలు ఆ పెదవులపై విరిసీ విరియనట్లున్న ముగ్ధమనోహర చిరుదరహాస చంద్రికలతో అలరారింది అర్చన ముఖచిత్రం

-పాట్నేడి చక్రరావు విశాఖపట్నం

కథలు

14–20 ఫిబ్రవరి 86 అర్చన ముఖచిత్రంతో వెలువడిన పత్రికలో కన్నీటికి వెలుగొచ్చింది కరుణామయి కైకేయి కథలు చాలా బాగున్నాయి

-పట్నాయ్కుని మాలతి ఆమదాలవలస

* * *

కొంగ్రొత్తగా నటనలో అడుగు పెట్టిన అర్చన ముఖచిత్రంతో వెలువడిన పత్రికలోని కుమారి కె కుమారి గారి కన్నీటికి వెలుగొచ్చింది కథలోని లక్ష్మి కృష్ణల పాత్రలు నేటి సమాజానికి దర్పణాలు

-గొర్బిల్ల రమణారావు

-గొర్బిల్ల లక్ష్మిబాయి ఖర్గపూర్

సీరియల్

మనసుకు సంకెళ్ళు సీరియల్ చాలా బావుంది అటు సుధకు ఇటు ప్రతిమకు మధ్య నలిగిపోతున్న రవిని చూస్తే జాలివేస్తుంది

కొండమూరి శ్యామ గుత్తి నపివి

విశ్వగురు జిడ్డు కృష్ణమూర్తి

నేల కూలినది!
అంతిమ ఆధ్యాత్మిక మహావృక్షము!!
ఆ సువిశాల వృక్షశాఖలు ప్రసాదించిన
సుమధుర ధార్మిక ఫలాలనారగించి
ప్రియ శిష్యులైరి ప్రముఖులెందరో!
మోక్షసాధనకు అహరహ ఆధ్యాత్మిక మథనమే మార్గమని
తన జీవనమే ఓ ధ్యానముగా మలచుకొన్న మహాధ్యాని!
జగద్విఖ్యాత తత్వ జ్యోతి!
బ్రహ్మవిజ్ఞాన తేజోమూర్తి!
తెలుగుబిడ్డ జిడ్డు కృష్ణమూర్తి!
బ్రహ్మాండ జ్ఞానయజ్ఞ నిర్వహణలో
కర్మశాస్త్ర విజ్ఞాన సర్వస్వాన్ని సమిధలుగాపేర్చి
తన అమూల్య జీవితాన్ని హవిస్సుగా అర్పించి
అస్తమించిన ధార్మిక ధ్రువతార!
నిష్కామ కర్మ జ్ఞాన యోగి!
అపూర్వ త్యాగి!!
నిరంతర తత్వ సత్యాన్వేషి!
ఆ మహా ఋషి!!

-కె వి వి దేవేంద్రప్రసాద్ ఎలకుర్రు

సీరియల్స్

మీ (మా) అభిమాన పత్రికలో ప్రచురిస్తున్న నాలుగు సీరియల్స్ చాల బాగుంటున్నాయి ఒకదానికి ఒకటి మించి సాగుతున్నాయి చైతన్య స్వరూపం లో సీత పాత్ర సానుభూతి కలిగిస్తుంది ఇక త్రి–డి సీరియల్ త్రివేణి రచయిత సమాజంలో జరుగుతున్న వాస్తవాలను చిత్రకరిస్తున్నారు మనసుకు సంకెళ్ళు కూడ సంకెళ్ళను తెంచుకోలేక సతమత మవుతున్న పాత్ర సుధ పాత్ర ఇలా ఒకదాని కొకటి పోటీపడి మరి సాగుతున్నాయి కథల విషయానికొస్తే అన్ని వైవిధ్యమున్న కథలే

కె సోమశేఖర్ అనంతపురం □

Printed and Published for Nageswara Rao Estates Private Ltd , by S Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada 3, Editor S Radhakrishna
Phones Business 61247, 61248, Editorial 75667



కలల అలల మంచు తెరలంత పల్చన

పొగమంచుకన్నా పల్చన. ఎగిరే ఈకకన్నా తేలిక. అదే మీకు కోరే ఏకాంత నిస్తుంది. డ్యూరెక్స్ ఫెదర్ లైట్ అంతర్జాతీయ కండోము ఇప్పుడు ఇండియాలో లభిస్తున్నాయి.

ప్రపంచానికి తెలిసిన అతి శ్రేష్ఠమైన, సుస్థిరమైన సురక్షితము ఫెదర్ లైట్ మీకు అందిస్తున్నాము.

అతి పల్చనిది

డ్యూరెక్స్ ఫెదర్‌లైట్

ఇది జగమెరిగిన గొప్ప అనుభవం.


MAA (S) LRDF 2A TEL 85


పద్మాలయా స్టూడియోస్ (ప్రై) లిమిటెడ్
PADMALAYAPUBS
సింహాసనం
70mm
స్టీరియో ఫోనిక్ సౌండ్
కథ స్క్రీన్‌ప్లే ఎడిటింగ్
నిర్మాత దర్శకత్వం
కృష్ణ
నిర్వహణ
జి హనుమంతరావు,
జి ఆదిశేషగిరిరావు
సంగీతం బప్పీలహరి మాటలు త్రిపురనేని మహారథి పాటలు ఆత్రేయ,వేటూరి
ఫొటోగ్రఫీ వియస్ ఆర్ స్వామి కళ భాస్కరరాజు ఫైట్స్ వీరుదేవగన్ నృత్యం శ్రీనివాస్

ఇప్పుడు మీకోసం తెచ్చాం
కొత్తరుచులను మేళవించిన క్రీమ్‌బిస్కెట్లు



అంతా నిశ్శబ్దం సరళమైన నిశ్శబ్దం



మీకు ఏళ్ళతరబడి లోటుపాట్లు లేకుండా సేవ చెయ్యడానికి జపాన్‌వారి సాంకేతిక పరిజ్ఞానం ఇప్పుడు ఆల్విన్ ద్వారా తోడ్పడుతుంది

సాటిలేని నిరంతర సేవ మేటిలేని
పనితనం నిశ్చలమైన నిశబ్దమైన
సమర్థత

అవే కొత్త ఆల్విన్ 2000
ఎస్ ఎల్ సిరీస్ రిఫ్రిజిరేటర్లు
మీ కోసం జపాన్ వారి సాంకేతిక
పరిజ్ఞానం మరియూ గ్యారంటీతో
లభిస్తున్నాయి

హిటాచీవారి లైసెన్సుతో తయారు
చేయబడిన కంప్రెస్సర్ సాఫీగా
నిశబ్దంగా పనిచేస్తుంది

అత్యుత్తమమైన రోల్‌బాండ్ ఫ్రీజర్
అతి ఎక్కువ చల్లదనాన్ని అతి
తక్కువ వ్యవధిలో ఇస్తుంది

అల్విన్ 10 శాతం తక్కువ
విద్యుచ్ఛక్తి వినియోగిస్తుంది

170 నుండి 250 వోల్ట్స్ విద్యుచ్ఛక్తికి
తగినట్లు తయారుచేయబడినది కనుక
వోల్టేజ్ స్టెబిలైజర్ ఉపయోగించ
నెక్కరలేదు

స్వయంగా నీరు తోడివేసుకొనే పద్ధతి
ఉన్నందువలన డీఫ్రాస్టింగ్ మరింత
సులభం

అల్విన్ రిఫ్రిజిరేటర్లు 85 165
300 లీటర్స్ సింగిల్ డోర్
మోడల్స్‌లోను, మరియు 165,
300 380 లీటర్స్ డబుల్‌డోర్
మోడల్స్‌లోను లభిస్తున్నాయి
వివిధ రకాల్లో, సైజుల్లో మీ ఎంపికకోసం


మీకు జీవితాంతం అతి త్వరితమైన
సేవ దేశమంతటావున్న అల్విన్
డీలర్లద్వారా లభిస్తుంది
అందుకోసమే

7 సంవత్సరాలు గ్యారంటీ

IS 1476

ఆల్విన్

2000 ఎస్ ఎల్ రిఫ్రిజిరేటర్లు



హిటాచి వారి నుండి లైసెన్సు పొందినది


HITACHI

అన్ని సమయాలకు ఆల్విన్

ఆల్విన్ ఏరియా సేల్స్ ఆఫీసులు ఈ దిగున స్థలాలలో వున్నాయి

అహమ్మదాబాద్ బెంగుళూరు భోపాల్ భువనేశ్వర్ బొంబాయి కలకత్తా చండీఘర్ ఢిల్లీ ఎర్నాకులం గౌహతి ఘజియాబాద్ హైదరాబాద్ జైపూర్ కాన్‌పూర్ మద్రాసు పాట్నా విజయవాడ మరియు విశాఖపట్నం

MAA(S) ALN 14A TEL 85



సీక్రెట్ ఏజెంట్ విక్రమ్
10
ప్రపంచంలో అతి పురాతనమైన ఎత్తు ఇది అయినా దానికి అతను చిత్తు అయిపోయాడు
త్వరగా రా అతని కేక వాళ్ళకి విని ఎంచే ఉంటుంది
29/10
వాళ్ళు రేడియో గదిని చేరుకుంటారు-
ఊ! త్వరగా చెప్పు ఈ ప్రదేశాన్ని గుర్తించే సంకేతం ఏమిటి
92 తూర్పు 26 ఉత్తరం
అందర్నీ బాదటమే నా ఉద్యోగంలా ఉంది
అయితే నేం? అదే వాళ్ళకి తగినటువంటిది
హలో తూర్పురంగం మిలిటరి కేంద్ర కార్యాలయమేనా? కాప్టెన్ మల్హోత్రాతో మాట్లాడాలి చాలా ముఖ్యం
హలో కాప్టెన్ మల్హోత్రాయేనా? సరే నేను విక్రమని మాట్లాడుతున్నాను కొంత సైన్యంతో ఈ ప్రాంతాన్ని చుట్టుముట్టండి గుర్తులు చెబుతాను
చెప్పు
1983
92 తూర్పు 26 ఉత్తరం మీతో పాటు ప్రేలుడు పదార్థ నిపుణుల్ని కొందర్ని తీసుకురండి ఇక్కడ భూమిలో మందు పాతరలు ఉన్నాయి
ఓ గంటసేపు కని పెట్టి ఉండు త్వరగానే అక్కడికి వచ్చేస్తాను
ఈలో గా మనం కొంత సాక్ష్యాన్ని సేకరిద్దాం నీకు రికార్డులు ఉన్న గది తెలుసుగా?
అలాగే వెళ్దాం పద
© RANG REKHA FEATURES PVT LTD
వాళ్ళు తప్పించుకున్న సంగతి అప్పటికో తెలిసిపోయినా ఎవరి కంటా పడకుండానే రికార్డులున్న గదిక చేరుకుంటారు
రికార్డులు
(ఇంకా ఉంది)

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు

దేశోద్ధారక కాశీనాథుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు (1938 1972)

21 27 మార్చి 1986

శ్రీ క్రోధన నామ సం పాల్గుణ శు దశమి

సంపుటము 78 సంచిక 28

సంపాదకుడు

శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల	రు	2-50
పోస్టులో 6 నెలల చందా	రు	71-50
పోస్టులో 12 నెలల చందా	రు	143-00

ఆంధ్రపత్రిక కార్యాలయము,

గాంధీనగరం విజయవాడ 520 003

విషయానుక్రమణిక

పై వారమే ప్రారంభం!

నేటి సమాజంలో స్త్రీల సమస్యలకి ప్రతిబింబం

పెళ్ళి అంటే నూరేళ్ళ పంట!

అదే ఆమె పాలిట జీవన్మరణ సమస్య అయితే

ప్రపంచాన్ని ఎదిరించగలదా?

యువ రచయిత్రి కాకాని కమల

సరికొత్త సీరియల్ నవల

జీవితం చేజారిందా?

* * *

జయసుధ సమాధానాలు

* * *

కొత్త శీర్షిక

ఇద్దరూ ఉద్యోగస్తులైతే....?

ఐ. ఏ. ఎస్. దంపతులతో ఇంటర్వ్యూ!

* * * * * * * * *

త్వరలో ప్రారంభం!

[illegible]

వృత్తికి ప్రవృత్తికి మధ్య సంఘర్షణ!


ఎం. డి సౌజన్య

కొత్త సీరియల్ నవల

బలికోరిన ప్రేమ

సీరియల్

ఎన్.భారతీదేవి



ప్రేమసాగరం

(గతసంచిక తరువాయి)

రెండు చేతుల్లో ముఖం దాచుకుంది ఏడుస్తూ జయరాం లేచి ఆమెకు దగ్గరగా వచ్చి గాఢంగా ఆమెను కౌగిలించుకుని పెదవులమీదా మెడమీదా కనురెప్పలమీదా ముద్దులు పెట్టాడు నేత్రాంచలాలలో నీళ్ళు చిమ్ముతుండగా అతని గుండెలకు మరింతగా హత్తుకుపోయింది

ఆమెనలాగే పసిపాపను ఎత్తుకున్నట్టుగా రెండు చేతులతో ఎత్తుకుని బెడ్‌రూములోకి తీసుకొచ్చాడు ఆర్తిగా ఆమెను అల్లుకుపోయాడు

భర్త ఛాతీమీద తలపెట్టుకుని పడుకుంది స్వప్న బెడ్‌లైట్ కాంతికిరణాలు ఆమె ముఖంమీద పడుతున్నాయి చిరు చెమటకు తడిసిన ముంగురులు నుదుటిమీదా చెంపలమీదా అతుక్కున్నాయి ఎన్నాళ్ళకో అమరిన ఆ సుఖానికి ఆమె ముఖంలో కొత్త వెలుగు తృప్తి కనిపిస్తున్నాయి

తలెత్తి ఆమె వైపు చూసాడు చెదిరిన చీర కుచ్చిళ్ళు జారిపోయిన పమిట ఆమె కళ్ళలో అలసటతో నిండిన తృప్తి

స్వప్నా!

ఊఁ! మత్తుగా మూలిగింది

ఒక్క విషయం చెబుతాను ఏమనుకోవు గదూ

చెప్పండి!

నువ్వు రఘునాథ్ ఇంటి కెళ్ళటం నా కిష్టం లేదు

ఎందుకని?

కారణం ఇదని చెప్పలేను

నామీద అనుమానమా?

చ కలలో కూడా నీమీద నా కలాంటి ఆలోచనలు రావు

అంతనమ్మకమున్నప్పుడు నేను వెళితే ఏం?

నమ్మకానికి జెలసీకి తేడా లేదంటావా?

ఆ తేడాలు నాకు తెలియవు

నువ్వు నాకు దూరమయిపోతున్నావన్న బయం నాకు మనశ్శాంతి లేకుండా పోతుంది నువ్వు లేని జీవితాన్ని ఊహించలేను మగాడు తప్పు చేస్తే ఆడది సహనంతో బరించగలదు గానీ ఆడది తప్పు చేస్తే మగాడు బరించలేడు క్షమించలేడు నన్ను అర్థం చేసుకోగలవా స్వప్నా?

స్వప్న మామూలు ఆడది అతని మాటలకు కరిగి పోయింది ఆ క్షణంలో అతన్నెప్పుడూ బాదపెట్టకూడదనుకుంది అతనిమీద ప్రేమ ముంచుకొచ్చింది

ఆత్మను చంపుకుని అవమానాల్ని బరిస్తూ భర్త నీడన బ్రతకటమే ఆడదాని లక్షణం అటువంటి ఆడదాన్నే సమాజం గౌరవిస్తుంది

★ ★ ★ ★

మోహినీ! నీ కెన్నిసార్లు చెప్పాను బాబును ఆ గొడ్డు మోతుదాని దగ్గరకు వెళ్ళనివ్వవద్దని ఎన్నిసార్లు చెప్పినా వినిపించుకోవు ఇప్పుడు బాబుకు వళ్ళు వెచ్చబడింది స్వప్న మెట్లు దిగి వస్తుంటే, మోహినివాళ్ళ రూములో నుంచి వరలక్ష్మి గొంతు పెద్దగా వినిపిస్తుంది

ఎందుకంత పెద్దగా గొంతు చించుకుని అరుస్తావు ఆవిడ వింటుంది నీకీమధ్య గొంతు బాగా ఎక్కువయింది అంది మోహిని స్వప్న వింటుందేమో అని ఆమె బయం స్వప్నను బాధపెడితే జయరాం బాదపడతాడన్న విషయం అర్థమయింది ఆమెకు భర్త కోసం స్వప్నను మాటలతో బాదపెట్టటం మానేసింది

నేనేం మాట్లాడినా నీకు అరుపులుగానే వినపడతాయి నరుడి కంటి చూపుకు నల్లరాయి బ్రద్దలయి పోతుందంటారు బిడ్డడికి జ్వరం అల్లుడుగార్కి పోన్ చెయ్యి డాక్టర్‌గార్ని పంపిస్తారు

ఈమాత్రం దానికి డాక్టరెందుకు?

అల్లుడిగారి పంచప్రాణాలు బాబే బాబుకు జ్వరంగా ఉంటే ఎందుకు పోన్ చెయ్యలేదని కోప్పడతారు ముందు ఫోన్ చెయ్యి

స్వప్న ఎదురుగా పోన్ చెయ్యాలంటే సంకోచం మోహినికి

అమ్మా! వంట మనిషితో చెప్పు బాబుకు జ్వరంగా ఉందని స్వప్నతో చెప్పమని ఆమెకు చెబితే ఆమే వాళ్ళ ప్యామిలీ డాక్టర్‌కు పోన్ చేస్తుంది

నువ్వింత అమాయకురాలివేం? మధ్యలో అది పోన్‌చెయ్యటం ఎందుకు? ఈ ఇంటికి నువ్వు కూడా యజమానురాలివి అంతేకాదే రేపు నీ కొడుకే ఈ లంకంత ఇంటికి ఈ ఆస్థికి వారసుడు

హాలులో ఉన్న మెట్లమీద నుంచి స్వప్న మెల్లగా దిగిరావటం గది గుమ్మానికి ఎదురుగా ఉన్న వరలక్ష్మి చూస్తూనే ఉంది ఆమె కూతురుతో మాట్లాడుతున్నట్టు ఉన్నా తను వినాలనే మరింత పెద్దగా మాట్లాడుతుందని గ్రహించి పరుగున మెట్లెక్కి తన బెడ్ రూములోకి వెళ్ళింది స్వప్న

తనా వరలక్ష్మి మాటలు వినలేదు అందుకే వెనక్కి వచ్చింది

గుండెల్లో సన్నని మంట తనకు పిల్లలు లేరన్న బాదకంటే ప్రతిసారి వరలక్ష్మి గొడ్డుమోతు ఆడది అనటమే బరించలేనంత బాదనిపిస్తుంది రోజంతా దిగులుగా బాదగా గడిపే ఆమెకు వరలక్ష్మి మాటలు గుండెల్లోని గాయాన్ని కెలుకుతున్నట్టుగా ఉంటాయి బాద ఎక్కువయి స్వప్న కన్నీరు వరదలవుతుంది

జరిగిన కథ–9 మోహినిని రహస్యంగా గుళ్ళో పెళ్ళి చేసుకున్నాడు జయరాం మోహినికి కొడుకు పుట్టాడు మోహినిని, బాబుని వాళ్ళతో పాటు మోహిని తల్లిని స్వప్న ఇంటికి తీసుకువచ్చేసాడు జయరాం స్వప్నకు రోజు రోజుకి జీవితం సమస్యలమయం అవుతోంది జయరాం ఎంతగా తనను బాదించినా స్వప్న అతన్ని వదలి ఎక్కడా ఉండలేక పోతోంది

స్వప్నా! ప్రేమే జీవితం కాదు జీవితంలో ప్రేమ ఒకభాగం నిన్ను కాదన్న జయరాంను అంటిపెట్టుకుని ఉంటూ బాధపడతావెందుకు ఆ నరకంలో నుంచి బయటకురా మనస్సుకు ఏదో ఒక వ్యాపకాన్ని కలిగించుకో ఆ ఉత్సాహమే నీ బాధను మాయం చేస్తుంది అంటూ ఆమె బాధను వుపశమింప జేస్తాడు రఘునాథ్ అతను చెప్పే తీరులో అతను తనకోసం ఎంత ఆరాటపడుతున్నాడో, ఎంత బాధపడుతున్నాడో అర్థమవుతుంది స్వప్నకు

వరలక్ష్మి నన్నెందుకలా శతృవులా బాధపెడుతుంది ఆమెకు నేనేం అన్యాయం చేసాను? ఆమెకు ఇంటిని అప్పజెప్పాను ఆమె కూతురుకు నా సౌభాగ్యాన్ని నా భర్తనూ అప్పగించాను వాళ్ళరక్తం పంచుకుపుట్టిన బాబుకే ఈఆస్తినికూడా అప్పగించబోతున్నాను ఇంకా ఎందుకు నామీద శతృత్వం? లక్షల ఆస్తిని సంతోషంతో బాబు కివ్వబోతున్న నేను బాబుకు పరాయిదాన్నా? నా చూపు తగిలే బాబుకు జ్వరం వచ్చిందా?

ఆలోచనల నుంచి తేరుకుని బాబుకు జ్వరంగా ఉందన్న విషయం భర్తకు చెబుదామని సోఫాలో నుంచి లేచి ఫోన్‌వైపు నడిచింది ఇంతలో కారు చప్పుడు వినిపించింది కిటికీలో నుంచి బయటకు చూసింది అప్పటికే జయరాం కారు దిగి లోపలికొస్తున్నాడు

మోహిని ఆఫీసుకు ఫోన్ చెయ్యటం ఆయన రావటం కూడా జరిగింది కాబోలు అనుకుంది బరువుగా నిట్టూరుస్తూ, కిటికీలో నుంచి బయటకు చూస్తూ అలాగే నిల్చుంది

మోహిని బాబు నెత్తుకుని కారు దగ్గర కొచ్చింది ఆ వెనుకే లోపలినుంచి వచ్చిన జయరాం కారు ముందు సీటుడోర్ తెరిచాడు ఆమె కూర్చోగానే డోర్ మూసి తిరిగొచ్చి స్టీరింగ్ ముందు కూర్చుని స్టార్ట్ చేసాడు కారుగేటు దాటి వెళ్ళిపోయింది

కనీసం భర్తకూడా తనను మాట్లాడించకుండా హాస్పటల్‌కు రమ్మని చెప్పకుండా మోహినిని బాబునూ తీసుకుని వెళ్ళటం గుండె పిండినట్లనిపించింది వీళ్ళంతా ఎందుకు నన్నిలా పరాయిదానిలా చూస్తున్నారు వీళ్ళకు నేనేమి కానా? అలా అయితే, ఏ అనుబంధంతో వీళ్ళంతా నా ఆస్తిని అనుభవిస్తున్నారు?

డాడీ! నాకోసం నువ్వుకొన్న పద్మినీ ప్రీమియర్ కార్‌లో ఎవరు ప్రయాణం చేస్తున్నారో తెలుసా? అంటూ ఏడుస్తూ సోఫాలో కూలబడిపోయింది

* * * *

వంటమనిషి వచ్చి రఘునాథ్ వచ్చాడని చెప్పగానే, ఆతృతగా, గదిలో నుంచి వచ్చింది స్వప్న ఎడారిలో ప్రయాణం చేస్తూ, దాహంతో అలమటించిపోతున్న వానికి చెట్టు నీడకుచేర్చి తాగటానికి చల్లటి నీళ్ళిస్తే ఎంతసేద తీరినట్టుగా ఉంటుందో రఘునాథ్ కనిపిస్తే అలా స్వాంతన కలుగుతుంది రగులుతున్న ఆమె మనస్సుకు

బహుకాల దర్శనం వర్షంగాని రాదుకదా? నవ్వుతూ అంటూ అతని కెదురుగా కూర్చుంది స్వప్న

నీతో ఒక విషయం మాట్లాడాలి

ఏమిటో ?

మన స్కూలు విషయాలు చూస్తున్న పరాంకుశంగార్కి ఆరోగ్యం బాగలేదు ఆయన భిలాయ్‌లో ఉంటున్న కొడుకు దగ్గరకు కుటుంబంతో సహా వెళ్ళిపోవాలనుకుంటున్నారు

అయితే? ఆర్థోక్తిగా అంది

నీ కెలాగూ ఏ వ్యాపకం లేదు నువ్వా స్థానాన్ని భర్తీ చేస్తే బావుంటుందన్న ఆలోచన కలిగింది వెంటనే నీ దగ్గర కొచ్చాను రేపు సాయంత్రమే ఆయన వెళ్ళిపోతున్నారు

నీ కిదివరకే చెప్పానుగా? నేనెలాంటి వ్యాపకం పెట్టుకోదలుచుకోలేదని!

స్వప్నా! నీ ధోరణి నీదేగాని నా మాట వినిపించుకోవేం? సమర్థవంతులయిన వాళ్ళు లేకపోతే, ఏదయినా అస్తవ్యస్తంగా తయారవుతుంది అది మా అమ్మా, నాన్నగారి పేరుతో నడుపుతున్న స్కూలు అక్కడ ఎంతో మందికి విద్యా దానం జరుగుతుంది సక్రమమయిన శిక్షణ ఇచ్చే స్కూలుగా ఇప్పటివరకూ మంచిపేరుంది ఆ పేరును



ప్రేమసాగరం

పోగొట్టుకోకుండా ఉండాలంటే ఆ వ్యవహారాలన్నీ నువ్వు చూడాలి రోజూ సాయంత్రం రెండు గంటలు ఆఫీసు రూములో కూర్చుంటే చాలు

మరో సారయితే అతని అభ్యర్థనను త్రోసిపుచ్చేదేమో? వరలక్ష్మి మాటలు మోహినీ జయరాంల శృంగారం అడపాదడపా ఆమె కళ్ళబడటం అదిగాక రోజూ అయిదింటికల్లా జయరాం ఇంటి కొస్తాడు వచ్చిన దగ్గర్నుంచి బాబు నిద్రపోయేవరకూ బాబుతోనే ఉంటాడు ఆ సమయంలో అతని పక్కన మోహి నుంటుంది అతను వచ్చేవరకూ కిటికీలు తలుపులు మూసుకుని గదిలో ఉంటుంది స్వప్న ఆ సమయంలో మనస్సూ శరీరం మంటల మధ్య కాలుతున్నట్టుగా ఉంటుంది

ఆ నరకాన్ని భరిస్తూ ఆ సమయంలో ఇంట్లో ఉండేకంటే స్కూలు విషయాలు చూస్తూ అక్కడ గడపటమే మంచిదనుకుంది

ఏమిటి ఆలోచిస్తున్నావు? అన్నాడు రఘునాద్

ఎలాగయినా స్వప్నను ఒప్పించి రోజులో కొద్దిసేపయినా ఆమెను ఆ ఇంట్లో నుంచిబయటకు తీసుకురావాలని అతనుద్దేశ్యం

వంటమనిషి ప్లేటులో లడ్డూలు బూంది తీసుకొచ్చి వాళ్ళముందున్న టీపాయ్‌మీద పెట్టింది వరలక్ష్మికి ఆ రెండు తినుబండారాలంటే చాలా ఇష్టం అయిపోకముందే తయారు చేసి డబ్బాలకు నింపుతుంది

రఘునాద్‌కు ఆ రెండూ తినటం ఇష్టం ఉండదు స్వప్న బాధపడుతుందని ప్లేటు ఖాళీ చేసాడు

చెప్పు స్వప్నా! నన్ను వెళ్ళమంటావా? మౌనం అంగీకారంగా తీసుకోవచ్చా?

అలాగే బావా! రోజూ రెండు గంటలు సాయంకాలం అంతేగా?

అవును స్వప్నా ఒక్కగంట ఉన్నా చాలు

అలాగే!

రేపు సాయంత్రం నువ్వు స్కూలు కొస్తావుగా?

తప్పకుండా అంది తేలికపడిన మనస్సుతో రఘునాద్ ఇంటి కెళ్ళిపోయాడు

* * * *

స్వప్న రోజూ సాయంత్రం, స్కూలు దగ్గర కెళుతుంది అనాథలయిన పిల్లలు అక్కడే భోంచేసి అక్కడే ఉండి చదువుకుంటారు వాళ్ళకయ్యే ఖర్చంతా రఘునాదే భరిస్తాడు వంటవాళ్ళు సరిగ్గా వండి వడ్డిస్తున్నారా? లేదా? అని చూసుకోవటం రఘునాథ్ అందిస్తున్న డబ్బు పిల్లల కుపయోగపడుతుందా? లేక వేరే వాళ్ళ చేతుల్లో కెళుతుందా?

పిల్లలు కట్టే ఫీజులు వాటికి సంబంధించిన లెక్కలు ఇవీ స్వప్న చూడాల్సిన విషయాలు స్వప్నకు శ్రమ లేకుండా ఈ విషయాలన్నీ రామనాదంగారు దేనికది క్లియర్‌గా లెక్కరాసి స్వప్న ముందుంచుతారు స్వప్న ఒకసారి ఆ ఫైలు చూస్తుంది అంతే రామనాదంగార్కి పిల్లలుగాని నా అన్నవాళ్ళుగాని ఎవరూలేరు ఆయన స్కూలు మాష్టరుగా పనిచేసి రిటైరయ్యారు పించనుతో గడుపుకుంటారు రఘునాద్ చిన్నతనంలో ఆయన దగ్గర చదువుకున్నాడు ఆయన్ని కావాలని రిటైరయింతర్వాత తీసుకొచ్చి ఈ బాధ్యత అప్పగించాడు అందుకుగాను ఆయనకు వెయ్యి రూపాయ లిస్తున్నాడు

నాఅన్నవాళ్ళు ఎవరూలేని రామనాదంగారు ఆ డబ్బును అనాదలయిన ఆ పిల్లలకే ఖర్చు పెడుతుంటారు ఆయనంటే మొదటిసారి చూడగానే చాలా గౌరవభావం కలిగింది స్వప్నకు

ఆయన కూడా స్వప్నను కన్న కూతురిలా అభిమానిస్తూ ఎంతో ప్రేమగా అమ్మా! స్వప్నా! అని పిలుస్తారు ఆ స్కూలులో చిన్న పిల్లల మధ్యగడిపే సమయంలో తన పాత జీవితానికి తెరపడినట్టుగా ఆ జ్ఞాపకాలుండవు ఎల్లం మధ్య నున్నంతసేపూ గంటలు క్షణాలా గడిచిపోతాయి

స్కూలు ఆవరణలో చాలా రకాల పూలచెట్లున్నాయి హాస్టల్‌లో ఉండేపిల్లలు మాత్రం ఉంటారక్కడ మిగతా పిల్లలు స్కూలయిపోగానే వెళ్ళిపోతారు


చిన్నపిల్లలు పూలమొక్కలు రామనాదం మాష్టారి ఆప్యాయతా ఇవన్నీ స్వప్న బాధను మరిపిస్తాయి ఆ కొద్దిసేపు రఘునాద్ ఎప్పుడో వారానికి ఒకసారి స్కూలు దగ్గరకొచ్చి అవసరమయిన డబ్బు రామనాదం మాష్టారి కిచ్చి వెళుతుంటాడు రఘునాథ్ ద్వారానే స్వప్న విషయమంతా ఆయనక్కూతెలిసింది ఆమె ఉన్నంతసేపూ ఏం మాట్లాడితే ఆమె మనస్సు ఏం బాధపడుతుందో అన్నట్టుగా ఉంటారు ఆయన ఆ పిల్లలను చూస్తూ తనకు పిల్లలు లేరన్న విషయాన్ని మరిచిపోగలుగుతుంది


తల్లి ప్రేమకు కరువయిన ఆ అనాదలు స్వప్నద్వారా ఆ మమతానురాగాలను పొందగలుగు తున్నారు పండుగలకు వాళ్ళకు కొత్త బట్టలు తన డబ్బుతో కుట్టించటం ఆదివారాలు స్వీట్సు పంచటం చేస్తూ వాళ్ళపాలిట దేవతలా మారింది స్వప్న


అడుగడుగునా అవమానాలతో రగిలిపోయిన ఆమె హృదయం ఆ పసివాళ్ళ అభిమానంతో తేరుకుంటుంది జీవితానికి వెలుగు అనుకున్న భర్త మోసం చేసినా ఆ పిల్లలు అమ్మ అన్న భావంతో చూస్తుంటే తన జీవితానిక్కూడా అర్థముందన్న తృప్తి కలుగుతుంది ఆమెకు తనను అభిమానించే వాళ్ళకు తన జీవితాన్ని అంకితం చెయ్యాలనుకుంది

కానీ స్వప్నకు తెలియదు వరలక్ష్మి చేస్తున్న ప్రచారం గురించి జయరాం ఆఫీసు నుంచి వచ్చి వరండాలో కూర్చోవటం ఆలస్యం అతను వినేలా ఏదో ఒకటి అనటం–


నిప్పులేనిదే పొగరాదంటారు ఇదేం విడ్డూరమో! కలికాలం కాకపోతే ఏమిటి? నాలుగు గంటలయితేచాలు టింగు రంగా మంటూ






హార్లిక్స్ మా కుటుంబంలో ప్రతి ఒక్కరికి మిత్రుడు వంటిది - రోజంతా ఆఫీసు పనితో అలసి వచ్చే మా శ్రీవారికి, కాలేజికి, డాన్సు క్లాసుకి వెళ్ళివచ్చే మా అమ్మాయికి, ఫుట్‌బాల్ హీరో మా అబ్బాయికి. అంతెందుకు, రోజూ మార్కెట్ పని ముగించుకుని ఇంటికి వచ్చాక , నేను కూడా ఒక కప్పు హార్లిక్స్ త్రాగవలసిందే! హార్లిక్స్ మాలో ప్రతి ఒక్కరికి మేలు చేస్తుందని నా నమ్మకం.
మాల్టెడ్ బార్లీ, వెన్నతో కూడిన పాలు, బంగారు వన్నె గోధుమంలోని పోషక శక్తుల మంచితనమంతా. చక్కగా రంగరించబడిన హార్లిక్స్ ఎంతో రుచికర మైన పానీయం.
పోషక శక్తిని సమకూర్చేందుకు ఉత్తమ మార్గంగా అందరు నమ్ముతారు. 100 సంవత్సరాలకు పైగా ప్రపంచమంతటా లక్షలాది కుటుంబాలు హార్లిక్స్‌ని నమ్ముకున్నాయంటే ఆశ్చర్యం ఏముంది?
Horlicks
The Great Nourisher
కొత్త సమయం, కొత్త రూపం
మంచి పుష్టికరమైనది

హరిహరతత్త్వం



శివుణ్ణి మాత్రం ఆరాధ్య దేవతగా పూజిస్తున్న శైవమతం, విష్ణువుని మించిన దేవుడు లేడని భావిస్తున్న వైష్ణవ మతం దేశమంతటా ప్రాచీన కాలం నుంచీ బహుళ ప్రచారంలో ఉన్నది ఎవరి మట్టుకువారు తమ మతమే గొప్పదనే దురహంకారంతో పరస్పరం వాద వివాదాలకు పూనుకోవడం, కలహించడం, అత్యాచారాలకు దిగడం కూడా జరుగుతూ వుండేది విష్ణు పాదాలనుండి ఉద్భవించిన గంగను శివుడు నెత్తి మీద చల్లుకున్నాడని వైష్ణవులు అంటే, త్రిపురాసుర సంహారమప్పుడు విష్ణువు శివునికి బాణమైనాడని శైవులు! ఇలా లేనిపోని వాదాలు సాగేవి తత్త్వం తెలియక పోవడంవల్ల ఇలాగ వాదించుకోవడం జరిగేది యధార్థాన్ని గమనిస్తే గంగ (జలం) విష్ణుపదం (ఆకాశం)నుండి ఉద్భవించి, అత్యున్నతమూ, శివుని నివాసము అయిన కైలాస పర్వత శిరస్సు పయిపడి, నేలకు మూడు పాయలుగా ప్రవహించి నది అందువల్లనే గంగానదికి త్రిపథగ (మూడు మార్గములుగా పోవునది) అనే పేరు వచ్చింది

కొంత కాలానికి, ఈ మత వైషమ్యాలను నశింపజేయుడానికి హరిహర తత్త్వం ఏర్పడి బాగా పని జేసింది శివకేశవులకు బేదం లేదని తత్త్వవేత్తలు నిర్ణయించారు సుప్రసిద్ధంగా ఉన్న యీ శ్లోకాలు చాలా మంది ఎరిగి ఉన్నవే! చూడండి-

శివాయ విష్ణురూపాయ
శివరూపాయ విష్ణవే,
శివస్య హృదయం విష్ణుః
విష్ణోశ్చ హృదయం శివః
యథా శివమయో విష్ణు
రేవం విష్ణుమయః శివః,
యథాంతరం న పశ్యామి
తథామే స్వస్తిరాయుషి

శివుడు విష్ణురూపుడు అట్లే విష్ణువు శివరూపుడు శివుని హృదయమే, విష్ణువు, విష్ణుని హృదయమే శివుడు, విష్ణు వెట్లు శివమయుడో, అట్లే శివుడు విష్ణుమయుడు వీరిరువురికి బేదమేలేదు ఇట్టి బావమే కలిగి, వీరికి వ్యత్యాసం ఏ మాత్రమూలేదని తెలిసికొన్నప్పుడే నాకు ఆయుశ్శుభములు లభించును అనే వీని అభిప్రాయం

దీనిని గ్రహించి శైవులూ, వైష్ణవులూ పరస్పరం బిన్నాబిప్రాయాలను, బేదబావాన్ని విడిచి ఐక్యబావాన్ని పొంది కలిసి మెలిసి ఉండడం ఎంతో అవసరం

—బులుసు వేంకట రమణయ్య

ప్రేమసాగరం

సింగారించుకుని బయలుదేరుతుంది ఎక్కడ కెళుతుందో ఏం రాచకార్యాలు వెలగబెడుతుందో తెలియదు ఏ ఎనిమిది గంటలకో ఇంటికి చేరుకుంటుంది అదేమని అంటే నా ఇల్లు నా ఇష్టం మీరంతా నా నౌకర్లు అంటూ పెద్దా చిన్నా అని కూడా లేకుండా ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతుంది ఏదో పెద్దదాన్ని చూసీ చూడనట్టు ఊరుకోలేక మాట్లాడుతూ ఆమెగారిచేత చివాట్లు తింటుంటాను అంటుంది మొదట్లో జయరాం వరలక్ష్మి మాటల్ని గురించి పట్టించుకునేవాడు కాదు చికాకుగా మోహానివైపు చూసేవాడు ఆ చూపుల్లోని భావాలను అర్థం చేసుకున్న మోహాని వాళ్ళమ్మను నోరు మూయించేది

స్వప్నను గురించి మాట్లాడటమే ధ్యేయంగా పెట్టుకున్న వరలక్ష్మి ఎన్నిసార్లు ఎంతమంది అసహ్యించుకున్నా నోరు మాత్రం మూయలేదు అవకాశం వస్తే చాలు అపార్థాలకు తావిచ్చేలా అసహ్యంగా మాట్లాడుతూనే ఉంది మొండివాడు రాజుకంటే బలవంతుడంటారు అదే నిజమయింది వరలక్ష్మి విషయంలో

ఆవిడ అనటం జయరాం వినటం ఇలా నాలుగు నెలలు గడిచేసరికి అతని మనస్సులో అనుమానబీజాలు మొలకెత్తాయి అనుమానం అనేది మనస్సులో ప్రవేశించనే కూడదు ఒకసారి ప్రవేశించిందంటే అది మర్రి ఊడలా మనస్సంతా వ్యాపిస్తుంది మరో ఆలోచనకు చోటులేకుండా పోతుంది

ఇవేవి తెలియని స్వప్న మామూలుగా స్కూలుకు వెళుతూ వస్తూనే ఉంది ఆమెలో అంతకు ముందున్న నిర్లిప్తత కాస్త తగ్గి నూతనోత్సాహం చోటు చేసుకుంది అదే అన్ని అపార్థాలకూ తావిస్తుంది


రఘునాద్ మూలంగానే ఆమెలో మార్పు వచ్చిందన్న ఆలోచన చోటు చేసుకుంది జయరాం మనస్సులో కానీ స్వప్నను ప్రశ్నించటానిక్కాని ఆమెను శాసించటానిక్కాని అతనికి ధైర్యం చాలటం లేదు తనలో తను బాధపడుతున్నాడు

(ఇంకావుంది)

పుప్పిపళ్లను ఎదుర్కోడానికి ఒక

సూపర్ ఫైటర్

వుంటేనే సాధ్యం.





ఫోర్‌హెన్స్ ఫ్లోరైడ్
ప్రసిద్ధ ఫోర్‌హెన్స్
రక్షణ అందిస్తుంది.

FOR THE GUMS
Forhan's
with active FLUORIDE to check tooth decay


ఫోర్ హెన్స్ ఫ్లోరైడ్ చిగుళ్లను బిగిస్తుంది. పుప్పిపళ్లను ఎదుర్కొంటుంది.

వినూత్న విహాయస హేరావళి హేలీ!

హేలీ తోకచుక్కని గురించి ఇప్పుడు ప్రపంచ పర్యంతంగా చర్చలు జరుగుతున్నాయి. ఆకాశవాణి కేంద్రాలు, దూరదర్శిని కేంద్రాలు, వార్తాపత్రికలు, చలన చిత్రాలు — అన్నీ కూడా హేలీ తోకచుక్కకు సంబంధించిన అంశాలకే ప్రాముఖ్యాన్నిస్తున్నాయి. తోకచుక్కల్లో రారాజు అనదగ్గ హేలీ తోకచుక్క ఈ నెలలోనే విశ్వమానవాళికి దర్శన మివ్వడం ఈ హడావిడికి కారణమని ఎవరికైనా తోస్తుంది. మార్చి, ఏప్రిల్ నాటికి మామూలు కంటికే దేదీప్యమానంగా వెలిగిపోతూ ఈ తోకచుక్క కనిపిస్తుంది. ఇప్పటికే టెలిస్కోపుల ద్వారా హేలీ అందాలను ఎంతోమంది చూచి తరిస్తున్నారు. 76 సంవత్సరాలకు ఒక్కసారి కనిపించే ఈ తోకచుక్కని చూడటం అదృష్టమనే భావించాలి.

తోకచుక్కలు సూర్యకుటుంబం ఏర్పడేటప్పుడు మిగిలిపోయిన లేదా జారిపోయిన కాంతివంతమైన ఖగోళ నిర్మాణాలు. వీటి నిర్మాణాన్ని క్షుణ్ణంగా తెలుసుకోగలిగితే సూర్యుడు, భూమి వగైరా ఖగోళ నిర్మాణాల పూర్వాపరాలు స్పష్టంగా అవగాహనకు వచ్చే అవకాశముంది. ఈ కారణంచేతే హేలీమీద విభిన్నస్థాయిలలో ప్రపంచంలోని అన్ని భాగాలలోనూ పరిశోధనలు జరుగుతున్నాయి.

డచ్ ఖగోళ శాస్త్రవేత్త జాన్ ఓర్ట్ ప్రకారం తోకచుక్కలన్నీ ఒక కూటమిగా సూర్యుని నుంచి దూరంగా ఉంటాయి. ఈ వలయాకారపు స్థావరాన్ని ఓర్ట్ మేఘంగా వ్యవహరిస్తారు. ఈ మేఘానికి సూర్యునికి సుమారుగా 30 వేల నుంచి 130 వేల అస్ట్రానమికల్ ప్రమాణాల మేరకు దూరం ఉంటుంది (ఒక అస్ట్రానమికల్ ప్రమాణం అంటే రమారమి 149 మిలియన్ల కిలోమీటర్లు అని అర్థం!). ఈ తోకచుక్కల మేఘంలో రెండు లక్షల మిలియన్ల తోకచుక్కలు ఉండవచ్చునని అంచనా. ఈ చుక్కలు ఎక్కువ కాలం ఓర్ట్ మేఘంలోనే గడిపినా నక్షత్రాల లేదా గ్రహాల గురుత్వాకర్షణ బలం వల్ల విడిగా అప్పుడప్పుడు సూర్యునికి దగ్గరగా రావలసి వస్తుంది. ఎప్పుడెప్పుడు అలా సంభవిస్తుందో కొన్ని తోకచుక్కలకు సంబంధించి కొంతవరకూ సమాచారాన్ని సేకరించడం జరిగింది. అలా వచ్చే తోకచుక్కల్లో హేలీ తోకచుక్క కూడా ఒకటి!




హేలీ తోకచుక్క

హేలీ చుక్క తోకభాగంలోకి ఇప్పటికే పలుదేశాల వ్యోమనౌకలు దూసుకుని ఉన్నాయి. సౌర వ్యవస్థ 4.6 బిలియన్ సంవత్సరాలకు పూర్వమే ఏర్పడినట్లు అంచనా! ఈ హేలీ తోకచుక్కని నిశితంగా పరిశీలించడం వల్ల సౌరవ్యవస్థ మూలాన్ని తెలుసుకోవచ్చునేమోనన్న ఆశ ఉంది. అందుకే ఈ అవకాశాన్ని వదలుకోకుండా అన్ని దేశాల ఖగోళ నిపుణులూ రంగంలోకి ఉత్సాహంగా ప్రవేశించడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుంది. అంతేకాకుండా గతంలో తోకచుక్కలు కనిపించినప్పుడెల్లా యుద్ధాలు, ప్లేగువంటి అంటు వ్యాధులు మొదలైన ఉపద్రవాలు సంభవించాయి. యాదృచ్ఛికంగా సంభవించాయో లేక తోకచుక్క ప్రభావమో నిర్ధారించుకొనడానికి కూడా హేలీ తోకచుక్క అపూర్వమైన అవకాశాన్ని కలుగజేస్తోంది. అందుకనే హేలీమీద పరిశోధనలు ముమ్మరంగా చేపట్టబడుతున్నాయి.

ఇంటర్నేషనల్ హేలీ వాచ్ పేరిట ఎన్నో దేశాలవారు ఒక కూటమిగా ఏర్పడి హేలీ తోకచుక్కను గురించి నఖశిఖపర్యంతం పరిశీలించాలని నిశ్చయించుకోవడం ఎంతైనా అభినందనీయం. సోవియట్ యూనియన్, అమెరికా సంయుక్త రాష్ట్రాలు ఉపగ్రహాలను ఈ పరిశోధన నిమిత్తం ఉపయోగిస్తున్నాయి. వేగా-1, వేగా-2 అనే వ్యోమ నౌకలను సోవియట్ యూనియన్ హేలీ పరిశోధన కోసం అంతరిక్షంలోకి పంపింది. సాకిగాకే, ప్లానెట్-ఎ అనే రెండు ఉపగ్రహాలను జపాన్ రంగంలోకి దింపింది. అమెరికా పాయినీర్ వ్యోమనౌకను హేలీ పరిశీలనల కోసం పూర్తిగా వినియోగించుకొంటోంది. ప్రస్తుతం ఈ పాయినీర్ వీనస్ గ్రహం చుట్టూ తిరుగుతోంది. యూరోపియన్

హేలీ దర్శన సూచిక



భూమట్టం నుంచి ఎత్తు (డిగ్రీలలో)

స్పేస్ ఏజెన్సీ తరఫున జియోటో అనే వ్యోమనౌక ఈ పరిశోదనల కోసం వాడబడుతోంది ఆశ్చర్యకరమైన విషయ మేమిటంటే పైన పేర్కొన్న ఉపగ్రహాల్లో ఏ ఒక్కటీ తిరిగి భూమిపైకి రాదు అయితే తోకచుక్కకి సంబందించిన సమగ్రమైన సమాచారాన్ని మాత్రం ఈ ఉపగ్రహాలు స్పష్టంగా నిర్దుష్టంగా అందిస్తాయి

క్రీ పూ 240 లోనే హేలీ తోకచుక్కని కనుగొన్నట్లు ఆధారాలు వెల్లడి చేస్తున్నాయి చీనావారే ఖగోళ శాస్త్ర విషయాలలో బాగా ముందంజ వేసినట్లు అనిపిస్తుంది అప్పట్లోనే వీరు ఈ హేలీ తోకచుక్కని పారకతార అని పిలిచేవారు చీపురు కట్టలాగా ఈ తోక చుక్క ఉండడమే వారలా పిలవడానికి కారణం కావచ్చును ఈ తోకచుక్కకి తల బాగంలో కేంద్రకం ఉంటుంది తోక బాగానికి తల బాగానికి మద్య బోలుగా ఉన్నట్లు తోస్తుంది మంచినీటి తెరలు' దుమ్ము దూళి విశ్వాంతరాళంలో కనిపించే కొన్ని సేంద్రియదాతువులూ మినహాయించి ఈ తోకచుక్క బౌతిక రసాయనిక సంఘటనంలో పెద్ద వ్యత్యాసం లేకపోవడం గమనించదగ్గ విశేషమనే అనుకోవాలి

ఈ తోకచుక్కకి హేలీ తోకచుక్క అనే పేరు రావడానికి కారణం ఎడ్మండ్ హేలీ అనే బ్రిటిష్ ఖగోళ శాస్త్ర నిపుణుడు' ఈయన 1656– 1742



ఎడ్మండ్ హేలీ (1656-1742)

మద్యకాలం వాడు ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో జామితీయ గణితంలో ప్రొఫెసర్‌గా ఉండేవాడు తోకచుక్కలు ఎప్పుడు పడితే అప్పుడు కనిపించవని నిర్దుష్టమైన కాల వ్యవదులలో కనిపిస్తూ పునరావృత మవుతూ ఉంటాయని మొట్టమొదటిసారిగా చెప్పిన మేదావి ఈయన' 1682లో ఈయన జాన్ ఫ్లామ్‌స్టీడ్ అనే మరో ఖగోళ శాస్త్రజ్ఞునితో కలిసి తొలిసారిగా ఒక గొప్ప తోకచుక్కని దర్శించాడు ఈ తోకచుక్క 1607 లో కనిపించిన తోకచుక్కేనని అది అంతకు ముందు 1531లో కూడా కనిపించిందని హేలీ స్పష్టం చేసాడు ఆయన పేరుమీదే ఆ తోకచుక్క హేలీ తోకచుక్క అయింది అంతటితో హేలీ ఆగిపోలేదు ఆ తోకచుక్క మళ్లీ 76 సంవత్సరాలకి కనిపిస్తుందని కూడా నిస్సందేహంగా చెప్పాడు అతని జోస్యం నిజమైంది ఫలితంగా ఖగోళ శాస్త్ర చరిత్రలో అతని పేరు సజీవంగా నిలిచి పోయింది'

ఇప్పుడు కనిపిస్తున్న హేలీ తోకచుక్కని మూడు నెలల క్రితమే కాలిఫోర్నియాకి చెందిన మవుంట్ పాలోమర్‌లోని ఖగోళ కేంద్ర నిపుణులు శక్తివంతమైన ఖగోళ దర్శనుల ద్వారా మొదటిసారిగా చూడగలిగారు అప్పటికి ఈ తోకచుక్క 1 6 బిలియన్ కిలోమీటర్ల దూరంలో సూర్యుని వైపుగా గంటకి 56 000 కిలోమీటర్ల వేగంతో వస్తూ ఉండిందని అంచనా' డిసెంబర్ 31 నాటికి భూమి నుంచి 99 మిలియన్ కిలోమీటర్ల దూరంలోకి వచ్చిన ఈ తోకచుక్క ఏప్రిల్ మాసాంతానికి మరింతగా అంటే సుమారు 62 మిలియన్ కిలోమీటర్లకి తగ్గుతుందని లెక్కలు చెబుతున్నారు

ఈ తోకచుక్కమీద తీవ్రస్థాయిలో కొనసాగుతున్న పరిశోదనల వల్ల మానవాళికి ఎంతో ప్రయోజనం చేకూరాలని ఆశిద్దాము

డాక్టర్ గుమ్మనూరు రమేష్‌బాబు

మానవుడు

— కస్తేపల్లి గోపాలకృష్ణ

"ఇదే చివరి వార్నింగు

బల్ల మీద గట్టిగా గుద్ది మరీ చెప్పాడు మిసాలతను

వణికిపోతూ తల ఊపాడు అప్పారావు

విస విసా నడుచుకుంటూ వెళ్ళిపోయాడతను

నిస్సత్తుగా కుర్చీలో కూలబడ్డాడు అప్పారావు

ఆఫీసులో మిగిలిన స్టాఫ్ ఇదేమి పట్టించుకొన్నట్టు లేదు అలవాటైన సినే అన్నట్టు తమ పనులలో తామున్నారు

ఈ పని సాయంకాలంలోగా పూర్తి చెయ్యాలోయ్ ఆ బి సెక్షన్ గుర్నాదం అర్జెంటుగా సెలవు పెట్టేసాడు వెంటనే చెయ్యమని ఆఫీసరు గారు చెప్పారు సెక్షనాఫీసరు ఫైల్‌ని అప్పారావు ముందు పడేసి సమాదానం కోసం ఎదురు చూడకుండా వెళ్ళిపోయాడు

అప్పారావు తాను చేస్తున్నపని పక్కన పెట్టి ఆ ఫైల్‌లో పడ్డాడు

అదే మరింకో గుమాస్తా అయితే ఎస్ ఒ చేః కనీసం అర గంట బ్రతిమాలించుకొని ఉండును

మెత్తనివాడు అప్పారావు

అందుకే అందరికీ అతన్ని చూస్తే మొత్త బుద్ధి

అదిగాక అందరి దగ్గరా తీసుకున్న అప్పులు అతన్ని నిర్వీర్యం చేస్తున్నాయి ఇచ్చినది ఓ పాతిక రూపాయలైనా అతనేదో తమకు అజన్మాంతమూ బాకీ వున్నట్టు ప్రవర్తిస్తారు మిగిలినవాళ్ళు

తమ పనులు కూడ అతడికి అప్పజెప్పి తాము హాయిగా కబుర్లాడుకుంటూ ఉంటారు

అంచేత అప్పారావు ఎవర్ బిజీ

ఉదయం తొమ్మిది నుంచి రాత్రి ఎనిమిది వరకూ ఆఫీసులోనే ఉంటాడు మానవుడు అయినా ఏనాడూ తనకై తాను ఓటికి క్లెయిమ్ చేసిన పాపాన పోలేదు ఎనాడైనా ఆఫీసరు దయతలచి ఓవర్ టైమ్ ఇస్తే అదే పదివేలన్నట్టు పొంగిపోతాడు

ఒక్క రోజు కూడా అతన్ని కేంటిన్లో చూసిన గుర్తులేదు

పోనీ సీటు దగ్గరైనా టీ తెప్పించుకుని తాగుతాడా అంటే అదిలేదు

అసలు అతని జేబులన్నీ గాలిస్తే రూపాయి దబ్బులన్నా దొరుకుతాయా అని నా అనుమానం

అతను వేసుకున్న బట్టలు ఎన్నేళ్ళ క్రిందట కుట్టించుకున్నవో! వాటిపైన చిరుగులకి వేసిన కట్లు బట్టల రంగుకన్నా కొట్టొచ్చినట్టు కనపడుతూ ఉంటాయి అయినా అతనదేది పట్టించుకొన్నట్టు ఉండడు

తన మీద ఎవరేమి కామెంట్లు చేసినా విననట్లే ఉంటాడు

ఎవరే పని చెప్పినా కాదనకుండా చేస్తాడు

చివరికి మంచినీళ్ళు తెమ్మని కూడా ప్యూన్‌కి చెప్పడు

అవుకన్నా సాదువయిన వ్యక్తి అప్పారావు

నేనొచ్చిన నాలుగయిదు నెలలలో అతని గురించి విన్న విషయాలివి

ఇక వాళ్ళూ, వీళ్ళు చెప్పగా తని గురించి విన్న విషయాలివి

అప్పారావు వాళ్ళ నాన్నకి ఒక్కడే కొడుకు అలాగని అతనేమైనా సుఖపడ్డాడని మీరనుకొంటే పప్పులో కాలేసినట్లే

అప్పారావుని అతర్వాత ఓ ఇద్దరాడపిల్లలనీ భూమిమీద పడేసి కన్నుమూసింది వరదాచార్యులు గారి సతీమణి

వరదాచార్యులెవరో చెప్పలేదు కదూ!

ఆయనో పౌరోహిత్యపు బ్రాహ్మడు అప్పారావుకి సాక్షాత్తూ జన్మనిచ్చిన తండ్రి భార్య చనిపోయి ఏడాది తిరక్కముందే ఒక కొడుకు కొడుకవుతాడా అంటూ రెండో పెళ్ళి చేసుకున్నాడు

మరో కొడుకయితే పుట్టలేదు కాని ఇంకో నలుగురు ఆడపిల్లలు మాత్రం పుట్టుకొచ్చారు ఆయనకి

లోకంలో ఉన్న సవతి తల్లుల కథలన్నీ సాదారణంగా ఒకటే కద ఈవిడ కూడా తానూ ఏమి తీసిపోనట్టు అప్పారావుని అతని చెల్లెళ్ళని నానా బాదలు పెట్టింది

అప్పారావు చదువు చదవనీయకుండా పౌరోహిత్యంలో పెడదామని ఆవిడ చూసింది గానీ ఏ కళ నున్నాడో వరదాచార్యులు మాత్రం బార్య మాట ఎడ చెవిన పెట్టి అప్పారావుని ఎస్ ఎస్ ఎల్ సి వరకూ చదివించాడు

వాళ్ళ కాళ్ళు వీళ్ళ కాళ్ళూ పట్టుకుని కొడుక్కి ఉద్యోగం కూడా వేయించుకున్నాడు అదిగో అప్పటి నుంచి ప్రారంబమయ్యింది అప్పారావు గానుగెద్దు జీవితం


ఎలాగో ఇద్దరి కూతుళ్ళకి పెళ్ళిళ్ళయ్యాయనిపించి హరిమన్నాడు వరదాచార్యులు మిగిలిన నలుగురు సవతి చెల్లెళ్ళ సవతి తల్లిల బరువు అప్పారావు పైన బడింది అతనేనాడూ వీళ్ళని బరువుగా ఎంచలేదు తన బాద్యతగా తీసుకుని ఇద్దరు చెల్లెళ్ళకు పెళ్ళి చేసాడు

మిగిలిన ఇద్దరు సవతి చెల్లెళ్ళకూ పెళ్ళిళ్ళు చేయడం అతని ప్రస్తుత లక్ష్యం అతనికి ఎల్లనిస్తామని ఆడపిల్లల తండ్రులొచ్చారు గానీ అతను తిరస్కరించాడు మిగిలిన చెల్లెళ్ళ పెళ్ళిళ్ళయిన తరువాతే తన పెళ్ళని స్పష్టం చేసాడు

అతని ఏకైక జీవితాశయం చెల్లెళ్ళ పెళ్ళిళ్ళు

ఈ గొడవలో పడి అతను తిండి కూడా సరిగ్గా తింటున్నాడో? లేదో? అయినా ఏం లాభం?

ఎవరి సుఖం కోసమయితే అతనింత





కష్టపడుతున్నాడో వాళ్ళతని కష్టాన్ని గుర్తించడంలేదు తమకేదో అన్యాయం చేస్తున్నాడన్నట్లే మాట్లాడతారు అతని చెల్లెళ్ళూ సవతి తల్లీ పెళ్ళయిన చెల్లెళ్ళలో ఎప్పుడూ ఎవతో ఒకతే పుట్టింట్లో ఉంటుంది పురుడు పేరుతో

అదీగాక అప్పారావు స్థితిని గురించి కూడా ఆలోచించకుండా ఎప్పుడూ ఏదో ఒక డిమాండు చేసే బావగార్లు!

వీటన్నిటినీ తీర్చడానికి జీతం రాళ్ళు సరిపోక అప్పుల్లో ఇరుక్కుపోయాడు అప్పారావు

అతని ఇంటి పేరేమిటో జనం మరిచిపోయారు

అప్పుల అప్పారావన్నది అతని నామదేయమయ్యింది

* * * *

అలికిడయినట్లుంటే తలెత్తి చూసాను

ఎదురుగా అప్పారావు నాకు ఆశ్చర్యమనిపించింది

ఎంచేతనంటే ఓహో అంటే ఓహో అనుకోవడమే గాని ఇంతవరకూ ఎప్పుడూ నా సీటు దగ్గరకు రాలేదు అప్పారావు

కూర్చొండి

బుద్ధిమంతుడిలా కూర్చున్నాడు

అతనేమైనా మాట్లాడతాడేమోనని ఎదురు చూసాను ఎంతసేపటికి మాట్లాడక పోవడంతో నేనే కదిపాను

చెప్పండి

ఏదో చెప్పాలనుకొని చెప్పలేక తటపటాయిస్తున్నట్లుంది అతని వాలకం చూస్తుంటే

గొంతు సర్దుకున్నాడు గాని మాట వెంటనే పెగిలి రాలేదు

ఎలాగో నోరు విప్పాడు

మీతో ఓ విషయం మాట్లాడాలి సార్!

అతనే విషయం మాట్లాడదలచుకొన్నాడో నా కర్థమయ్యింది

పదండి కేంటిన్‌కి వెళ్దాం లేస్తూ అన్నాను

మొహమాటంగా నన్ననుసరించాడతను

మనోడు కొత్త గురువు గారిని కూడ పట్టుకున్నట్లుందే! వెనకనుంచి హేళనీగా మాటలు

పొగలు కక్కుతున్న కాఫిని అతని ముందుంచి చెప్పాను

"ఇప్పుడు చెప్పండి విషయమేమిటో"

థ్యాంక్సు సార్ కాఫిని ఓ గుక్క తాగి క్రింద పెట్టి మళ్లీ గొంతు సవరించుకున్నాడతను

నాకు నాకు ఓ అయిదు వందలు అప్పుగా సర్దగలరా?

ఈ ముక్కలనడానికి రెండు నిముషాలు పట్టిందతనికి

ఎందుకూ అతని వ్యక్తిగత విషయాలడగడం సభ్యత కాదని తెలిసినా అప్పు ఈయబోతున్నాను కదా అన్న అధికారమేమో ఆ ప్రశ్న నా నోట రప్పించింది

మా రెండో చెల్లి పురుటి ఖర్చుల కోసం

ఎన్నో కాన్పుట కాపీ చప్పరిస్తూ క్యాజువల్‌గా అడిగాను

మూడోది విద్యార్థిలా చెప్పాడు

మూడో పురుడు పుట్టింట్లో కాదనుకొంటానే అప్రస్తుత ప్రసంగమయినా కావాలనే పొడిగించాను

అవును సార్! నిజానికి అత్తవారింట్లోనే జరగాలి కాని అది పల్లెటూరు సమయానికేమి అందుబాటులో ఉండవట అంచేత చెల్లిని ఇక్కడికి పంపించారు ఏం చేస్తాం సార్ కాదని ఎలా అనగలం? కాదంటే వాళ్ళకి కోపంరాదూ? చాలా కాలానికి తన గోడు వినడానికి మనిషి దొరికాడన్నట్లు చెప్పుకు పోసాగాడు అప్పారావు

హూఁ ఇతని మెత్తదనాన్ని ఎంత చక్కగా వాడుకుంటున్నారు వాళ్ళు పల్లెటూరన్న నెపంతో వాళ్ళకి కావలసిన ఖర్చును కూడా ఇతని పైనే రుద్దుతున్నారు ఎల్లెటూళ్ళలో పిల్లలు పుట్టడంలేదూ? మరి విచిత్రం అంతగా అయితే ఆవిడని నర్సింగ్‌హోములో జాయిన్ చేయొచ్చు కదా!

ఆలోచనల్లో జారిపోయాను

నా మవునాన్ని మరోలా అర్థం చేసుకున్నట్లున్నాడు అప్పారావు

మానవుడు

కాదనకండి సార్ ప్లీజ్ చెల్లికి ఇవాళో రేపో పురుడు వచ్చేటట్లుంది చేతిలో పైసా లేదు అన్ని దగ్గర్లా లేదనిపించుకొన్న తర్వాతే మీ దగ్గరికి వచ్చాను ప్లీజ్ సార్ ఇవి చేతులు కావు నా చేతులు. పట్టుకుంటూ అన్నాడతను

చ అంత మాటనకండి మీకు తప్పక సహాయం చేస్తాను నా చేతులు విడిపించుకొంటూ అన్నాను

అంత మాత్రానికే అతని ముఖం కాంతి వంతమయ్యింది

కానీ ఒక్క మాట అప్పారావుగారూ అప్పు ఇస్తున్నానని చెప్పడంలేదు మీ శ్రేయోభిలాషిగా చెప్తున్నాను ఏమీ అనుకోకండి మీరు లేనిపోని మర్యాదలు శుష్క సాంప్రదాయాలు పాటించడం మానేస్తే మంచిదని నా ఉద్దేశం

చూడండి మన ఆడపిల్లలకు ముద్దూ ముచ్చట చేయడం తప్పనను కానీ అది మనకు భారం కారాదు ఇలా అంటున్నానని ఏమీ అనుకోకండి గాని నిజానికి మీరు మీ చెల్లెళ్ళ పెళ్ళిళ్ళు చేయడమే గొప్ప ఇంకా వాళ్ళకి పురుళ్ళూ పుణ్యాలూ ఎంత కష్టం చెప్పండి మీ బావగార్లకి ఫ్రాంక్‌గా చెప్పెయ్యడమే మంచిది వాళ్ళు అర్థం చేసుకుంటే అర్థం చేసుకోగలరు లేకపోయినా వాళ్ళపార్థం చేసుకున్నా మీకొచ్చే నష్టమేమీ లేదుగా!

రియాక్షన్ కోసం అప్పారావు ముఖంలోనికి చూసాను గాని అతను తలదించుకుని ఉన్నందువలన ఏమీ కానరాలేదు

చూడండి మొత్తం మీ అప్పులెంతుంటాయి?

అయిదారు వేలు సార్

ఇంతేనా ఇంత చిన్న మొత్తానికే అంత డీలా అయిపోతారేం? అందరి దగ్గరా ఒదిగి ఉంటారేం? మీరంత మెత్తగా ఉండబట్టే అందరూ స్వారి చేస్తున్నారు కొద్దిగా కఠినంగా ఉండడం నేర్చుకోండి సార్ లేకపోతే బ్రతకడం కష్టమవుతుంది ఈ లోకంలో చెప్పాను

అప్పారావు దీక్షగా గోళ్ళ వంక చూసుకుంటున్నాడు నేను చెప్పేది దీక్షగా వింటున్నాడనే అనిపిస్తోంది

మీ ఆదాయం ఇంప్రూవ్ చేసుకోడానికో ఉపాయం చెప్పనా? అన్నట్లు మీరాఫీసులో సాధారణంగా ఎంత సమయం వరకూ ఉంటారు? సమాధానం తెలిసినా కావాలనే అడిగాను

ఎనిమిదన్నరవుతూ ఉంటుంది సార్

మీటైము ఆరు వరకే కద ఎక్స్ట్రా ఎందుకుండడం? అదనంగా ఓ టీ ఏమీ దొరకడం లేదుగా! నే చెప్పినట్లు చేయండి ఆరుకే ఆఫీసు పని ముగించేసుకోండి ఓ గంట రెస్ట్ తీసుకోండి నాకు తెలిసిన రెండు దుకాణాలున్నాయి ఒక్కో దుకాణంలో గంటసేపు అకౌంట్సూ కరస్పాండెన్స్ చూసుకోండి నెలకు రెండు వందల వరకూ సంపాదన ఉంటుంది దానితో కొద్ది కొద్దిగా మీ అప్పులు తీర్చుకోవచ్చు ఏమంటారు?

అప్పారావు కృతజ్ఞతగా తల ఎత్తి చూసాడు కానీ అంతలోనే సందేహం ముంచుకొచ్చిందతనికి

కానీ సార్ ఆరు గంటలకే వెళ్ళిపోతే బాస్ ఒ ఊరుకొంటాడంటారా? ఆపీసరుకి కంప్లైంటూ చేయడూ?


ఎందుకు చేస్తాడండీ కంప్లైంటు? తను ఆరింటి తర్వాత ఒక్క నిముషమయినా ఉంటున్నాడా? అలాగే మీరు కూడా ఆఫీస్ అవర్స్ అయిన తరువాత ఇంటికెళ్తే ప్రశ్నించే ధైర్యమెవరికీ లేదు


మరి పని పెండింగులో ఉండిపోతుందే

ఎవరి పని? మీ పని అప్‌టుడేట్ అని నాకు తెలుసు ఊరివాళ్ళ పనులు చేయవలసిన అవసరం మీకు లేదు ఎవరి పనులు వాళ్ళే చేసుకొంటారు భయపడకండి ధైర్యం చెప్పాను

మదనపడసాగాడు అప్పారావు

బహుశా వాళ్ళ దగ్గర తీసుకున్న అప్పుల మొహమాటమేమో మీది అయిదు వందలు కాదు పదిహేను వందలు ఇస్తాను సరేనా? ఆపీసులో చిల్లర బాకీలు తీర్చేయండి ముందు నిలబడుతూ అన్నాను









Prem
THE REFRESHING SOAP

అప్పారావు మెల్లగా లేచాడు

చాలా థ్యాంక్స్ సార్ ప్రపంచంలో ఉన్న కృతజ్ఞత నంతటినీ కుమ్మరిస్తూ వినయంగా చెప్పాడు

* * * *

రెండుకళ్లా కాలేజిలో ఉండాలి బావమరిది బి ఎస్‌సి సీటు కోసం పాట్లు మరి సెలవే పెట్టెయ్యవచ్చు గానీ ఇంత చిన్న కారణానికి సెలవు వేస్ట్ చేయడం నాకిష్టంలేదు

ఎలాగోలా ఆపీస్ టైమింగ్స్‌లో ఎడ్జస్ట్ కానిస్తే సరి

కానీ ఈ రోజు సర్దుబాటు కుదిరేట్లు లేదు చేతిలో పని ఇంపార్టెంట్ అయిదింటిలోగా ఆపీసరు గారి చేతిలో ఉండాలి సంతకం కోసం

ఈ రోజుగాని ప్రిన్సిపాలుని కలుసుకోకపోతే కాలేజి ఎటు గోవిందా! ఆ తర్వాత శ్రీమతిగారి కోపం భరించడం కష్టం

ఆపీసుకి డుమ్మా కొట్టెయ్యడానికే నిశ్చయించుకున్నాను

మరి పని

ఆఁ పనికేముందిలే గంటన్నర పని అప్పారావుని రిక్వస్ట్ చేస్తే చేసి పడేస్తాడు

అప్పారావుగారూ కొద్దిగా ఈ ఫైలు పూర్తి చేస్తారా? సాయంత్రంలోగా బాస్‌కి అందజెయ్యాలి అవతల నాకేమో అర్జంట్ పనుంది ప్లీజ్ మాటలకి పంచదార పూస్తూ చెప్పాను

అప్పారావు ఫైలందుకొంటూ చిన్నగా నవ్వాడు

ఓ కె సార్ నవ్వుతూ చెప్పాడు

థాంక్యూ బయటి పరిగెట్టాను

అయినా ఈ మధ్య ఈ అప్పారావుతో అవసరాలు పెరిగిపోతున్నాయి మాట మాటకీ ఏదో కారణాల వల్ల ఎనిని అప్పుచెప్పాల్సి వస్తోంది ఎంత పెద్ద పనులలనిలే! గంటా అరగంటేగా

ఒక్కసారి కూడా నిరాకరించలేదు మానవుడు

ఎలా నిరాకరిస్తాడులే! మనమిచ్చిన పదిహేనొందలు అతని దగ్గరుండగా కాదనడానికి ఎన్ని గుండె దమ్ములు?

నే చేసిన సహాయానికి ఇంతోటి చిన్న ఆపీస్ పని చేసిపెడితే అరిగిపోడులే అప్పారావు

సర్ది చెప్పుకుంటూ సైకిల్ తొక్కసాగాను

* * * *

డొక్కు సైకిలు డొక్కు సైకిలాని! ఓ స్కూటర్ తీసుకుంటే ఎంచక్కా రాజాలా ఉండొచ్చు కదా! మా ఆవిడ విసుక్కొంటోంది

నీ పాయింటు బాగానే ఉంది కానీ మరి డబ్బో సైకిల్ తుడుస్తూ చెప్పాను

డబ్బు ఎలా నిలవ వుంటుంది? మనం తీర్చలేని వాళ్ళందరికి అప్పులిస్తూ పోతూ ఉంటే పొగడిసింది ఆవిడ

ఆ విసురు ఎవరి మీదో నాకు తెలుసు

నేనిచ్చిన అప్పు ఒక్క అప్పారావుకే అది పదిహేను

గాలిపటలు

యాదృచ్ఛికంగా
అవుపించిన కవిని ఆపి
ఆలపించు కవిత
అలకిస్తా అన్నాను
నీ ఎదుట నించున్నాను కాని
నతో మాట్లాడాలంటే
నోరు పెగలటంలేదు
కారణం
నువు మూర్ఖుడివి
పైఎచ్చు
నాకంటే
ఎక్కువ తెలిసినవాడివి!
అన్నాడు కవి
వహ్వా అని
వ డి వెన్ను చరిచి
సంత గోలలోకి
జారుకున్నాను
సొంత లాభం
వెతుక్కుంటూ!

-కలువకొలను సదానంద

మానవుడు

వందల రూపాయలే అందువల్లనే నేను స్కూటర్ కొనుక్కో లేక పోతున్నానంటే అంతకంటే అబ్సర్డ్ మరింకొటి ఉండదు

ఆయన అయిదు వందలడిగితే తగుదునమ్మా అని మరో వెయ్యి ఇచ్చారు సంవత్సరం దాటిపోతోంది ఇంతవరకూ అప్పు తీర్చే మాటైనా ఎత్తాడా మహానుబావుడు? నాకు కాపీ అందిస్తూ అన్నది శ్రీమతి

నిజమే అప్పు తీసుకుని ఏడాది దాటినా ఇంతవరకూ ఆ ప్రసక్తే ఎత్తలేదు అప్పారావు అసలు తీసుకున్న విషయమే మరిచిపోయాడేమో

ఈ రోజు ఆ విషయమెత్తాలి

లంచ్ అవర్లో అప్పారావు నడిగాను

రెండు మూడు నెలలలో తీరుస్తానని చెప్పాడతను

ఆ రెండు మూడు నెలలూ గడిచిపోయాయి కాని అప్పారావు బాకి తీర్చే ప్రయత్నంలో ఉన్నట్లు కనపడలేదు

రెండు మూడుసార్లు కనిపించినా ప్రయోజనం లేకపోయింది

దానికితోడు ఇంటిలో శ్రీమతి పోరు ఒకటి

ఆ అప్పారావు తీర్చడండీ మన పదిహేను వందలూ గంగపాలే! మిమ్మల్ని బాగా ఫూల్‌ని చేసాడు దాదాపు రోజూ ఇదే మాట

తరచి చూస్తున్నకొద్దీ ఆమె అన్న మాటల్లో నిజం లేకపోలేదనిపిస్తోంది

అప్పారావేదో దొంగ సాకులు చెప్తున్నాడే తప్ప అతని దగ్గర డబ్బు లేకపోయి కాదు

డబ్బు లేకపోతే ఈ ఏడాది కొత్త బట్టలు అవీ టెరికాటన్‌వి ఎలా కుట్టించుకుంటాడు?

డబ్బు లేకపోతే సెకెండు హేండుదే కావచ్చు సైకిలెలా కొంటాడు? డబ్బు లేకపోతే చెల్లెలి పెళ్ళి ప్రయత్నాలెలా చేస్తున్నాడు?

నా దగ్గరకొచ్చేటప్పటికి డబ్బు లేదని కుంటి ఎత్తులు

డబ్బు ఎగగొట్టడానికి ప్లానేమో?

పుణ్యానికి పోతే పాప మెదురయినట్లుంది పరిస్థితి

మెత్తనివాడిని ఏమీ చేయలేననుకొంటున్నాడు కాబోలు

నా తడాఖా చూపెట్టాలి

ఆవేశంగా ఆపీసులోకి అడుగుపెట్టాను

వెంటనే ఆపీసరు నుంచి పిలుపొచ్చింది

మీరు ఈ రోజు రాత్రి అర్జెంటుగా హైదరాబాదు వెళ్లాలండి చెప్పాడు ఆపీసరు ఫైలు అందిస్తూ

సారి సర్ నాకు క్యాంపులంటే పడదు తప్పించుకోవాలని అన్నాను

అలాగ అంటే కుదరదండి టిక్కెట్టు కూడా రిజర్వ్ చేయించేసాను శ్రీ పాదశాస్త్రిగారి నడిగి టి ఏ ఎడ్వాన్స్ తీసుకోండి ఎంతని? పది రోజులే కద మీవల్ల తప్ప మరింకొకరి వల్ల అవదీ పని జర్నీ ఎపరేషన్‌లో ఉండండి ఓ కె యు కెన్ గో మరి మాట్లాడానికింకేమి లేనట్లు చెప్పాడు ఆపీసరు

చిరాకుగా బయటికొచ్చాను

నాకి క్యాంపులంటే తగని చికాకు సరైన తిండి నిద్రా ఉండవు హైటళ్ళలో అయినా తప్పదు మరి

ఈ ఆపీసరుగాడు హిట్లరులా ఆజ్ఞ జారీ చేసేసాడు

ఏదో ఫైలు పట్టుకుని ఆపీసరు క్యాబిన్‌లోకి వెళ్ళబోతున్నాడు అప్పారావు

అతన్ని చూడగానే అర్జెంటుగా నా అప్పు విషయం గుర్తుకొచ్చింది రాస్కెల్ తప్పించుకొంటున్నాడు ఇవాళ వీడి నుంచి బాకి వసూలు చేసి తీరాలి

ఇదిగో అప్పారావు కరకుగా పిలిచాను

ఒక్క నిముషం సార్ దీని మీద సంతకం చేయించి వస్తాను చెప్పాడు

ఆ సంతకం విషయమలా ఉంచు నా బాకి ఎప్పుడు తీరుస్తావయ్యా నువ్వు గట్టిగా అన్నాడు

వచ్చే నెలలో చెల్లి పెళ్ళి సార్ ఆ తరువాత రెండు మూడు నెలలలో మీ బాకి పువ్వుల్లో పెట్టి తీరుస్తా

ఏంటయ్యా తీర్చేది? చెల్లెలి పెళ్ళి చేయడానికి డబ్బు ఉంటుంది కానీ మా అప్పు తీర్చడానికి ఉండదూ? గొంతు పెంచి అన్నాను

మీరు ఆవేశంలో ఉన్నట్లున్నారు తర్వాత మాట్లాడుకొందాం కదలబోయాడు అప్పారావు

ఆగు వెళ్ళిపోతావేం? తర్వాత మాట్లాడుకోవడానికేం వుందయ్యా? నువ్వు నాకు బాకి ఉన్నావు అడుగుతున్నాను చెప్పు నా డబ్బుల మాటేమిటి? అతని చేయి పట్టుకొంటూ అన్నాను

ప్రామిస్ సార్ మీ డబ్బు త్వరలో తీరుస్తాను

ప్రతిమాలుతున్నట్టు అన్నాడు అప్పారావు

అప్పుడే చుట్టూ కొంతమంది ఆఫీస్ స్టాఫ్ గుమిగూడ్డారు

వాళ్ళని చూడగానే చిన్న ఊపు వచ్చింది నాకు

వీళ్ళందరికీ నేనెవరినో సరిగ్గాతెలియాలి

విలయతాండవం చేసి హీరోనయిపోవాల్సి

ఓహో. తీర్చొచ్చావులే పెద్ద మొనగాడివి ఎడాదిన్నరగా చూస్తున్నాను అర్నెల్లుగా అడిగి అడిగి నోరు నెప్పడుతోంది అయినా ఏం లాభం ఇదిగో అదిగో అని తిప్పి చంపుతున్నావ్ అయినా సిగ్గుండాలయ్యా మనిషి జన్మ ఎత్తాక ఎలాంటి అవసరంలో ఇచ్చాను నీకు ఎంత వేగంగా మరిచిపోయావయ్యా ఉద్రేకంలో ఊగిపోతూ అన్నాను

అప్పారావు నిశ్చేష్టుడై చూస్తుండిపోయాడు

ఇదిగో అప్పారావు ఇప్పుడే చెప్తున్నాను నువ్వు ఎలా తీరుస్తావో ఏమో నాకు అనసరం నీ చెల్లి పెళ్ళి చేసుకుంటావో మానతావో! అదంతానీ సొంత విషయం నా బాకీ మాత్రం నేను హైదరాదు నుంచి వచ్చేటప్పటికి తీర్చకపోతే మర్యాద ఉండదు జాగ్రత్త తీర్చకపోయావో నేను మనిషిని కాదు పెద్దగా అరిచి బయటికొచ్చాను

ముఖంలో నెత్తుటి చుక్క లేనట్టు నిలబడిపోయాడు అప్పారావు

బాగా ఇచ్చారండీ దోసు నన్ను స్తుతిస్తూ ఆఫీసులో కొందరు

చాతీ బోర్లు విడుచుకొని నడిచాను

★ ★ ★ ★

హైదరాబాదు నుంచి బండి రెండు గంటల లేటుతో క్షేమంగా మా ఊరు చేరుకొంది రైలు ప్రయాణం కలిగించిన చికాకుతోనే ఇంటికి చేరుకున్నాను ఇంటికి తాళం కప్ప వేళ్లాడుతుండడంతో కోపం వచ్చింది నాకు ఏ రాచకార్యాల పైన ఎవరింటికి పేరంటాని కెళ్ళిందో ఈవిడగారు?

పిన్నిగారు ఆస్పత్రికెళ్లారండీ తాళంచెవి నాకందిస్తూ చెప్పాడు పక్కింటి కేశవ

ఎందుకూ క్యాజువల్‌గా అడిగాను

మీ గోపీకి-వారం క్రిందట ఏక్సిడెంటయ్యింది కదండీ అప్పట్నించి నాయుడిగారి హాస్పిటల్‌లో నే ఉంటున్నారండీ వాడింకా ఏదో చెప్తున్నాడు కానీ నాకు మరి వినపడలేదు

ఆఘమేఘాల మీద ఆస్పత్రికి పరిగెట్టాను

బగవంతుడా! గోపీకి ఏమీ కాకుండా చూడు

ఒక్కగానొక్క నలుసు వాడి మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నాను నేను వాడిని దూరం చేయకు తండ్రి

అయిదు నిముషాల నడకలో బయంకరమైన ఆలోచనలు

హాస్పిటల్లో ప్రవేశించగానే కనపడింది శ్రీమతి

వచ్చారా ఆనందంతో అంది

గోపి ఎక్కడ ఆదుర్దాగా అడిగాను

ఇద్దరమూ లోపలికెళ్ళాం

చైతన్యానికి ప్రతీకలా ఉండేవాడు మంచమ్మీద బ్యాండేజీలతో కడుపు తరుక్కుపోయింది ఆప్యాయంగా నుదురు స్పృశించాను

హి యీజ్ అవుటాఫ్ డేంజర్ డాక్టరు నాయుడు నా భుజంపై చేయి వేసి చెప్పి వెళ్ళిపోయాడు

ఎలా జరిగింది స్టూలుపై కూర్చుంటూ అడిగాను

చెప్పింది శ్రీమతి బాబు కాన్వెంటు నుంచి వస్తూండగా ఎదురుగా వస్తున్న స్కూటర్ సైకిల్‌ను తప్పించబోయి పీడిని గుద్దేసిందట బోలెడు దెబ్బలు తగిలి రక్తం చాలా పోయిందిట

మరి రక్తమెలా ఎడ్జస్ట్ చేసావ్ బత్తాయి పండు తొక్కలు ఒలుస్తూ అడిగాను ఆవిడని

నిజంగా మనం అదృష్టవంతులమండీ రక్తానికి పెద్ద సమస్య వచ్చి పడింది బాబుది ఆర్ హెచ్ నెగిటివ్ అట ఈ రక్తం ఉన్నవాళ్ళు చాలా తక్కువమంది కనీసం మూడు బాటిల్సన్నా కావాలన్నారు నారక్తం కలవలేదు బయట కేవలం ఒక్క రక్తం బాటిలే దొరికింది ఎంత డబ్బిస్తామన్నా మిగిలిన రక్తం సీసాలు దొరకలేదు ఆ రక్తం సరిపోయే మనుషులు దొరకలేదు ఎంత గాలించినా బాబు మరి దక్కడనే అనుకున్నాను నేను అన్ని ఆశలూ పోయాయి ఆ బయంకరమైన రోజుని చిత్రీకరిస్తూ కన్నీళ్ళు పెట్టుకుందావిడ

మరి నాకు టెలిగ్రామివ్వలేదేం? కోపంగాఅడిగాను

మీరు అక్కడ చాలా హడావిడిలో ఉంటారని. మిమ్మల్ని కంగారు పుచ్చడమిష్టం లేక టెలిగ్రాం ఇవ్వలేదు అసలే బ్లడ్ ప్రెజర్ మనుషులాయె మీరు పరిస్థితి మరి అంతగా చేయి దాటిపోతే ఇద్దామనుకున్నాను నింపాదిగా అంది శ్రీమతి

ఆ తర్వాత గుండె దడ దడగా అడిగాను

నేనున్నానంటూ దేవుడిలా ముందుకు వచ్చారండీ అప్పారావుగారు అదృష్టవశాత్తూ ఆయన రక్తం సరిపోయింది తాను వీక్‌గా ఉన్నా సరే పిల్లాడు బ్రతకాలంటూ రెండు బాటిల్సు ఇచ్చారు ఈ వారం రోజుల నుంచి వాళ్ళింటి నుంచే క్యారియర్ బోలెడు సేవలు చేసాడండీ ఈ జన్మలో తీర్చుకోలేమండి ఆయన ఋణం మన బాబుని దక్కించాడు మనమే అనవసరంగా అపార్థం చేసుకున్నాం

శ్రీమతి చెప్తున్న మాటలు ఆ పైన నా చెవికెక్కలేదు

ఒక్క ఉదుటున బయటికొచ్చాను ఆమె పిలుస్తున్నా వినిపించుకోకుండా

ఎంత వేగం అప్పారావు ఇంటికి వెళ్తానా అనిపించింది


రిక్షావాడిని ఇంకాస్త వేగం పొమ్మన్నాను

అప్పారావుకి ఎంత త్వరగా క్షమాపణ చెప్తానా అనే ఆత్రుత

నేను చేసిన అవమానాన్ని పట్టించుకోకుండా నా ఇంటి దీపాన్ని కాపాడావయ్యా!

ఒక సిసలైన మానవుడిలా ప్రవర్తించావయ్యా నువ్వు







యన్ సి యన్–గుంతకల్లు

నా వయస్సు 18 సం లు నాకు ఆయాసము మరియు దగ్గు ఎక్కువగా వస్తున్నవి సైకిల్ తొక్కునపుడు పరిగెత్తునపుడు ఈ రెండు వ్యాధులు వస్తున్నాయి ఈ వ్యాధి చిన్నతనము నుండి వస్తున్నవి

రక్తంలో హిమోగ్లోబిన్ ప్రమాణం తగ్గినప్పుడు, ఊపిరితిత్తులలో కొన్ని రోగాలు ఉన్నా, వాటి వ్యాకోచం సరిగా లేకపోయినా ఇలా ఆయాసం వచ్చే అవకాశం ఉంది అలాగే హృదయపు కవాటాలలో లోటుపాట్లు ఉన్నా ఆయాసం వస్తుంది మీరు నిపుణులైన వైద్యులచేత పరీక్షింప చేసుకోవటం అవసరం

కె సి–పెద్దిపుట్లబైలు

నేను 28 సం ల పరిశోధనా విద్యార్థిని నేను జీవితానికి సంబంధించిన కొన్ని ముఖ్య విషయములలో ఎదురు దెబ్బలు తిని వేసారిపోయాను రానురాను నాకు ఆత్మస్థైర్యము ఆత్మవిశ్వాసము కోల్పోవుచున్నానేమోనని అనిపిస్తుంది నాకు నా చిన్నతనములో వున్న గ్రహణశక్తి, జ్ఞాపకశక్తి, ఏకాగ్రత మేధాశక్తి లోపిస్తున్నట్లు అనిపిస్తుంది మాట్లాడేటపుడు కూడా ఉన్నట్లుండి ఆలోచన దెబ్బతింటున్నది కాబట్టి ఏదైనా చెప్పేటపుడు కూడా అపుడపుడు మాట తడబడుచున్నది ఒక పదానికి వేరొక పదము వస్తుంది అపుడపుడు నా భావానికి తగిన పదమే దొరకదు ఈ విధమైన మానసిక రుగ్మత నా కంటే ఉన్నతులతో మాట్లాడేటపుడు, స్త్రీలతో మాట్లాడేటపుడు వస్తున్నది ఈ విధమైన లోపము నాకు గత మూడేళ్ళగానే కనిపిస్తున్నది

మీరు తప్పకుండా సైకియాట్రిస్టులను కలవండి తప్పకుండా పై లక్షణం మందుల వాడకం నచ్చచెప్పటం మొదలయిన వాటి వల్ల తగ్గిపోతుంది

యస్ వి యల్ కె, బొబ్బిలి

నా వయస్సు 20 సంవత్సరములు నాకు పెళ్ళి అయి 15 నెలలు అయినది నాకు రొమ్ములు చిన్నవిగావున్నాయి అవి పెరిగేందుకు ఏమైనా మందులు వున్నాయా?

లేడీ డాక్టర్లను సంప్రదించి వారు చికిత్స చేస్తారేమో తెలుసుకోవటం మంచిది వీలయితేవారు మందులు వాడతారు

డి పి వి. సోంపేట

నా వయస్సు 16 సంవత్సరములు సుమారు రెండు నెలల నుండి నా క్రింద పెదవి వుబ్బినట్టుగా అనిపిస్తుంది పడుకొని లేచినంతనే వాచినట్లుగా వుంటుంది తరువాత కొంచెం తగ్గినట్లు వుంటుంది

ఫిజీషియన్లకి చూపించి వారి సలహా ప్రకారం హృదయ పరీక్ష, రక్త పరీక్ష చేయించుకుని అనీమియా మొదలయిన రోగాలు ఉన్నదీ లేనిదీ తీర్మానించుకోవాలి

యమ్ యల్ ఆర్–గుంటుపల్లి

నా వయస్సు 46 సంవత్సరములు నాకు 9 నెలల నుండి నడిచేటప్పుడు కళ్ళు తిరగటం ఒళ్ళు తిప్పినట్టుగా వుండటం ఒళ్ళంతా దడగా వుండటం కాళ్ళు చేతులు తేలిపోయినట్లు చాలా నీరసంగా వుంటున్నది పడుకొని వున్నప్పుడు కానీ కూర్చొని వున్నప్పుడు కానీ అలా అనిపించదు "విధి నిర్వహణలో వున్నప్పుడు కూడా ఈ విధంగానే వుంటున్నది అప్పుడు నేను పరలోకంలో వున్నట్టుగా తాగిన వాడి లాగా వుంటుంది

మీరు అనీమియా అనే రోగంతో బాధ పడుతున్నారనుకుంటాను హిమోగ్లోబిన్ పర్సెంటేజ్, ఎర్రకణాల సంఖ్య, మల పరీక్ష మొ వి చేయించుకొని వాటి ఫలితాలను వైద్యులకు చూపించండి

ఇ డి ఐ–చిత్తూరు

నా వయస్సు 35 సంవత్సరములు నాకు అపెండిక్స్ ఆపరేషన్ జరిగి నాలుగు నెలలు అయినది ఉదయం కడుపులో మంటగా వుంటుంది ఆయాసం వస్తుంది డాక్టరును అడిగితే కొద్ది రోజుల తర్వాత తగ్గుతుందన్నారు కానీ తగ్గలేదు

పులుపు, కారం మొదలయిన వాటి వాడకం తగ్గించండి వ్యాయామం చెయ్యండి తప్పకుండా నెప్పి తగ్గిపోతుంది □

మానవుడు

మేమందరం నీ ముందు అల్పులం
తల ఎత్తి సూటిగా చూడడానికి కూడా అనర్హులం
ఏ విధంగా నీ ఋణాన్ని తీర్చుకోను
ఏ ప్రకారంగా నా తప్పును కడిగివేసుకోను

అప్పారావు ఇంటి తలుపులు తెరచుకొనే ఉన్నాయి

అప్పారావుగారూ గొంతు వణుకుతుండగా పిలిచాను

అప్పారావు గదిలోంచి బయటికి తొంగి చూసాడు

ఒక్క నిముషం సార్ కూర్చోండి ఇప్పుడే వస్తాను

తాను చేసిన ఉపకారాన్ని ఎత్తి చూపుతూ, మాటలతో నన్ను చిత్రవధ చేయడానికి ఏమేం అనాలో ఆలోచించడానికి వ్యవధి తీసుకుంటున్నాడా?

పదిమందినీ పోగుచేసి నా అల్పత్వాన్ని హేళన చేస్తాడా?

అననీ ఎన్నైనా అననీ నన్ను నిందించే హక్కు ఉందతనికి

కూర్చున్నానే కాని అసహనంగా ఉంది నాకు అతనికి క్షమార్పణ చెప్పేటంత వరకూ తేలికపడదేమో మనసు

చేతిలో గోధుమరంగు కవరుతో వచ్చాడు అప్పారావు

నేను లేచి నిలబడ్డాను


ఇదిగో సార్ మీ డబ్బు నిన్ననే మార్వాడి నుంచి తెచ్చాను అవసరంలో ఆదుకున్నారు మీరు ఇంతకాలం ఆలస్యం చేసినందుకు క్షమించరూ

ఆ కవరు నా చేతిలో ఉంచుతూ చెప్పాడు అతను

ఓ జీసెస్ కనిపిస్తున్నాడతనిలో నాకు

కాళ్ళే పట్టుకోవాలనుకొన్నాను కాని అంత పని చేయలేక అతనిని గట్టిగా వాటేసుకున్నాను

నా కళ్ళ నుంచి జారుతున్న కన్నీటి చుక్కలు అతని భుజంపై ధారగా పడుతూ అతని చొక్కాను తడుపుతున్నాయి □


ఇండియాకి ప్రధానమంత్రి ఎవరు?
శ్రీ రాజీవ్ గాంధీ
వెరీగుడ్... నాణ్యతకు, గట్టితనానికి మరోపేరు?
నాగార్జున సిమెంట్
ఇంటర్వ్యూ బోర్డు
MAMNC SATYAMURTY

సీరియల్

బ్రూస్ లీ చరిత్ర



యర్రగుంట్ల వరలక్ష్మి దేవి

(గత సంచిక తరువాయి)

బ్రూస్‌లి యూనివర్సిటీలో చదువుకునే నిమిత్తం 1958లో అమెరికాకు వచ్చినప్పటికి అమెరికా సినిమా అతడి దృశ్యపథంలో నుండి పోలేదు అతడికి హాలీవుడ్ ఓ మధురమైన స్వప్నముగానే ఉండిపోయింది ఆనాడు ఓ చైనా వ్యక్తిని అమెరికన్ సినిమాలలో కథానాయకుడుగా స్వీకరించడానికి ప్రొడ్యూసర్లుగాని ప్రేక్షకులుగాని సిద్ధపడలేదు

బ్రూస్‌లి అమెరికా చేరగానే శాన్‌ఫ్రాన్‌సిస్కో నగరంలో తన తండ్రి యొక్క స్నేహితునింట్లో కొద్ది మాసాలు కష్టంమీద గడిపి తరువాత వాషింగ్‌టన్ స్టేట్‌లోని సియాటిల పట్టణానికి పోయేడు అక్కడ సరైన ఉద్యోగం దొరక్క రాత్రిపూట ఓ హోటల్‌లో సర్వరుగ పనిచేస్తూ పగలు కాలేజిలో చదువుకుంటు ఉండేవాడు మద్యన కుంగ్‌ఫూ సాధన చేస్తుండేవాడు

కాలేజి చదువు పూర్తిచేసి వాషింగ్‌టన్ యూనివర్సిటీలో ఫిలాసఫి స్టూడెంటుగ చేరేడు యూనివర్సిటీలో చదువుతున్నప్పుడు కుంగ్‌ఫూ విద్యలో కొందరికి శిక్షణ ఇస్తూ కాస్త డబ్బును ఆర్జిస్తుండేవాడు బ్రూస్‌లీ కుంగ్‌ఫూ స్కూల్లో ఓ చైనీస్ అమ్మాయి కూడ నేర్చుకుంటు ఉండేది ఆ అమ్మాయికి స్వీడన్ దేశస్తురాలైన లిండా ఎమెరి అనే అమ్మాయి స్నేహితురాలు ఆ లిండా తన స్నేహితురాలితో అప్పుడప్పుడు బ్రూస్‌లీ కుంగ్‌ఫూ స్కూలుకు చూచే నిమిత్తం వస్తుండేది తరువాత కొన్నాళ్ళకు బ్రూస్‌లీ లిండాఎమెరి స్నేహితులై కాలక్రమాన ఒకరొకరు ప్రేమించుకుని ఆఖరికి 1964 సంవత్సరంలో వివాహం చేసుకున్నారు

వివాహానంతరం బ్రూస్‌లి యూనివర్సిటీలోని చదువుకు స్వస్తి చెప్పి ఓ రెగ్యులర్ డే స్కూలును పెట్టేడు దానిపేరు జునఫాంగ్ కుంగ్‌ఫూ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థికి నెలకు 15 డాలర్లు చొప్పున బ్రూస్‌లీ పుచ్చుకునేవాడు ఆ స్కూలు బాగానే నడిచింది కొన్నాళ్ళ తరువాత ఆ శిక్షణాలయాన్ని తన స్నేహితుడైన టాకి కిమూరాకి అప్పజెప్పి బ్రూస్‌లీ తన భార్య లిండాను తీసుకుని కాలిఫోర్నియా స్టేట్‌లోని ఓక్లాండ్ నగరానికి చేరి అక్కడ మరొక కుంగ్‌ఫూ ఇన్‌స్టిట్యూట్‌ని తెరిచాడు

1964 నాటికి అమెరికా దేశంలో కరాటే జ్యూడో జూ-జూడ్సో ప్రతి ఇంట వినబడే పదాలయి పోయేయి ఇవన్ని జపాన్ దేశపు పోరాట పద్ధతులే చైనా దేశీయులకు ఈ జపాన్ యుద్ధ రీతులు ఓ సవాల్ ఐపోయేయి అందుచేత చైనా దేశీయుడైన బ్రూస్‌లీ తన కుంగ్‌ఫూ విద్యను కూడ అమెరికా దేశంలో విస్తరింప జేయడానికి పూనుకున్నాడు


సియటల్‌లోను ఓక్లాండులోను తను స్థాపించిన రెండు ఇన్‌స్టిట్యూట్లలోను ప్రచారం కల్పించి ఎక్కువ మంది స్టూడెంట్లను ఆకర్షించే నిమిత్తం బ్రూస్‌లీ అన్ని ముఖ్య పట్టణాలకు వెళ్ళి అక్కడ జనాకర్షణ విద్యలను (చేతి దెబ్బతో కర్ర బల్లలను విరవడం లాంటివి) ప్రదర్శించడమే గాక పోరాటాలలో పాల్గొనేవాడు అందువల్ల తన స్కూళ్ళకు విద్యార్థులు ఎక్కువగ చేరనప్పటికి హాలీవుడ్‌లోని సినిమా ప్రొడ్యూసర్ల దృష్టిలో పడ్డాడు

తత్ఫలితంగా 1964వ సంవత్సరంలో వారానికి 180 డాలర్ల వేతనంపై హాలీవుడ్‌లోని విలియం డోజియర్ అనే ప్రొడ్యూసర్ బ్రూస్‌లిని బుక్ చేసేడు ఫిబ్రవరి 1965లో బ్రూస్‌లీకి ఓ పుత్రుడు జన్మించేడు తరువాత బ్రూస్‌లీ తన కుటుంబాన్ని లాస్‌ఏంజిల్సు పట్టణానికి తరలించి అక్కడ ట్వంటియత్ సెంచరి ఫాక్స్ సంస్థవారి యాక్టింగ్ స్కూల్లో నెల్లాళ్ళు నటనలో శిక్షణ పొందేడు

విలియం డోజియర్ తయనున్న గ్రీన్‌హార్నెట్ అనే టి వి ఫిల్ములో ఓ దనికుడికి రక్షకుడి పాత్రకు బ్రూస్‌లిని తీసుకున్నారు అందులో నటిస్తున్నప్పుడే కాలిఫోర్నియా నగరంలో తన మూడవ కుంగ్‌ఫూ ఇన్‌స్టిట్యూట్‌ని నెలకొల్పేడు

గ్రీన్ హార్నెట్ టి వి ఫిల్ములో బ్రూస్‌లికి ఇచ్చిన పాత్ర చాల స్వల్పమే ఆ ఫిల్మ్ అంత విజయాన్ని సాదించలేదు కాని ఆదే టి వి ఫిల్మ్‌ని చైనీస్

బ్రూస్‌లీతో 'గోల్డెన్ హార్వెస్టు' ఫిలిమ్ కంపెని అదిపతి, స్నేహితుడైన రేమండ్ చౌ





బ్రూస్‌లీ తన భార్య లిండాతో

భాషలోకి తర్జుమా చేసి తూర్పు దేశాలలో సినిమాగా విడుదల చేసినప్పుడు సింగపూర్‌లోను ఫిలిప్పైన్స్‌లోను హాంకాంగ్‌లోను ఊహించని విజయాన్ని సాధించి మిక్కుటమైన దనాన్ని ఆర్జించి పెట్టింది ఈ విజయానికి సంతోషించి హాలివుడ్‌లోని ట్వంటియత్ సెంచరి ఫాక్స్ సినిమా సంస్థవారు మరింత పబ్లిసిటి కోసమై బ్రూస్‌లీని కుటుంబంతో సహా హాంకాంగ్ పంపించేరు ఈ పర్యటనలోనే హాంకాంగ్‌లో ఓ టి వి ప్రోగ్రాంలో బ్రూస్‌లీ ఓ కుంగ్‌ఫూ ప్రదర్శన ఇవ్వడం జరిగింది ఆ ప్రదర్శనలో ఓ అయిదు బల్లలను ఒక్క కాలి తన్నుతో విరగ్గొట్టడం చేసేడు

ఆ ప్రదర్శన చూసిన ప్రేక్షకులలో హాంకాంగ్‌లో గోల్డెన్ హార్వెస్టు ఫిలిమ్ కంపెని అదిపతి రేమండ్ చౌ ఒకరు ఆ తరువాత రేమండ్‌చౌ బ్రూస్‌లీని కలసి తన ఫిల్మ్ కంపెనీలో చేరమని కోరేడు కాని బ్రూస్‌లీ అందుకు అంగికరించక కుటుంబాన్ని తీసుకుని అమెరికాకు తిరుగు ప్రయాణమయ్యేడు కాని ట్వంటియత్ సెంచరి ఫాక్స్ సంస్థవారు బ్రూస్‌లీ ఆశించినట్లుగ అతడిని మరొక చిత్రంలోకి తీసుకోలేదు బ్రూస్‌లీ కొన్నాళ్ళు హాలీవుడ్ సినిమాలలో స్టంట్ బోధకుడుగా పనిచేసి ఆఖరికి విసుగుచెంది హాలీవుడ్‌ని వదలిపెట్టి కాలిఫోర్నియా వచ్చేసి అక్కడ తన కుంగ్‌ఫూ స్కూలును అభివృద్ధి చేసేందుకు శ్రద్ధ వహించేడు


ఆ విధంగా చెయడం వల్ల బ్రూస్‌లీకి మేలే జరిగింది హాలీవుడ్‌లోని ఆనాటి ప్రముఖ వ్యక్తులు బ్రూస్‌లీ కుంగ్‌ఫూ స్కూలుకు మెల్ల మెల్లగ శిక్షణ కోసం రాజొచ్చేరు త్వరలోనే బ్రూస్‌లీ ఇన్‌స్టిట్యూట్‌కి చాల మంచి పేరు వచ్చి అతని శిష్యుల సంఖ్య కూడ మెల్ల మెల్లగ పెరగజొచ్చింది ఆ శిష్యగణంలో ప్రముఖులు ఆనాటి సినీ నాయకులైన స్టీవ్‌మెక్వీన్ జేమ్స్‌కోబర్న్ జెమ్స్‌గార్నర్ సంభాషణల రచయిత స్టర్లింగ్


సఫిపాంట్ ఇంకా ప్రొడ్యూసర్ సఫిన్‌ట్రావ్ ఉన్నారు ప్రముఖమైనవారు తన ఇన్స్టిట్యూట్‌లో చేరడంతో టీ బ్రూస్‌లీ శిక్షణ రేట్లను కూడ పెంచేడు పది గంటల శిక్షణకు 500 డాలర్ల చొప్పున పుచ్చుకునేవాడు అయినా శిష్యుల సంఖ్య పెరగ జొచ్చింది

బ్రూస్‌లీ అనుకోకుండానే 1968 సంవత్సరంలో తన కుంగ్‌ఫూ శిష్యుడైన జేమ్స్ గార్నెర్‌తో పాటు తను కూడ మెట్రో గోల్డ్విన్ వారి చిత్రం మార్లోలో నటించే అవకాశం కలిగింది ఆ చిత్రంలో తన శిష్యుడైన జేమ్స్‌గార్నెర్ చేతిలో చిత్తుగా ఓడిపోవడం చూపెట్టబడింది ఆ సినిమా అంత విజయవంతం కాలేదు కాని అదేచిత్రం బ్రూస్‌లీ పేరు ప్రఖ్యాతులు పొందిన కొద్ది సంవత్సరాలకు మళ్ళీ విడుదల చేస్తే అమోఘమైన విజయాన్ని సాధించి ఎంతో డబ్బును ఆర్జించి పెట్టింది

మార్లో చిత్రం తీసిన కొన్నాళ్ళ తరువాత తన మరో శిష్యుడు సినీ రచయిత స్టర్లింగ్ సఫిపాంట్ రచించిన లాంగ్ స్ట్రీట్ అనే చిత్రంలో నటించే అవకాశం బ్రూస్‌లీకి వచ్చింది ఆ చిత్రంలో బ్రూస్‌లీ బాక్సింగ్ ఇన్‌స్ట్రక్టర్‌గ నటించేడు ఆ చిత్రం విజయవంతమైంది ఆ చిత్రంతో బాటు బ్రూస్‌లీ పేరు కూడా అందరికి తెలియ వచ్చింది

తరువాత బ్రూస్‌లీ అతని స్నేహితులైన సఫిపాంట్ గార్నెర్ కలిసి ఓ చిత్ర కథను వ్రాసి వార్నర్ బ్రదర్స్ సినీ సంస్థకు పంపేరు వార్నర్ బ్రదర్స్ నుండి జవాబు కోసం వారు నిరీక్షిస్తున్న రోజులలో ఓ నాడు హాంకాంగ్ నుండి గోల్డెన్ హార్వెస్టు ఫిలిం సంస్థ అధిపతి అయిన రేమండ్‌చౌ నుండి టెలిఫోను కాల్ వచ్చింది హాంకాంగ్‌లో తన చిత్రాలలో కథానాయకుడుగ నటించేందుకు బ్రూస్‌లీని రమ్మని రేమండ్‌చౌ కోరేడు





రేమండ్‌చౌ చాల పెద మొత్తాలను ఇస్తానన్నాడు బ్రూస్‌లీ ఒప్పుకున్నాడు వెంటనే రేమండ్‌చౌ తమస్టూడియోల ప్రముఖడైరెక్టరు అయిన లోవీ యొక్క భార్యను తమ తదుపరి చిత్రం యొక్క స్క్రిప్టును కాంట్రాక్టు కాగితాలను ఇచ్చి హాంకాంగు నుండి లాస్ఏంజిల్సులో నున్న బ్రూస్‌లీ వద్దకు పంపేడు కొది రోజుల తరువాత ఆ ఒప్పందాలపై సంతకాలు చేసి బ్రూస్‌లీ సినిమాలలో నటించేందుకు తిరిగి హాంకాంగ్ వచాడు

(ఇంకా ఉంది)

వ్యక్తిగతం



శ్రీ అనతోలీ షరాన్‌స్కీ (38) ఒక యూదు. ఈయన సోవియట్ యూనియన్ లోని రాజకీయ ఖైదీ లలో పేరుపొందిన వ్యక్తి. రష్యాలోని యూదుల ఐక్యత కోసం ఈయన కృషి చేశారు. మానవ హక్కుల విషయంలో కూడా ఆ ప్రభుత్వానికి ఈయన అసమ్మతిదారు. అమెరికా గూఢచారి అన్న ఆరోపణ మీద సోవియట్ ప్రభుత్వం ఈయనని తొమ్మిదేళ్ల పాటు వివిధ జైళ్లలో, శ్రామిక శిబిరాలలో నిర్బంధించింది. 130 రోజుల పాటు ఏకాంత వాసం శిక్ష కూడా అనుభవించారు ఈయన . ఆ సమయంలో ఇస్రాయెల్ నించి తమ భార్య అవిటాల్ పంపిన ఒక చిన్న భక్తి గీతాల పుస్తకం తమకి తోడుగా నిలచి ఆత్మ విశ్వాసాన్ని కలిగించిందని అన్నారు. ఇటీవల జరిగిన ఖైదీల మార్పిడిలో ఈయనకి విముక్తి లభించింది. తమ రష్యన్ పౌరసత్వాన్ని వదలిపెట్టి ఇస్రాయెల్‌కి వలస వెళ్ళి పోయారాయన. ఈయన భార్య అవిటాల్ చేసిన నిర్విరామకృషి ఫలితంగానే ఆయన విడుదలైనారు. ఆమె కృషికి ప్రపంచ వ్యాప్తంగా మద్దతు లభించింది. పన్నెండేళ్ల క్రితం రష్యాలో విడిపోయిన ఆ భార్యా భర్తలు తిరిగి ఇస్రాయెల్‌లో ఇటీవల కలుసుకున్నారు... □



షాబానో కేసులో సుప్రీమ్ కోర్టు తీర్పు దృష్ట్యా ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టటం పట్ల నిరసనగా కేంద్ర ఇంధన శాఖ సహాయ మంత్రి శ్రీ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌తమపదవికి రాజీనామా చేశారు. ముస్లిమ్ మహిళలకి ఈ బిల్లు వల్ల తీరని అన్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. □

వారఫలం

21-3-1986 శుక్రవారం మొదలు 27-3-1986 గురువారం వరకు

★ **మేషం:** అధికారమందు స్వల్పంగా అభివృద్ధి కనిపిస్తుంది. చాలమందికి ఆరోగ్యరీత్యా మేలుంటుంది. సుఖశాంతులకు అవకాశమున్నది. స్థితిగతులందు కొంత మేలు కనిపిస్తుంది. స్త్రీలకు: ఏయే రంగాలకు సంబంధం గల వారికి ఆయా రంగాలందే ప్రగతి.

★ **వృషభం:** బంధువులో, మిత్రులో యింటికి రాగలరు. నూతన మిత్రసంబంధానికి అవకాశమున్నది. స్థితియందు అనుకొనని విధంగా ప్రగతి కనిపిస్తుంది. అప్రయత్న ధనలబ్ధికి కూడా అవకాశమున్నది. స్త్రీలకు: ద్రవ్యాదాయం, కళారంగాన మేలు.

★ **మిధునం:** అవకాశవాదులనో, స్తోత్ర పాఠకులనో యింటికి రానీయబోకండి. అనవసర ప్రసంగంతో కాలక్షేపం క్షేమకరంగాదు గదా!రాజకీయవాదులకు సదవకాశాలు లభ్యమయ్యే వారం. స్త్రీలకు: అనుకొనని విధంగా డబ్బు అందుతుంది. విలాస వస్తువుల కొనుగోలుకు అవకాశం గల సమయం.

★ **కర్కాటకం:** బాగా చెలామణి అయ్యే నా మాటను కూడ కాదనేవారు ఉన్నారనటంతో బెంగపడక తప్పదు.శాంతి లోపంకూడా కనిపిస్తుంది. ఎవరో వచ్చి అనవసరంగా యిబ్బందికి గురి చేస్తారు మిమ్ము. కొందరు ప్రయాసతో ప్రయాణించుటకు అగత్యం ఏర్పడుతుంది. స్త్రీలకు: వైజ్ఞానికంగా పెంపు, ఆర్థికంగా మేలు చేకూరుటకు ఆక్షేపణలేదు.

★ **సింహం:** వారూ, వీరూ, అదీ యిదీ అంటూ కూర్చోక వ్యాపార, వ్యవహారాలందు ధైర్యంతో శ్రమించి, ముందుకు నడవాలి. ఎవరో వచ్చి ఏదో చేయబోతారనుకొనటానికి ఆస్కారంలేదు. చాలమందికి రాజకీయంగా నిరుత్సాహత ఏర్పడుటకు అవకాశం, వచ్చినది వచ్చినట్లు ఖర్చు కావటం గమనించగలరు. స్త్రీలకు:అనుకొనేదొకటి, అయ్యేదొకటి, కొందరకు జరుగుబాటు తగ్గటంతో బాధపడుతారు.

★ **కన్య:** లావాదేవీలలో మీ శ్రమకు తగిన ఫలమున్నది. చాలమందికి 'నిత్య కల్యాణం, పచ్చతోరణం' లాగు వారమంతా శోభాయమానం, ఆర్థికంగా బాగుపడగల సమయం. స్త్రీలకు: ఉద్యోగమందు కొంత మెరుగు కనిపించుట, రావలసిన డబ్బు అందటానికి ఆస్కారముంటుంది. గ్రహించాలి.

★ **తుల:** తొందరపడి లేనిపోని వ్యవహారాల్లో జోక్యం కలుగజేసికొంటున్నారు. ఎవరిని గూర్చియో మీరు శ్రమించుట ఏమంత శ్రేయస్కరం? ఎందుకో తాపత్రయంపడటం ఏ విధంగా మేలు? స్త్రీలకు: అనవసర వ్యవహారాలలో జోక్యం కలిగించుకోటం శ్రేయస్కరంగాదు. పరిస్థితి అట్టిది.

★ **వృశ్చికం:** దూర ప్రాంతాల నుండి ఉత్తరాలు రావటం, అందుమూలాన శుభకార్యాదుల విషయం గ్రహించటం జరుగుతుంది. కుటుంబానందం, ఆర్థికరంగాన మెరుగు సంభవం. స్త్రీలకు: కళాసాహితీ రంగాలందు సదవకాశాలు, తద్వారా ఆర్థికంగా మెరుగు చేకూరుతుంది.


★ **ధనుస్సు:** చాలకాలంగా ఒకానొక వ్యవహారం తికమక పెట్టటం గమనించి మీరూ బెంగపడుతారు. అధైర్యంతో ఏ పనులు సాధింపబడవని గ్రహించండి. మీరు బాగా యోచించి కార్యరంగానికి దిగాలి, ధనమార్జించాలి.స్త్రీలకు: ఉద్యోగరీత్యా ఆశించిన 'ప్రమోషన్' అందుకొంటారు. సంతోషమేగా!

★ **మకరం:** స్థిరాస్తిని గూర్చిన వివాదం ఈ వారంతో సమాప్తి. మీ సంతోషానికి మేర ఉండదు. రాజకీయంగా మీ శ్రమ వృధా కాదని గ్రహించి, శ్రమించండి. చాలమందికి ఏదో కారణంగా తరచు ప్రయాణాలకు అవకాశమున్నది, గ్రహించండి. స్త్రీలకు: కుటుంబానందం, శుభకార్య నిర్వహణమునకవకాశం లభిస్తుంది.

★ **కుంభం:** వారంలో మొదటి రెండు రోజులలో మిత్రులతో, బంధువులతో అనవసరమైన వాదోప వాదాలుండగలవు. 'ఈ విషయం ఎలా పరిష్కారమవుతుందో' అని ఒకానొక విషయాన్ని గూర్చిన బెంగ కలుగుతుంది. నాట్య నాటకకోవిదులకు, 'సినీరంగాన అనుభవంగల వారికి సదవకాశాలు లభ్యమవుతాయి. గ్రహించండి. స్త్రీలకు: నూతన వ్యవహారాలందు, నూతన మిత్రుల వలన మేలు చేకూరుట నిశ్చయం.

★ **మీనం:** రాజకీయవాదులకు ఏ మాత్రం మేలుగాదు. పాడిపంటలు గలవారు పొందవలసినంతటి మేలు పొందుతారు. కొందరు ప్రయాణించి 'ఇది వ్యర్థ ప్రయాణమే' అనుకోవటం జరుగుతుంది. వ్యాపారరీత్యా పెద్దగా పుంజుకోవటం జరుగదు. గ్రహించి మెలగండి. స్త్రీలకు:కుటుంబానందం, నూతన వస్తుసేకరణకు అవకాశం గల వారం.

-విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి



ప్రాయశ్చిత్తం

మాధవ్

ఆకాశం నిండా దట్టంగా మబ్బులు కమ్ముకొన్నాయి రామారావు ముఖం నల్లబడటం ఆరంబమయింది చినుకులు ఒక్కటొక్కటే పడటం మొదలుపెట్టినయి

బడినుంచి యింటికి తిరిగి వస్తున్న రామారావుకు ఒకొక్క చినుకు ఒకొక్క ముల్లులాగా గుచ్చుకొంటున్నది

ఆదరా బాదరాగా నడుస్తున్నాడు ముఖంమీదనుంచి కారుతున్నది వాననీళ్లో చెమటో తేడా తెలీటంల్లేదు వాన జోరుపెరిగింది

అంతలో పెటపెటార్భావంతో ఓ ఉరుము చెంపమీద దెబ్బ పడట్లు రామారావు ఉలిక్కిపడ్డాడు ఓ పెద్ద మెరుపు కాదు విద్యుల్లత కాదు లతమాత్రమే

లత రామారావు బార్య ఉప్పెనలో చచ్చిపోయిన వేల మందిలో ఆమె కూడా ఒకతె

లత పోయింది మొదలు వానన్నా వరదన్నా తుపానన్నా ఉప్పెనన్నా రామారావుకు ఒకటే బయం ఆందోళన

గబగబా ఇంట్లోకి వచ్చి తలుపువేసికొన్నాడు బంగాళాఖాతంలో వాయగుండం ఏర్పడటంవల్ల వచ్చే 48 గంటల్లో కోస్తాతీరంలో బారి వర్షాలు పడవచ్చు తీరప్రాంతాల్లో రెండు మీటర్ల ఎత్తయిన అలలు రావచ్చు రేడియోలో ఒకటే హెచ్చరికలు

రామారావు మనస్సులో అప్పుడే అల్లకల్లోలం ప్రారంబమయింది లత పోయిన సంవత్సరం కూడా ఇలానే హెచ్చరికలు వచ్చినయి ఇళ్ళు ఖాళీచేసి ఎత్తయిన ప్రాంతాలకు పొమ్మని రేడియోలో ఒకటే హోష

తుపాను వచ్చినప్పుడల్లా ఇళ్ళు వదిలిపెట్టిపోతే ఇక ఊళ్లో ఉన్నట్లే! సంవత్సరానికి వానాకాలంలో పది మాట్లన్నా తుపాను హెచ్చరికలు ఉంటయ్యాయె

సముద్రానికి మూడు మైళ్లల్లో ఉంటుంది రామారావు పనిచేసే వూరు మూడు మైళ్ళు ఇంకో పక్క నడిస్తేగాని ఓ రోడ్డు తగలదు ఎండాకాలంలోగాని ఆ రోడ్డుమీద బస్సులు తిరిగేవికాదు వానయినా వరదయినా ఊళ్లోవారందరూ పిల్ల బిడ్డ గొర్రె మేకలను కనిపెట్టుకొని ఊళ్లోనే ఉండేవారు

క్రిందటి తుపాను – ఉప్పెనలో రామారావూ, లతా అందరిలాగానే ఇంట్లోనే ఉన్నారు ఆ ఉపద్రవం రామారావుకు గుర్తుకు రాసాగింది ఆ రోజున తుఫాను ఉధృతమైంది తాటాకు కప్పు ఇల్లు కురవటం ప్రారంబించింది ఇంతలో పెనుగాలి కప్పుసగం ఎగిరిపోయింది ఇంటిముందు కాలవలాగా నీళ్ళు ప్రవహించటం మొదలుపెట్టినయి

నీటిమట్టం పెరగటం ప్రారంబించింది ఇంటి మట్టిగోడలు కదులుతున్నట్లుగా అనిపించింది ఇంట్లోనుంచి బయటికి వచ్చారు అంతా అందకారం ఓ మెరుపులో ఊరంతా నీటిమయంలాగా కన్పించింది నీటిమట్టం రొమ్ములవరకు వచ్చింది ఎక్కడికి వెళ్లాలో' తోచలేదు ఆ కుగ్రామంలో అన్నీ మట్టి కొంపలే ఓ రామాలయం మాత్రం రాతికట్టడం అటే వెళ్దామని బయలుదేరారు రామారావు, లత

నీరు బుజాలదాగా వచ్చింది ఇప్పుడు కొట్టుకుపోతున్న ఇళ్లకప్పు తాటాకులు రపీమని వచ్చి ముఖాన్ని కొట్టినయి ఆ తాటాకులను పక్కకు నెట్టటానికి ప్రయత్నంచేసే లోపల లత కన్పడలేదు తను ప్రక్కనే ఉన్న తాటిచెట్టు ఎక్కేశాడు పది అడుగుల దూరంలో, మెరుపుకాంతిలో, తన లత కొట్టుకుపోతూ కన్పించింది తను అలా చెట్టును కర్చుకొనే తెల్లవార్లూ గడిపాడు మరుసటిరోజు మధ్యాహ్నానికిగాని నీటిమట్టం తగ్గలేదు క్రిందకి దిగి వచ్చి చూస్తే ఊరు నామరూపాలు లేకుండా కొట్టుకు పోయింది ఇళ్ళు ఉన్నచోట మట్టి దిబ్బలు అక్కడక్కడా రోళ్ళు మాత్రం కన్పడినయి – ఎక్కడ చూసినా పశువుల కళేబరాలే ముళ్లపొదల మధ్యలో మానవ శవాలు ఊళ్లో చాలామంది రామాలయం కూలటంవలన చచ్చిపోయారని తర్వాత విన్నాడు సముద్రం పొంగి కొన్నివేల మందిని పొట్టన బెట్టుకొంది

ఉప్పెన వచ్చిన ఏడాదిలోగా అంతా మళ్లీ సాఫీగా జీవనం సాగించటం మొదలుపెట్టారు ఉప్పెన పుణ్యమా అని పాతవూరి స్థానంలో కొత్త వూరు వెల్సింది ఇప్పుడు అన్నీ డాబాలే తాటాకు కప్పు ఇళ్ళులేనేలేవు తారురోడ్డు వచ్చింది బస్సులు నడవటం మొదలుపెట్టాయి కరెంటు వచ్చింది రామారావు పనిచేసే బడికి కొత్త బవనం ఏర్పడ్డది రామాలయాన్ని కూడ పునర్నిర్మించారు ప్రబుత్వం ఒ వైద్యశాలను కూడా తెర్చింది పొలాలన్నీ మళ్లీ కళకళలాడుతున్నయి బార్యలు పోయినవారు దాదాపు

ప్రాయశ్చిత్తం

అందరూ మళ్లీ పెళ్లి చేసికొన్నారు - ఆడదిక్కు లేకపోతే సంసారం జరుగదని

కాని రామారావు జీవితంలో మాత్రం కొత్త చిగుళ్ళు ఏమి తొడగలేదు

లతను మర్చిపోలేక పోతున్నాడు

లత లేకపోతే తానివాళ బ్రతికి ఉండేవాడా? తనకు ప్రాణంపోసిన లతను వదిలేసి తన ప్రాణం కాపాడుకోవటానికి ఉప్పెనలో తాటిచెట్టు ఎక్కి కూర్చున్నానే అనే బాధ మనస్సును తొలిచి వేస్తున్నది

కాపురం చేసిన ఐదేళ్లలో తను లతకేమన్నా ఊరట కల్గించాడా?

తనకు మూత్ర పిండాల వ్యాదివస్తే లత తల్లడిల్లిపోయింది తన పుట్టింటివారు ఇచ్చిన సుక్షేత్రమైన రెండెకరాల మాగాణి భూమి అమ్మి డబ్బు ఇవ్వటమే గాకుండా తన మూత్రపిండాన్ని దానంచేసి రామారావును బ్రతికించుకొంది లత

మీరులేని బ్రతుకు నాకెందుకండి అంటూ మూత్రపిండాన్ని ఎవరి దగ్గరో కొంటానంటే ససేమిరా ఒప్పుకోక ఆపరేషను థియేటరులోకి నిశ్చింతగా వెళ్లింది

తాను వద్దన్నా వినకుండా వ్రతాలు నోములు ఉపవాసాలు చేసేది నా పసుపు కుంకుమలు నాల్గుకాలాలపాటు నిలవటానికి నే చేస్తే మీరు వద్దనకండి అనేది

లత ఎంత చాకిరి చేసేదో ఇప్పుడు అర్థమవుతున్నది ఉదయం ఐదు గంటలకు లేస్తే, రాత్రి పది గంటలదాకా ఏదో పనిలో ఉంటునే ఉండేది

బావిలో నీళ్ళు తోడటం పాచిపని అంట్లు తోమడం బట్టలు ఉతికి ఆరేయటం కట్టెల పొయ్యిమీద వంట చేయటం - ఒకటేమిటి సమస్తమూ లతే చూసి కొనేది

ఉదయాన్నే లేచి ఆలస్యంగా వచ్చే దినపత్రిక చదువుకొని భోజనంచేసి బడికి వెళ్లటమే రామారావు పని ఇంటిపని అంతా ఆడవాళ్ల బాధ్యత అని అనుకుంటూ ఉండేవాడు.

ఇప్పుడనిపిస్తున్నది తను లతకు సహాయంచేసి ఉండాల్సిందని తనకు ఎప్పుడూ ఎదో శలవులే దానికి తోడు సిక్‌లీవు క్యాజువల్‌లీవు సంవత్సరంలో సగంరోజులు బడికి వెళ్లి పాఠాలు చెప్తే గొప్పే

మరి లత? విరామ మెరుగకుండా 365 రోజులు పనే ఆమె విశ్రాంతిని గుర్ంచి తనెప్పుడన్నా ఆలోచించాడా?

తనకు తలనొప్పి వస్తే అమృతాంజనం రాసేది జ్వరం వస్తే తనకు వచ్చినట్లు బాదపడేది కాళ్ళు నొప్పులుగా ఉంటే కాళ్ళు పిసికేది

తానెప్పుడైనా ఆమె బాదల్లో పాలుపంచుకొన్నాడా?

ఓ రోజు గాజు గ్లాసు పగలేస్తే అన్నం తింటున్నావా? గడ్డి తింటున్నావా? కాస్త జాగ్రత్త ఉండక్కరలేదూ? అని తను గదిమితే కళ్లనీళ్ళు పెట్టటం తప్ప ఎదురుకూడా చెప్పలేదు లత

రామారావు కాపి తాగే పింగాణి కప్పు పగలేసిన రోజున, పగిలితె పర్వాలేదు లేండి అసలే ఇక్ష్వాకు కాలంనాటిది అని లలిత అన్నదే!

ఒక వార పత్రిక కావాలని కూడా అడిగేదికాదు తాను బడికి వెళ్లిం తర్వాత దినపత్రిక పక్క వాళ్లింట్లో ఇచ్చి వారపత్రిక అప్పుగా తెచ్చుకొనేది

గత జీవితమంతా స్ఫురణకు వచ్చి రామారావు కళ్ల వెంబడి నీరు కారింది

లత తనతో సజీవంగా ఉన్నన్నాళ్ళు ఆమెను తనెప్పుడూ సిరియస్‌గా తీసకోలేదే! చనిపోయిన తర్వాత అనుబంధం పెరుగుతున్నదేమిటా అని ఆలోచించటం మొదలుపెట్టాడు

నేను తప్పు చేశాను గనుక అని బిగ్గరగా తనలోతానే అనుకొన్నాడు

ఉప్పెన రాత్రి లతకే చెట్టు ఎక్కడం తెలిసి తనకు తెలీకపోతే ఎం జరిగి ఉండేది?

మీరు చెట్టు ఎక్కమన్నా ఎక్కనండి బ్రతికినా చచ్చినా కలిసి ఉందాం మీరు లేకపోతే లత వాడి కృశించిపోతుందండి అని తనను అంటిపెట్టుకొనే ఉండేది

కాని తనో తన స్వార్థం చూసికొన్నాడు అందరు మగవారూ అంతేగామోలు! లేకపోతే ఉప్పెనలో తన వూళ్లోనే పురుషులకన్నా స్త్రీలే ఎక్కువ చచ్చిపోయి ఉండేవారా? చాలామంది పాత చొక్కా తీసేసి కొత్తది వేసికొన్నట్లు మళ్లీ పెళ్లిళ్ళు కూడా చేసికొన్నారే!

తన లత ప్రాణం కాపాడ గల్గి ఉండేవాడా? తెలీదు మనిషి పుట్టిన తర్వాత చచ్చిపోవడం ఖాయం ఎదో జబ్బుచేసో వయసు ముదిరో ఎవరన్నా చచ్చిపోతే కుటుంబ సభ్యులు నాల్గురోజులు బాదపడ్డా తర్వాత మర్చిపోతారు

లత విషయంలో అది నిజంగాదే! జీవితాంతం కల్సిఉంటామన్న పెళ్లినాటి మంత్రాలను మర్చిపోయి సంక్షోభం వచ్చినప్పుడు ఆమెను వదిలేసి తన ప్రాణాన్ని కాపాడుకొన్నానే ఇది ద్రోహం నిస్సందేహంగా ద్రోహం లతను కల్సికొని క్షమాపణ చెప్పుకోవాలి


కాగితం కలం తీసికొని ఉత్తరం రాయటం మొదలుపెట్టాడు జిల్లా కలెక్టరుగారికి ఓ చిన్న బడి పంతులు వ్రాయునది క్రిందటి ఉప్పెనలో నా శ్రిమతి లత కొట్టుకుపోయింది ఆమె పేర నాకు ఒక సైక్లోన్ షెల్టర్ (తుపాను వస్తే ప్రజలు తలదాచుకోవటానికి ఒక బిల్డింగు) కట్టించుదామని ఉంది కాని ఆ పని పూర్తి చేయగల మనశ్శాంతి నాకులేదు అందువల్ల నా ఇల్లు పది ఎకరాల పొలం ప్రభుత్వం పేర రాస్తున్నాను అవి అమ్మితే సుమారు రెండు లక్షల రూపాయలు రావచ్చు ఆ డబ్బుతో లతా స్మారక తుపాను శరణాలయాన్ని నిర్మించటానికి ఏర్పాటు చేయండి ఈ ఉత్తరాన్నే నా వీలునామాగా స్వీకరించండి నేను లతను కల్సుకోవటానికి పోతున్నాను

వాన జోరున ఎత్తూంది సముద్రహోష ఊళ్లోకి విన్పడుతూంది పెనుగాలికి చెట్లు గిలగిల కొట్టుకుంటున్నాయి

ఉత్తరాన్ని ఓ పాలిథిన్ సంచిలో పెట్టుకొని ఇంటినుంచి బయటకి వచ్చాడు రామారావు

ఉత్తరాన్ని పోస్టు డబ్బాలో పడవేసి సముద్రం వైపుగా పోయాడు రామారావు అల్లకల్లోలంగా ఉన్న సముద్రం లోపలికి పోతుంటె రామారావు మనస్సులో ఒక నూతన ప్రశాంతత ఎర్పడ్డది

ఇంతకన్నా నేను చేసకోగల్గిన ప్రాయశ్చిత్తం వేరేలేదు అంటూ కడలి గర్భంలో తలదాచుకొన్నాడు రామారావు □



సరికొత్త

అమృతాంజన్

స్ట్రాంగ్

పెయిన్ బామ్



మొండి నొప్పులకు మీకు చాలా ఘాటైన,
శక్తివంతమైన అమృతాంజన్ స్ట్రాంగ్ పెయిన్ బామ్ కావాలి.

అమృతాంజన్ స్ట్రాంగ్ పెయిన్ బామ్ అతి శక్తివంతమైన, ముఖ్యమైన మూల
పదార్థాలతో సమ్మేళనం చేయబడి భరించలేని
విపరీతమైన తల నొప్పులకు, ఒళ్ళు నొప్పులకు,
కండరాల నొప్పులకు మరియు బెణుకులకు అతి శీఘ్రంగా ఉపశమనాన్నిస్తుంది.

అమృతాంజన్ స్ట్రాంగ్ పెయిన్ బామ్ ఎల్లప్పుడూ అందుబాట్లో ఉంచుకోండి.

ఆయుర్వేదంలో పంచకర్మ చికిత్స

మనిషి రోగగ్రస్తుడు కాకుండా సంపూర్ణమైన ఆరోగ్యంతో నూరేండ్లకు పైగానే జీవించాలన్నా రోగియైన వాడు పూర్తిగా రోగం నుండి కోలుకొని మరల పూర్వపు ఆరోగ్యాన్ని పొందాలన్నా పంచకర్మ చికిత్సను చేసుకోవడం తప్పనిసరి అంటుంది ఆయుర్వేదం

ఎత్తున యుండు నీళ్ళ తొట్టిలో (ఓవర్ హెడ్ టాంక్) ప్రతిదినం క్రొత్త నీళ్ళు పడుతూ పాతనీళ్ళు బయటికి వెళ్ళిపోతూ యుండినప్పటికినీ ఎప్పుడూ తొట్టిలో నీళ్ళు నిలవ యుండుట చేత ఎట్లైతే తొట్టి లోపలి భాగంలో కొంత కాలానికే బాగా పాచి పడుతుందో అదే విధంగా మన శరీరంలోని ఆశయాలలో ఘన ద్రవ పదార్థాలు చేరి కదిలిపోతూ రూపాంతరాలను పొందుతూ కొంత భాగం బయటికి వెళ్ళిపోతూ యున్నప్పటికి నీళ్ళ తొట్టిలో పాచి వలె మలం పేరుకొని పోతుంది నీళ్ళ తొట్టిలోని పాచిని అప్పుడప్పుడూ కడిగించటం ఎట్లు నివార్యమౌతుందో అదే విధంగా శరీరంలోని ఆశయాలలో పేరుకొనిపోయి యుండు మలాలను కూడా శోధించి బయటికి వెడలగొట్టడం కూడా అనివార్యమే ఈ విధమైన శోధనకు సాధనమే పంచకర్మ చికిత్స అని అంటూంది ఆయుర్వేదం

అదే విధంగా మనిషికేదైనా వ్యాధి సంభవించినప్పుడు గూడా శరీరంలో ఆయా వ్యాధి సంభవించి యుండు తావును బట్టి ముందు పంచకర్మ చికిత్స చేయడం తప్పనిసరి అని తెలియజేస్తుంది ఆయుర్వేదం

(1) వమన చికిత్స (2) విరేచన చికిత్స (3) ఆస్థాపన వస్తి చికిత్స (4) అనువాసన వస్తి చికిత్స (5) శిరో విరేచననస్య చికిత్స అనునైదింటికి పంచకర్మ చికిత్స అని పేరు

ఈ ఐదింటిలో ఒక్కొక్క చికిత్సను చేసుకునే ముందు, స్నేహపాన చికిత్స మరియు స్వేద చికిత్స అను నీ రెండు విధములైన చికిత్సలను గూడా విధిగా చేసుకోవాలి

స్నేహ పాన చికిత్స.

నెయ్యి మొదలగు వానిని కొన్ని రోజులు త్రాగడం స్నేహ పాన చికిత్స అంటారు నెయ్యి నువ్వుల నూనె క్రొవ్వు మజ్జ (ఎముకల మధ్యలో నుండు చమురు) ఇవి నాలుగు స్నేహద్రవ్యాలు– వీనిలో నొక దానిని మనిషి తత్వాన్ని బట్టి– మోతాదు వాడవలసిన సమయం, వాడవలసిన రోజులు వైద్యుడు నిర్ణయించగా తీసుకొన వలసి యుంటుంది శాస్త్రీయంగా ఈ స్నేహపాన చికిత్స జరిగినప్పుడు, మనిషిలో అపాన వాతం సుఖంగా విలువడడం, జఠరాగ్ని వృద్ధి చెందడం, మలం ఎండిపోయినట్లు గాక కొంత జిడ్డు కలిసినట్లు కనబడడం, శరీరంలో మెత్తనిదనం, నునుపుదనం, చురుకుదనం, ఇంద్రియాలకు తేటదనం మొదలగు లక్షణాలు కనబడతాయి

పంచకర్మ చికిత్సకు లోను కాకుండా వైద్యుని సలహా మీద నెయ్యి మొదలగు వానిని కొన్నాళ్ళు విడిగా [illegible] సేవించ వచ్చును. ఈ విధంగా స్నేహపాన చికిత్సను పొందుట వలన– [illegible] ఆకలి జీర్ణాశయాలు శోధింప బడడం, రక్తం మొదలగు దాతువుల వృద్ధి బలం వర్ణం ఇంద్రియ పటుత్వం మొదలగు లాబాలు కలుగుతాయి

స్వేద చికిత్స

శరీరానికి చెమట పట్టునట్లు చేయు చికిత్సకు స్వేద చికిత్స అని పేరు

స్నేహ పాన చికిత్స చేసుకొన్న వారే స్వేద చికిత్సను పొందడానికి అర్హుడు

శరీరానికంతా నువ్వుల నూనెను గానీ లేక ధాన్వంతర తైలం మొదలగు తైలాలను గానీ పూసుకొని స్వేద చికిత్సను చేసుకోవాలి

స్వేద చికిత్సా విధానంలో ఎన్నో ప్రకారాలున్నప్పటికి సాధారణంగా మారేడు పెగ్గుమ్ముడు లాంటి కొన్ని మూలికలను చేర్చి కాచిన కషాయాలను పొగలు క్రక్కుతున్నప్పుడు పాత్రలలో బోస జల్లెడలాంటి కన్నాలు గల మంచం క్రింద పెట్టి దాని మీద మనిషిని పడుకో బెట్టి పైన దుప్పటి కప్పి చెమట బట్టునట్లు చేసి స్వేద చికిత్స చేయడం ప్రస్తుతం జరుగుతూంది

మనిషి తత్వాన్ని బట్టి కషాయ వస్తువులు చెమట పట్టించు సమయం నిర్ణయించ బడతాయి

స్వేద చికిత్స పొందే టప్పుడు – కండ్లు హృదయం వృషణాలు గజ్జలు– ఇవి బాధింపబడకుండా చూచుకోవడం ముఖ్యం ముందు చెప్పిన స్నేహ పాన చికిత్స వలన ఈ స్వేద చికిత్స వలన శరీరంలోని మలాలు అవి పేరుకొని యుండిన స్థలం నుండి విడిపోయి బయట వెలువడడానికనుకూల పరిస్థితి ఏర్పడుతుంది ఇప్పుడే పంచకర్మ చికిత్సకు అవకాశం

వమన చికిత్స

వాంతులగుటకు గాను మందును సేవింప జేసి వాంతులగునట్లు చేయడాన్ని వమన చికిత్స అంటారు

సాధారణంగా మ్రంగకాయ అతి మదురం కలిసిన ఔషధాన్ని సేవింప జేసి వాంతు లిప్పించడం జరుగుతుంది ఈ ఔషధం – రూపంలోనూ వాసనలోనూ రుచిలోనూ ఎంత ఏవగింపు కలిగించేదిగాయుంటే అంత బాగా వాంతిత్తడం జరుగుతుంది వాంతెత్తడానికి సేవించే మందు– కొన్ని నిముషాలలోనే లోపల యుండు మలాన్నంతా లాగి బయటకు వాంతులుగా నెట్టి వేస్తుంది కాబట్టి వాంతెత్త డానికిచ్చిన మందు ఎక్కువ సేపు కడుపులో నుండరాదు జీర్ణమై పోయిందంటే పని చేయదు మందు సేవించి , వాంతులగుట కాలస్యమైతే నోట్లో వ్రేళ్ళు గానీ, పుల్లగానీ పెట్టి బలవంతాన్నైనా వాంతిత్తయాలి వాంతి కావడానికి మందు సేవించే ముందు పాలు లాంటి ద్రవాలను పీకవరకు త్రాగి యుండిన వాంతి సులభంగా వచ్చేస్తుంది

ఈ వమన చికిత్స వలన ముఖ్యంగా గొంతు నుండి అన్నాశయం వరకు గల శరీరావయవాలలో యుండు మలం బయలు వెడల చేయబడుతుంది ఈ భాగంలో సంభవించు రోగాలకూ వమన చికిత్స అవసరమే పది సంవత్సరములలోపు వారికి డెబ్బై సంవత్సరాలు పై బడిన వారికి ఈ వమన చికిత్స తర్వాత చెప్పబోవు విరేచన చికిత్స కూడా తగదు అత్యవసర పరిస్థితిలో తప్ప గర్భిణికి గూడా వమన విరేచన చికిత్సలు చేయకూడదు

విరేచన చికిత్స

విరేచనాలగుటకు మందును సేవించి విరేచనాలను పొందడాన్ని విరేచన చికిత్స అంటారు ముఖ్యంగా తెగడ వేరు పట్టు కలిసిన ఔషధం విరేచనమగుటకు ఇవ్వబడుతుంది విరేచనం చేయు మందు అన్ని విధాలా మనస్సుకు నచ్చిందిగా యుండాలి విరేచ నౌషధం కడుపులో జీర్ణమగుచున్న దశలోనే విరేచనాలను కలిగిస్తుంది గాన మందు వాంతి కాకుండా యుండునట్లు విరేచనౌషధం పుచ్చుకున్న వెంటనే సుగంధాన్ని వాసన చూడడం తాంబూలాన్ని వేసుకోవడం మొదలగు వానిని చేయాలి విరేచనా లిక్కువైనట్లైతే– వాంతి యగుటకు ఔషధాన్ని సేవించినచో విరేచనాలు వెంటనే అగుతాయి

విరేచన చికిత్స వలన జీర్ణాశయంలోని మలం శోధింప బడుతుంది దీనిలో ఏర్పడు వ్యాధులకు గూడా విరేచన చికిత్స చేయాల్సిందే

వమన– విరేచన చికిత్సలను చేసుకొన్న వారు ద్రవాహారాన్ని కొన్ని పూటలు తీసుకుంటూ క్రమంగా మామూలు భోజనం తీసుకోవాలి

వమన విరేచన చికిత్సలను చేసుకోవడం వల్ల బుద్ధికి తేటదనం వస్తుంది ఇంద్రియాలకు చురుకుదనం శరీరానికి బలం జఠరాగ్ని వృద్ధి ఏర్పడుతుంది ముదుసలితనం త్వరలో సంభవించదు

ఆస్థాపన వస్తి చికిత్స

మారేడు పెగ్గుమ్ముడు లాంటి వాతాన్ని హరించే ఓషధులతో కాచబడిన కషాయాన్ని తేనె మొదలగు వానిని కలిపి గుదం ద్వారా (ఎనిమా సిరింజి వంటి సాధనంతో) పెద్ద ప్రేగుల్లోనికి ప్రవేశపెట్టే చికిత్సకు ఆస్థాపన వస్తి చికిత్స అని పేరు

అనువాసన వస్తి చికిత్స

ఋందు చెప్పబడిన వాతాన్ని హరించే మూలికలతో కాచబడిన తైలాన్ని మునుపు వలే గుద మార్గంలో ప్రవేశ పెట్టడాన్ని అను వాసన వస్తి చికిత్స అంటారు

ఈ రెండు విధములైన వస్తి చికిత్సలు శరీరంలో ఏబాగంలో నైనా సరే ప్రకోపించి యుండు వాతాన్ని హరిస్తాయి పక్షవాతం వంటి వాత రోగాలలోనూ ఈ చికిత్స లవసరమే

ఉత్తర వస్తి చికిత్స


స్త్రీ పురుషుల కిరువురకూ మూత్రాశయంలోనూ స్త్రీకి గర్భాశయంలోనూ మందును ప్రవేశ పెట్టే చికిత్సకు ఉత్తర వస్తి చికిత్స అని పేరు

శిరో విరేచన నస్య చికిత్స

తీక్షణ మైన ఔషధాన్ని ముక్కు రంధ్రాల ద్వారా తలలోకి ఊదే చికిత్సకు శిరో విరేచన చికిత్స అని పేరు – దీని వలన జ్ఞానేంద్రియాలకు బలం కలుగుతుంది త్వరలో తల తెల్లబడడం మొదలగునవి జరగవు తల నొప్పి పడిశం వంటి రోగాల్లో ఈ చికిత్స అవసరమౌతుంది

పంచకర్మ చికిత్సలను గూర్చి స్థూలంగానే వివరించడం జరిగింది ఈ చికిత్సలను ఒక వైద్యుని సలహాతో అతనిపర్య వేక్షణలోనే చేసుకోవాలన్న విషయాన్ని మాత్రం మరచి పోకూడదు

ఆయుర్వేద శిరోమణి, రాజ రాజేశ్వర శర్మ




అమూల్‌స్ప్రే పాపల పాల ఆహారం ఇప్పుడు చక్కని కొత్త డిజైన్‌లో వస్తోంది*

అమూల్‌స్ప్రే. స్ప్రే-డ్రయింగ్ ప్రక్రియతో తయారైంది— విటమిన్లూ ఇనుముతో సమృద్ధమైనది. భారతదేశం అంతటా గల తల్లులు కావాలని కోరే ఆహారం. అంటే, మీరు మీ పాపకి పాల ఆహారం యివ్వడం మొదలెట్టే ముందు, మీ డాక్టరును గాని లేదా హెల్త్ కేర్ వర్కర్‌గాని సంప్రదించండి. పాప ఆరోగ్యం దెబ్బ తినకుండా ఉండేలా చూసుకునేందుకోసం, డబ్బాపైన గల సూచనలన్నిటినీ జాగ్రత్తగా పాటించడం గుర్తుంచుకోండి.

అమూల్‌స్ప్రే

తల్లిపాలు పాపకు అత్యుత్తమం.



*ప్రభుత్వపు ఆదేశపు అనుసారంగా, పాప యొక్క చిత్రం తీసివెయ్యబడినది, దాంతోబాటే డబ్బాపైన, సూచనలలో యితర మార్పులు కూడా చెయ్యబడినవి

మార్కెట్ చేసేవారు:
గుజరాత్ కోపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్
పోస్ట్ బాక్స్ 10, ఆనంద్ 388 001. గుజరాత్ రాష్ట్రం.

OPERATION FLOOD

సినిమా విశేషాలు -జివిజి

గోపీకృష్ణ మూవీస్ కొత్త చిత్రాలు

7వ చిత్రం తాండ్ర పాపారాయుడు అనంతరం వారి కృష్ణంరాజు సమర్పణలో యు వి సూర్యనారాయణరాజు ఏప్రిల్ నుంచి నిర్మించే 8వ చిత్రానికి ప్రభాకరరెడ్డి కథ స్క్రీన్‌ప్లే సమకూర్చి దర్శకత్వం వహిస్తారు 9వ చిత్రం ఎ కోదండరామిరెడ్డి దర్శకత్వంలో జూలైలో సెట్స్‌కు వెళ్తుంది ఈ సంస్థ 6వ చిత్రం ధరమ్ అధికారి హిందీ బొబ్బిలి బ్రహ్మన్న) మార్చి 28న విడుదలవుతుందని కృష్ణంరాజు తెలిపారు

మిద్దె రామారావు కొత్త చిత్రాలు

ఎన్ బి చక్రవర్తి దర్శకత్వంలో పతితలకు విపరీతంగా ఆసక్తి కలిగించిన కొమ్మనాపల్లి గణపతిరావు సీరియల్ నవల ది రైటర్ ను రాధ కార్తీక్ నాయికా నాయకులుగా ఫిబ్రవరి 24 నుంచి నిర్మిస్తున్నారు శరత్‌బాబు వేలు వీరభద్రరావు వగైరా నటవర్గం సత్యానంద్ వేటూరి చక్రవర్తి ఎస్ సుధాకర్‌రెడ్డి ది వెంకటరత్నం సలీం సాహుల్ ఎన్ వెంకటేశ్వరరావు ఉదయ్ పాలెపు రామయ్య కాశీరావు గోపాలరావు వగైరా శ్రీ రాజలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ బృందం తెర వెనుక కృషి చేస్తున్నారు

మల్లాది వెంకటకృష్ణమూర్తి నవల రాక్షస సంహారం ఆధారంగా మార్చిలో ప్రారంభించే చిత్రానికి అనుభవజ్ఞుడైన యువకుడు శరత్‌ను డైరెక్టర్‌గా పరిచయం చేస్తున్నారు ఇందులో సుమన్ హీరో

రచయిత సత్యానంద్ దర్శకత్వం వహించే తొలి చిత్రం మే నుండి నవ నటీనటులతో మొదలవుతుంది

జూన్ నుంచి సుమన్‌తో మల్లాది వెంకటకృష్ణమూర్తి నవల మిస్టర్ వి కాక కృష్ణతో ఒక చిత్రం బాలకృష్ణతో ఒక చిత్రం ప్లాన్ చేసినట్టు మిద్దె రామారావు తెలిపారు


ఎ ఎన్ ఆర్ వెంకటేశ్ కాంబినేషన్‌లో చలసాని అశ్వనీదత్ చిత్రం

నాగేశ్వరరావుగారిది గంభీరమైన రిటైర్డ్ జడ్జి పాత్ర వెంకటేశ్ సరసన రజని నాయిక పరుచూరి సోదరులు స్క్రిప్టు తయారు చేస్తున్నారు అన్నారు వైజయంతి మూవీస్ అధినేత చలసాని అశ్వనీదత్ ఈయన నిర్మించే చిత్రంలో రావుగోపాలరావు
అల్లు రామలింగయ్య నూతన్‌ప్రసాద్ తదితరులు పాత్రధారులు చక్రవర్తి సంగీత దర్శకుడు రఘు ఛాయాగ్రాహకుడు

తాండ్ర పాపారాయుడు లో కృష్ణంరాజు



మల్లెమొగలు లో లక్ష్మీషా మిఠాయిచిట్టి



"కార్తీక పౌర్ణమి


డి శివప్రసాదరెడ్డి ఉత్తమాభిరుచి గల నిర్మాత ఈయన నిర్మించిన శ్రావణసంధ్య 30 కేంద్రాలలో పంద రోజులు జరుపుకుంటున్న సందర్భంగా ఏప్రిల 20న నెల్లూరులో శతదినోత్సవం భారీయెత్తు‌న జరుగుతుంది ఈయన జూన్‌లో ప్రారంభిం‌ కార్తీక పౌర్ణమి చిత్రంలో శోబన్‌బాబు హీరో మూడవ చిత్రంలో అక్కినేని నాగార్జున హీరో కోదండరామిరెడ్డి దర్శకుడు

శోబన్‌బాబుతో రాశీ మూవీస్ చిత్రాలు

బావా మరదళ్లు మహారాజు అనంతరం శోబన్‌బాబుతో మూడు చిత్రాలు ప్లాన్ చేసినటు రాశి మూవీస్ అధినేత ఎం నరసింహారావు తెలిపారు


విజయబాపినీడు దర్శకత్వంలో జూన్‌లో ప్రారంభమయ్యే చిత్రంలో శోబన్‌బాబు సరసన సుహాసిని నాయిక సత్యమూర్తి సంభాషణలు చక్రవర్తి సంగీతం వి సురేష్‌కుమార్ ఛాయ తెర వెనుక హంగులు

1987లో శోబన్ సరసన ముగ్గురు నాయికలుండే పేరంటాళ్లు చిత్రానికి ఎ కోదండరామిరెడ్డి దర్శకుడు అనంతరం తయారయ్యే సక్కనోడు చిత్రానికి విజయబాపినీడు దర్శకుడు



ఆదిదంపతులు లో నరేష్ జయసుధ అక్కినేని

ఎం నరసింహారావు సమర్పణలో నిర్వహణ సారథ్యంలో శాంతి చిత్ర అధినేతలు కోగంటి రత్తబాబు గుమ [illegible] నిర్మించే చిత్రానికి కె మురళీమోహనరావు దర్శకుడు సత్యమూర్తి సంభాషణల కర్త చక్రవర్తి సంగీత దర్శకుడు



"ఆరోజు మా బాబు పుట్టిన రోజు... వాడికి 63 మందికిపైగా స్నేహితులున్నారని అప్పటిదాకా నాకు తెలీదు."

స్కూల్లోని సగంమంది పిల్లలు మా బాబుకి శుభాకాంక్షలు చెప్పడానికి వచ్చేసారు పిల్లల సందడితో మంచి సరదాగా అన్పించింది అయితే వాళ్లందర్నీ సంతోషపెట్టడానికి మాకు కొద్ది ప్యాక్‌ల రస్న మాత్రం కావలసివచ్చింది రస్న రుచులు హాస్యాలు, నవ్వులు వెల్లివిరిసాయి అంతా రెండేసి మూడేసి గ్లాసుల పానీయం తాగారు

పౌడరు ద్రవ రూపాల్లోని



రెండు కాన్సంట్రేట్ల మేళవింపు దీని ప్రత్యేకత

అవును రుచికరమైన రస్నలోని గొప్పతనం అదే తక్కువ ఖర్చుతో ఎంతోమందికి పానీయం అందించవచ్చు — ఒక్కొక్క ప్యాక్‌తో 32 గ్లాసుల చవులూరించే పానీయం తయారవుతుంది మరి ! విడివిడిగా వచ్చే రెండు కాన్సంట్రేట్ల మేళనంతో తయారయ్యేది ఇదొక్కటే పౌడరు ద్రవ రూపాల్లోని రెండు కాన్సంట్రేట్ల మేళవింపు వల్ల అసలైన కమ్మని రుచి అలాగే నిలిచి మరింత పసందుగా ఉంటుంది పైగా ఎంచుకొనేందుకు 10 రకాల చక్కటి రుచులు !

రుచికరమైన రస్న పక్కనుంటే, హాస్యాలు, నవ్వులు వెల్లివిరుస్తాయి

సిఫారసు చేయబడిన గరిష్ట చిల్లర అమ్మకం ధర రూ 6/-





రస్న రుచిభరితం. కేవలం పౌడర్ కన్నా ఎంతో రసమయం.

Mudra A PI 2971 TEL

ఐశ్వచిత్ర జి. ఆర్. కె. రాజు కొత్త చిత్రం

"ఏప్రిల్ 10న పాటల రికార్డింగ్‌తో ప్రారంభోత్సవం. మే, జూన్ నెలల్లో షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు ఐశ్వచిత్ర ప్రొడక్షన్స్ అధినేత జి. ఆర్. కె. రాజు. ఈయన విజయవంతమైన "జై భేతాళ" 3-డి చిత్రం అనంతరం నిర్మించే కొత్త చిత్రంలో అర్జున్, భానుప్రియ నాయకా నాయికలు. చక్రవర్తి సంగీతం, నాగేశ్వరరావు నిర్వహణతో రవిరాజా పినిశెట్టి దర్శకుడు.

నరేష్‌తో వేజెళ్ళ దర్శకత్వంలో "శ్రీ తాతావతారం"

"ఓ తాతయ్య ఎంతో క్రమశిక్షణలో పెంచిన మనవడు అమాంతంగా ఓ అమ్మాయిని ప్రేమించడంతో తాతయ్య మహా అవస్థలో పడిపోతాడు. మనవడి దృష్టి మరల్చడానికి ఎంతగానో ప్రయత్నిస్తాడు. ఇలా ప్రారంభమయ్యే కథ ఆద్యంతం ప్రేక్షకులను హాయిగా నవ్విస్తుంది. మనవడుగా నరేష్, తాతగా కోట శ్రీనివాసరావు పోటీపడి నటించారు", అన్నారు వేజెళ్ళ సత్యనారాయణ. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో వెంకురెడ్డి, నవనాథ్ నిర్మించిన సాహిత్యా మూవీస్ వారిపై చిత్రంలో వేలు, రావికొండలరావు, డాక్టర్



పొట్ట తగ్గించటానికి ప్రయత్నించకండ- అభిమానుల్ని ఆకర్షించేది అదే, అన్నారు డాక్టర్‌గారు!

సినిమా

శివప్రసాద్, బ్రహ్మానందం, విద్యాసాగర్, సుబ్బరాయశర్మ, చంద్రిక, అన్నపూర్ణ, ఇతర పాత్రధారులు. ఆదివిష్ణు కథ, మాటలు రాశారు. కొపల్లె శివరాం, పార్వతీశం గీతాలను కన్నబాబు స్వరపరిచారు. హరనాథ్ ఛాయ, లక్ష్మినారాయణ ప్రొడక్షన్, టి. వి. సుబ్బారావు - కృష్ణారెడ్డి నిర్వహణ, శశిధర్ - ఎర్రయ్య సహకార దర్శకత్వం, మురళి రామయ్య కూర్పుతో పి. రామకృష్ణారెడ్డి నిర్మాణ సారథి.

ఎన్. రామలింగేశ్వరరావు చిత్రాలు

"అనాదిగా ఆడది" అనంతరం ఎన్. రామలింగేశ్వరరావు నిర్మించే "చుట్టాలబ్బాయ్, పరమశివుడు" చిత్రాలలో కృష్ణ హీరో. ఈయన సమర్పణలో ఏలూరులోని ప్రముఖ పంపిణీ సంస్థ 'అన్నపూర్ణ' అధినేత బి. బులిసుబ్బారావు నిర్మించే చిత్రంలో శోభన్ హీరో.


కృష్ణ, శ్రీదేవి జంటతో బాపయ్య దర్శకత్వంలో బి. వి. ఎస్. ఎస్. ప్రసాద్ చిత్రం "అన్నదమ్ముల బంధం"

"ఆగస్టు నుంచి షూటింగ్," అన్నారు బి. వి. ఎస్. ఎస్. ప్రసాద్. ఈయన "డ్రైవరు బాబు" అనంతం నిర్మించే కృష్ణ ఎంటర్ ప్రైసెస్ "అన్నదమ్ముల బంధం" చిత్రంలో కృష్ణ, శ్రీదేవి నాయకా నాయికలు. కె. బాపయ్య దర్శకుడు.



కె.యస్.రామారావు
సమర్పించు
ప్రమోద ఆర్ట్ ఫిలింస్
LAKSHMI PUBS
పుణ్యస్త్రీ
Bhaskar.L
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: రవిరాజా పినిశెట్టి నిర్మాత: కె.బెనర్జి
చక్రవర్తి· సాయినాథ్· కె.ఎస్.హరి కోటగిరి వెంకటేశ్వరరావు


భారత స్త్రీల మంగళ చిహ్నం
మాట్ ఫినిష్ తిలకం
EYETEX
EYETEX
అరవింద్ లాబరేటరీస్ మద్రాసు 600 033
Imageads-223



శోభన్‌బాబు నటించు
ముద్దు ఆర్ట్ మూవీస్
SREE LAKSHMI ADS
మిస్టర్ భరత్
రాజాచంద్ర
జయకృష్ణ
డి రాజగోపాల్ • ఇళయరాజా • గణేష్‌పాత్రో కె యస్ హరి • చలం • ఎమ్మెల్

నేను చూసే దూరదర్శన్ కార్యక్రమాలు



సుమలత

దూరదర్శన్ కార్యక్రమాలన్నిటిలోకి నన్నమితంగా ఆకర్షించేది ఆదివారం నాడు రాత్రి తొమ్మిది గంటలకు నేషనల్ నెట్‌వర్క్‌లో ప్రసారమయ్యే క్విజ్ టైమ్ ఒక్కోసారి నేను షూటింగ్‌ల వల్ల సకాలానికి ఇంటికి చేరుకోలేకపోతే- మా మమ్మీగాని మా సిస్టర్స్ గాని ఆ కార్యక్రమాన్ని నా కోసం టేప్ చేసి ఉంచుతారు ఆ తర్వాత తాపీగా వీడియోలో వేసుకుని చూసుకుని ఆనందిస్తూ ఉంటాను

క్విజ్ మాస్టర్ సిద్ధార్థ ఎంత చక్కని ప్రశ్నలు అడుగుతారు ఆయన పర్సనాలిటీయే కాక వాయిస్ కూడా ఎంతో రిచ్‌గా ఉంటుంది ఆయన ఎంత స్పీడ్‌గా మాట్లాడగలిగినా- ప్రతి అక్షరాన్ని స్పష్టంగా వినగలం

ఆ పోటీలో పాల్గొనే జట్లకు మార్కులు వేసే హోస్టెస్ కవితా అగర్వాలా మరీనూ చక్రాల్లాంటి కళ్ళు స్వచ్ఛమైన మందహాసం కోకిల కంఠం

ఎప్పుడైనా ఆ కార్యక్రమంలో పాల్గొని ఆ అమ్మాయి చేత షేక్‌హేండ్ పుచ్చుకుంటే ఎంత బాగుంటుంది- అనిపిస్తూ ఉంటుంది నాకు

కాని ఈ కోరిక తీరేదా (జి వి జి)

సినిమా

కోడి రామకృష్ణ దర్శకత్వంలో మురళీమోహన్ రాధిక


మార్చి 21 నుంచి 31 ఏప్రిల్ 15 నుంచి 30 ఈ రెండు షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తవుతుంది అన్నారు కోడి రామకృష్ణ ఈయన స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో జి శ్రీమన్నారాయణ టి జనార్ధనరావు నిర్మిస్తున్న జయవిజయ ప్రొడక్షన్స్ తొలి చిత్రంలో మురళీమోహన్ రాధిక పవిత్ర సత రాజశేఖర్ వీరభద్రరావు మాస్టర్ శ్రీహనుమ ప్రభృత నటవర్గం గణేశ్‌పాత్రో మాటలు జాలాది పాటలు కె వి మహదేవన్ సంగీతం కె ఎస్ హరి ఛాయ దిలీప్‌సింగ్ శిల్పం సాహుల్ సాహసాలు రాజేంద్ర సహ దర్శకత్వం ఆర్ ఎ దొరై ప్రొడక్షన్ కె అమరేశ్వరరావు సహకార దర్శకత్వం తాతా సురేష్ కూర్పు నిర్వహిస్తున్నారు

క్రాంతికుమార్ దర్శకత్వంలో మురళీమోహన్ భానుప్రియ

మే 20 నుంచి 31 జూన్ 11 నుంచి 30 వరకు రెండు షెడ్యూల్స్ ప్లాన్ చేశాం అన్నారు మురళీమోహన్ ఈయన కర్పూర దీపం అనంతరం సమర్పించే జయభేరి వారి 11వ చిత్రంలో ఈయన సరసన భానుప్రియ నాయిక మాగంటి వెంకటేశ్వరరావు నిర్మాత కిశోర్ నిర్మాణ సారథి క్రాంతికుమార్ దర్శకుడు □

కొత్త

ఆటోమేటిక్ కట్‌అవుట్ రిలే మోటార్ కాలిపోకుండా అతిగా వేడెక్కకుండా జాగ్రత్త వహిస్తుంది




JOHNSON® వేరిమిక్స్ / వేరిమిక్స్ మార్క్ II

-ధృడమైనవి,పటిష్టమైనవి పూర్తి భద్రత కల్గియున్నవి

ప్రత్యేక ప్రవేశ ఆకర్షణ!

ఉచితం

ప్రెషర్ పాన్



ప్రతీ JOHNSON® వేరిమిక్స్ / వేరిమిక్స్ మార్క్ II తో

ఈ ఆపర్ ఆంధ్ర ప్రదేశ్‌లో మాత్రమే, స్టాకులు ఉన్నంత వరకూ పరిమితం

జాన్సన్ వరిమిక్స్/వరిమిక్స్ మార్క్ II లకు ఆంధ్రప్రదేశ్‌లో పంపిణీదార్లు

మహావీర్ కంబైన్స్, 5-9-1115, కాంచనజంగకాం ప్లెక్స్, కింగ్‌కోఠిరోడ్ హైద్రాబాద్ 500 001 ఫోన్231198 / 235856

అభిమాన తారలపై అభిప్రాయం

నటన అన్న పదానికి అర్థం చెప్పగల నటులలో ఒకరిగా కమలహాసన్‌ను బావించవచ్చు అతని 'అబినయనం ఓ అపూర్వ రాగ సమ్మేళనం పౌర్ణమి నాడు ఎగసిపడే ఉత్తుంగ తరంగము రసమయ రంజిత రాగ సమన్విత రసస్విత మధుర వీణానాదం తీయని రాగమాలిక అందించే కోకిల గళం గుర్తొస్తాయి అతన్ని తలచుకొంటె

మరోచరిత్ర లో ఓ అమర ప్రేమికునిగా సాగర సంగమము లో నాట్యకళా తపస్విగా అతను చూపించిన హావబావాలు నటనకే సౌందర్యము ఒనగూర్చాయి అనిపించక మానదు.



"అమావాస్య చంద్రుడు"లో అంధుడయిన ప్రేమికునిగా అతని నటన అవధులు లేని అనంతసాగరం ఆకలిరాజ్యం ఇది కథకాదు వసంతకోకిల మొదలయిన చిత్రాలు అతని నటనా కౌశలానికి గీటురాళ్ళు

ఏకకాలములోనే విషాద వినోద బావాలను రెండింటిని అందించగల నైపుణ్యం అతని సొత్తు

ముద్దబంతి పువ్వులా ముగ్ధమందారములా అమాయకతను చిందించడములో కమల్‌కు సాటి మరెవరూ లేరు


తెలుగు తమిళ ప్రేక్షకులనే కాక తన నటన ప్రతిబతో వాంది చిత్రరంగములో కాలుమోపి కళకు బాషా బేదాలు లేవని నిరూపించారు

స్వాతిముత్యములలా అరుదుగా కాక తరుచుగా తెలుగు ప్రేక్షకులను రసరంజితులను చేయవలసినదిగా అతని ప్రియాబిమానిగా నా మనవి

–బి పద్మజ, సాయినగర్, అనంతపురం

★ ★ ★

నాకు రాదిక అంటె చాలా అబిమానం రాధాకల్యాణం చూశాక నేను ఆమె అభిమాని



నయ్యాను అల్లరి పిల్లగా బాగా నటించగలదని రాదిక రెండోసారి మూడు ముళ్ళు లో బుజువు 'చేసుకుంది అబిమానిగా నేను కొన్ని సూచనలు ఇవ్వాలని అబిలషిస్తున్నాను

ఇంతవరకూ సంపాదించుకున్న ప్రజాబిమానము కోల్పోయేలా చేసే పాత్రలను ఎంపిక చేసికొకూడదు చిన్న పాత్ర అయినా చిత్ర కథకు కేంద్ర బిందువు తానే అన్పించే పాత్రలను ఎన్నుకోవాలి ఒకే రకమైన పాత్రలు కాక వివిన్న పాత్రల్లో కనిపించాలి ట్రాజడి ఉండే పాత్రలైతే బాగుంటాయి

అనుబంధం (ప్రేమపిచ్చోళ్ళు) –లాంటి పాత్రల్లో నటించవద్దు ఇది పెళ్ళంటారా? యమకింకరుడు మూడుముళ్ళులోని క్యారెక్టర్స్ చాలా నచ్చాయి నాకు ముఖ్యంగా నన్నాకట్టుకునేది రాధిక – అమాయకమైన, గచ్చు మీద గవ్వల శబ్దం లాంటి, ఆమె నవ్వు.

–సంధ్యా బొంతల, జిప్సన్‌కాలనీ, కర్నూలు

★ ★ ★

నటుడిగా కాకుండా మహా మేధావిగా, విజ్ఞానగనిగా తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని ప్రజా హృదయాలలో సంపాదించుకున్న నా అభిమాననటుడు డా. అక్కినేని నాగేశ్వరరావు. ఈయనకు నటుడిగా కన్న ఒక మహోన్నత వ్యక్తిగా నాకు గురువు. మార్గదర్శకుడు.

ఒక మనిషి ఎలా బ్రతకాలీ అనేది ఆయన దగ్గరే నేర్చుకోవాలి. చిత్రపరిశ్రమకు ఆయన కన్నా ముందు ఎందరో వచ్చారు.ఇంకా ఎంతో మంది వస్తున్నారు.



అయితే వీరందరూ చేయలేనిది ఆయనొక్కడే చేసింది చేయగల్గింది ఏమిటంటే చిత్రపరిశ్రమను యావత్తూ గౌరవించి తద్వారా తనను తాను గౌరవించుకున్నాడు ఎంతోమంది విద్యార్థులకు సేవచేయ సంకల్పించి ఇంచుమించు అన్ని విశ్వవిద్యాలయాలకు విరాళాలిచ్చి గుడివాడలో చిరకాలమూ తన పేరుండిపోయేలా ఒక కళాశాల కట్టించి చిత్రపరిశ్రమను తనతో పాటు మరో మెట్టు పైకెక్కించాడు నాలాగే నా ప్రజలు తిండి గుడ్డ అనుబవించాలి అనుకుని అన్నపూర్ణా పల్వరైజింగ్ మిల్లు లాటి అనేక పరిశ్రమలను స్థాపించి నిరుద్యోగుల్ని ఉద్యోగుల్ని చేసి వారి బవిష్యత్తుకు బాటలు వేసి మరోసారి తన పేరు చిత్రజగత్తులో మారుమ్రోగేలా చేసిన గొప్ప పారిశ్రామికవేత్త

సాంస్కృతిక రాయబారిగా అమెరికా ఆహ్వానం మీద పంపబడ్డ ఏకైక తెలుగు సినీనటుడు పద్మశ్రీ నాగేశ్వరరావు అంతేకాక బొంబాయి విశ్వవిద్యాలయంలో ఈయన జీవిత చరిత్ర మనిషిలో మనిషి ఉంచడమనేది తెలుగు ప్రజలందరూ గర్వించదగ్గ గొప్ప విషయం

–ఆర్ సరస్వతి, తాడిచెట్లపాలెం, విశాఖపట్నం

★ ★ ★

నాకు చిరంజీవి పై అబిమానం పెరగడానికి అతని నాట్య బరితమైన నటనే కారణము ఉదాహరణకు నాకు అత్యధికముగా నచ్చిన ఖైదీ చిత్రములోని



రగులు తోంది మొగలి పొద లో ఒక నాట్య బరితుడైన మన్మదుడిని మనం చూడగలుగుతాము ఆవిదముగా నాట్యం చేయడానికి ఒక్క చిరంజీవికే సాధ్యమనే నా అబిప్రాయంలో నాకు చిరంజీవి గారి నాట్యమంటే ఎంత ఇష్టమో అర్థం అవుతుంది

చిరంజీవిగారి అబిమానిగా అతనికి నేనిచ్చే నిర్మాణాత్మకమైన సూచనలు ఏమిటంటే ఒకే తరహ పాత్రలు పోషించవద్దని పాటలలో స్టెప్స్ చాలా స్పీడ్‌గా ఉన్నాయని

–కట్టా పద్మావతి, చీరాల.

★ ★ ★

నా అబిమాన నటి సుహాసిని ఆమె తన మొదటి చిత్రంతోనే నా హృదయంలో చోటు చేసుకుంది మంచు పల్లకిలో మంచి హృదయంతో స్వాతిగా మనసుకు వయస్సుతో నిమిత్తం లేదని తెల్పి లేడి డాక్టర్‌గా ఆడదానికి కావలసిన తెగువనూ చొరవనూ చూపించి స్రవంతిగా ఎంతో అమాయకంగా ఉండి మార్పులు మనిషికేగానీ మనసుకు గాదు అని కిరాతకుడు ద్వారా నా అనే వాళ్ళు లేని అనాదలకు మంచి స్వఛ్ఛతను ప్రసాదించి ముద్దుల మనవరాలుగా మృత్యువును ఆశించేటప్పుడు కూడా సంతృప్తిగా సంతోషంగా



దానిని ఆహ్వానించాలని తెలిపిన నటి సుహాసిని తెలుగు చిత్రసీమలోకానికి అడుగుపెట్టడమే మన అదృష్టం –నాగపావని కె, నరసరావుపేట

ఈ మధ్యన వచ్చిన మయూరి చిత్రంలోని హీరోయిన్ సుధ నా అభిమాన నటి ప్రమాదవశాత్తు కాలు కోల్పోయిన యీమె నిరాశ చెందక కృత్రిమ కాలుతో పట్టుదలగా నాట్యంలో గొప్ప ప్రావీణ్యతను అమోఘమైన నటన మయూరి లో ప్రదర్శించింది ఇప్పటి వరకూ యాక్టర్సు అన్ని అవయవాలు వుండి ఎలురకాలయిన అంగవికలుర పాత్రల్లో నటించారు కాలు స్వతహాగా లేకపోయి






కూడానూ, కృత్రిమ కాలుతో తెరపై నటించి మన్ననలందుకున్నది వచ్చిన అవకాశాలు జారవిడుచుకొనక ఇకముందు కూడా మంచి సినిమాల్ని ఎంచుకుని యీమె నటిస్తే బాగుంటుంది కుమారి సుధ ఇకపై కూడా హీరోయిన్‌గా మంచి పేరు తెచ్చుకోవాలని ఆశిస్తున్నాను

—గంగరాజు సుబ్బలక్ష్మి,
నాగార్జునసాగర్ కెనాల్స్ కాలనీ,
ఒంగోలు

* * *

బాలకృష్ణ అభిమానిని అతను నటించిన కథానాయకుడు మంగమ్మ గారి మనవడు జననీ జన్మభూమి చిత్రాలు అతని నటనకు గుర్తింపు ఇచ్చాయి

ఇలాంటి చిత్రాలనే గాకుండా తండ్రిలా జానపద పౌరాణిక చారిత్రాత్మక కథా చిత్రాలలో కూడా నటిస్తే బావుంటుందని నా అభిప్రాయం

ఇప్పటి యువ నటులెవరూ నటించని విదంగా క్రొత్త క్రొత్త కథా సంవిధానాన్ని ఎంచుకోవాలి జేమ్సుబాండ్ ఫస్ట్‌బ్లడ్ ఇంగ్లీషు చిత్రాల లాంటి తెలుగు చిత్రాలలో నటించి తెలుగు చిత్ర రంగాన్ని హాలీవుడ్ లా తయారు చేయడానికి కృషి చేయాలి అందుకు నిర్మాతల సహకారం దర్శకుల సహకారం వుంటే మరి సులభసాధ్యం

—ఏకాంబర్, టిక్కలి

* * *

నా అభిమాన తార సుహాసిని సుహాసిని చిత్రాలలో ఆణిముత్యం స్వాతి ఈ చిత్రం ద్వారా సుహాసిని గారు ప్రేక్షకుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారు స్వాతి పాత్రలో ఆమె చాల అపూర్వంగా నటించారు

చిలిపి పాత్రలు నటించాలన్నా సవతి పోరు చిత్రాలలో నటించాలన్నా ఆమెకు ఆమే సాటి.

అనుమానపు భార్యగా నటించే చిత్రాలలో ఆమె




బాగా నటిస్తారు.


సుహాసినిగారు కథాపరంగా బాగుగానే నటిస్తారు. కాని నృత్యం విషయం ఆమె ఇంకా శ్రద్ధ కనబరిస్తే ప్రేక్షకులను ఆకట్టుకోగలుగుతారు.

చిలిపి, అసూయ వంటి పాత్రలే కాకుండా వెరైటి పాత్రలు అంటే ధైర్యసాహసాలతో కూడిన పాత్రలలో నటిస్తే ప్రేక్షకులలో మంచి పేరును సంపాదించుకోగలుగుతారు.

—ఎస్. వి. సులోచన, దొండపూడి

* * *

నా అభిమాన నటుడు మోహన్‌బాబు, అజానుబాహుడు ఆరడుగుల పొడగరి. కంచు ఢక్కా లాంటి కంఠస్వరంతో విలన్ పాత్రల్లో మోహన్‌బాబు విజయభేరిని చిత్రరంగంలో మ్రోగించాడు. అతను విలన్ పాత్ర నటిస్తూ ఉంటే సాధారణ హీరోలెవరూ అతని ముందు కనిపించే వారు కారు. అలాగే హాస్య




పాత్రల్లో కూడా ప్రేక్షకుల్ని కడుపుబ్బ నవ్వించేవాడు. నా అభిమాన నటుడైన మోహన్‌బాబు మునుపటిలా విలన్ పాత్రలనే కాక శ్రామికులకు, కార్మికులకు అండగా నిలిచే ఏ ఉత్తేజకర పాత్రలనైన నటించి మా కోరిక తీర్చగలరని ఆశిస్తున్నాను.

—ఎన్. రమణాజీ, దిమిలి

* * *

భానుప్రియ అంటే నాకు చాలా ఇష్టం. వయసుతో చిన్నగా వుండి, అంత చిన్నవయసులో అంత చక్కటి హావభావ ప్రదర్శనలో గాఆమెకు ఎవరు





సాటిరారని అమెరికా అల్లుడు సినిమా చూచిన ప్రతి ఒక్కరికి తెలుస్తుంది దుఃఖ సన్నివేశాలలోను హాస్య సన్నివేశాలలోను ఆమెకు ఆమే సాటి ఆమె అటు నిర్మాతలకు దర్శకులకు రిస్క్ లేకుండా ప్రేక్షక హృదయాలను చూరగొన్నారు బానుప్రియగారు ఎప్పుడు ఏ పాత్రలో నటించినా నిండుగా

నటించాలని నా సలహా బానుప్రియపొందిలో ప్రేమ సన్నివేశంలో నటించినపుడు చూడలని వుంది ఆలాపన చిత్రంలోని సితారలాంటి పాత్ర వుందనుకుంటున్నారు అందులో మేకప్ కూడా తానే స్వయంగా వేసుకొనే బానుప్రియ చాలా ఎదిగిపోయింది

—ఎస్. రజియా సుల్తానా,
సుండిపెంట, శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ

* * *

నేడు సినీ పరిశ్రమలో వెలుగొందు నటులలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఏర్పరచుకొన్న వారు శ్రీ శోభన్‌బాబు అని చెప్పవచ్చు శ్రీ శోభన్ నటించిన




చిత్రాలు భారీ పబ్లిసిటీ గాని, స్టంట్స్ గాని లేకుండగనే అత్యద్భుతంగా విజయాన్ని సాధిస్తాయి. వ్యక్తిగతంగాను, పరిశ్రమకు సంబంధించిన విషయంలోను మంచి మనిషి అనిపించుకున్న మహానటుడు శ్రీ శోభన్. అంతేగాకుండా పత్రికలలో తాను ఇచ్చే స్టేట్‌మెంట్‌లకు కట్టుబడి ఉండే ఉన్నత వ్యక్తి. ఇక నటన, పాత్రల విషయాని కొస్తే తన పాత్రకు న్యాయాన్ని చేకూర్చడంలో ఎంతో శ్రద్ధ కనబరుస్తారు. కుటుంబ కథా చిత్రాలలోనే కాక వెరైటి పాత్రలు కూడా వేస్తే బాగుంటుందని నా అభిప్రాయము. శ్రీ శోభన్ సమర్పణలో కళాత్మక చిత్రాలు రావాలని నా ఆకాంక్ష.

—వై. సన్యాసి రావు, రాజాం

మనవి

అభిమాన తారలపై అభిప్రాయం శీర్షికకు రాసేవారు తమ రచనలని పావురావు సైజు పేజీకు (500 అక్షరాలు) మించకుండా కాగితానికి ఒకవైపె సిరాతో లేదా బాల్‌పెన్‌తో రాసి పంపాలి రచనలతోపాటు తమ పాస్‌పోర్ట్ సైజు ఫోటో జతపరచి పంపాలి ప్రచురణకు స్వీకరించని వాటని తిప్పి పంపకోరేవారు తమ రచనలతో పాటు తగినన్ని స్టాంపులు అంటించిన స్వంత చిరునామాకల కవరు జతపరిచి పంపాలి వాటిపై ఎటువంటి ఉత్తరం ప్రత్యుత్తరాలకు అవకాశం లేదు ఈ శీర్షికకు రాసె పాఠకులు తమ రచనలని ఫొటోలని పంపావలసిన ఆంధ్రసచిత్ర వారపత్రిక గాంధీనగరం విజయవాడ- 520003 అన్న చిరునామాకు పంపుతూ కవరుమీద అభిమాన తారలు అభిప్రాయం శీర్షికకు అని స్పష్టంగా రాయాలి

—సంపాదకుడు

సాక్షి

శర్వరమణ్యప్రసాద్

(గత సంచిక తరువాయి)

ప్రకాష్ రెండు నిమిషాలేం మాట్లాడలేదు తర్వాత తలెత్తి విజయ్ వంక చూసాడు

థాంక్స్ మిస్టర్ విజయ్ రేపు కోర్టులో నన్ను నేను డిఫెండ్ చేసుకునేందుకు వీలుగా కొన్ని వివరాలు ముందుగానే అందించారు అన్నాడు

విజయ్ నవ్వాడు

మిస్టర్ ప్రకాష్! మీరు చాల తెలివైన లాయరని నాకు తెలుసు ఎన్నో కేసుల్లో దోషుల్ని నిర్దోషులుగా నిర్దోషుల్ని దోషులుగా కూడ ఋజువు చెయ్యగలిగారని కూడ తెలుసు అందుకే నేను ముందుగానే జాగ్రత్తపడ్డాను అంటూ తన ముందున్న ట్రిబుల్ ఫైవ్ ప్యాకెట్టొకటి ప్రకాష్‌కి కనబడేలా రెండు ప్రక్కలా తిప్పి చూపించాడు దీన్ని చూడండి పైకి సిగరెట్ పెట్టిలా కనిపిస్తున్నాది కదూ యిది కాని వాస్తవానికిదొక అత్యంత శక్తివంతమైన టేప్‌రికార్డర్! కస్టమ్స్ ద్వారా కొన్నాడు దీన్ని మన కల్యాణ్ మన మాటలన్నీ రికార్డ్ చేసిందిది

ప్రకాష్ చేతిలో చటుక్కున రివాల్వర్ ప్రత్యక్షమైంది

గివ్ మి దట్ టేప్ రికార్డర్ అన్నాడా రివాల్వర్ విజయ్ ఛాతీకి గురిపెట్టి

విజయ్ ఏమాత్రం తొణకలేదు

లాభంలేదు మిస్టర్ ప్రకాష్ నువ్వు నన్ను చంపినా కూడ ఈ రికార్డర్ నీకు లభించదు దానిక్కారణం నీకు చుట్టూ పోలీసుల నిఘా వుంది అన్నాడు నిదానంగా

ప్రకాష్ తన కనుకొనల్లోంచి కిటికీ వంక చూశాడు విజయ్ అన్నది నిజం! కిటికీ వద్ద ఎస్ ఐ రివాల్వర్ గురిపెట్టి నించున్నాడు ఇంక లాభం లేదని నిశ్చయించుకున్నాడు ప్రకాష్ ఉన్నట్టుండి అతని ముఖం విషాదంగా మారిపోయింది

మిస్టర్ విజయ్ చివరికి నువ్వే గెలిచావు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా హత్య దాగదని రుజువు చేసిన నీ మేధాశక్తిని అభినందిస్తున్నాను నేనే హంతకుణ్ణన్న సంగతి మీకెలానూ తెలిసిపోయింది ఎందుకు చేసానో కూడ చెప్పి మీ అందరి దగ్గరా శాశ్వతంగా శెలవు తీసుకుంటాను

అంటూ నీళ్ళు నిండిన కళ్ళతో మైత్రేయి వంక చూసాడు అనాడు పెళ్ళిలో మైత్రేయిని చూసినప్పుడే నేనామె సౌందర్యానికి బందీనైపోయాను ఆమె అందం గుర్తుకొచ్చినప్పుడల్లా రాత్రిళ్ళు నిద్రపట్టేది కాదు నాకు మైత్రేయిని భార్యగా పొందగలిగిన కల్యాణ్ అదృష్టానికి ఈర్ష్య కలిగేది నాలో సమయం చూసి ఆమెపట్ల నా ప్రేమని వ్యక్తం చేద్దామనుకునేవాణ్ణి నేనూహించని అవకాశం నాకెదురయింది మైత్రేయి వర్ణచిత్రం గియ్యవలసిందిగా నన్ను కోరాడు కల్యాణ్ ఆమె మనసుగెలుచుకోడానికి అదొక మంచి అవకాశం అనిపించింది నాకు చిత్రం గీసే ముందు ఏఏ రంగులు కాంబినేషన్ బావుంటుందో చూద్దామని ఆమె కలర్ ఫొటో ఏదైనా వుంటే యిమ్మని అడిగాను మైత్రేయి తన గదిలోకి వెళ్ళి ఒక డైరీ తీసుకొచ్చి అందులోంచి ఓ ఫొటో తీసి నా కందించింది ఫొటో చూస్తూ రంగుల గురించి మననం చేసుకోసాగాన్నేను నేను ఫొటో చూస్తుండగా కాఫీ తేడానికని వెళ్ళింది మైత్రేయి ఆ సమయంలో ఆమె వదలి వెళ్ళిన డైరీమీద పడింది నా దృష్టి అందులో ఎం రాసి వుందో చూడాలనిపించింది నెమ్మదిగా పేజీలు తిరగేశాను ఆశ్చర్యంతో నాకు మతిపోయింది! త్వరలో కల్యాణ్ మైత్రేయిని విడిచిపెట్టేస్తాడనీ డాక్టర్ ఆనంద్‌తో ఆమె వివాహం జరిపిస్తాడనీ తెలిసి నా హృదయం భగ్గుమంది నాక్కాకుండా ఆనంద్‌కి ఆమె దక్కుతున్నందుకు ఆనంద్ పట్ల ద్వేషంతో నిండిపోయింది నా మనసు అతన్ని అంతమొందించడానికి ఆ రోజు నుంచే పథకాలు వెయ్యసాగాను చివరికి నిన్న దొరికిందా అవకాశం ఆనంద్‌ని పరలోకానికి పంపడంతో బాటు కల్యాణ్‌ని జైలుకి కూడ పంపితే నేను మైత్రేయిని సులభంగా దక్కించుకోగలననుకున్నాను కాని యిప్పుడు నా కళ్ళు తెరుచుకున్నాయి నేనెంత ద్రోహినో నా కర్మమయింది నేను తలపెట్టిన ద్రోహానికి క్షమించమని కల్యాణ్‌ని వేడుకుంటున్నాను నా వంటి మిత్రద్రోహి ఈ లోకంలో వుండకూడదు అందుకే మీ అందరి వద్దా సెలవు తీసుకుంటున్నాను గుడ్‌బై అంటూ అప్పటివరకూ విజయ్ వైపు గురిపెట్టి వుంచిన రివాల్వర్‌ని అకస్మాత్తుగా తన కణత మీదకి గురిపెట్టి ట్రిగ్గర్ నొక్కాడు ఒక్క ఉదుటన అతన్ని వెళ్ళి పట్టుకున్నాడు విజయ్

కాని అప్పటికే ఆలస్యమైంది రక్తసిక్తమైన మొహంతో పక్కని ఒరిగిపోతున్న ప్రకాష్‌ని చూసి కేకపెట్టి భయంతో మొహం తిరిగి పడిపోసాగింది మైత్రేయి ఆమె పడిపోకుండా ఆదుకున్నాడు కల్యాణ్

బిల బిలమంటూ పోలీసులందరూ యింట్లోకొచ్చారు

* * * * *

మరో రెండు గంటల తర్వాత జరపవలసిన తతంగమంతా జరిపి ప్రకాష్ శవాన్ని అంబులెన్స్‌లోకి ఎక్కించి నిష్క్రమించారు పోలీసులు ఒకే రోజు రెండు శవాలు లేవడంతో యింక ఆ యింట్లో వుండే ధైర్యం లేకపోయింది మిగిలినవాళ్ళకి ఇంటికి తాళం వేసి మిగిలిన నలుగురూ కూడ పట్నం వైపు బయల్దేరారు

* * * * *

మర్నాడు సాయంత్రానికల్లా ఆనంద్ అంత్యక్రియలు జరిగిపోయాయి రాత్రి ఏడు గంటల ప్రాంతంలో తాము బస చేసిన హోటల్లోకి చేరుకున్నారు నలుగురూ స్నానాలు ముగించి రూఫ్ గార్డెన్‌లో కూర్చున్నాక నాలుగు కూల్ డ్రింక్స్ ఆర్డరిచ్చాడు కల్యాణ్ ఆ డ్రింక్స్ సిప్ చేస్తూ చాలసేపు మౌనంగా కూర్చుండిపోయారు నలుగురూ చివరికి ఆ మౌనాన్ని భగ్నంచేస్తూ కల్యాణే మాట్లాడేడు

నీకు చాల ఋణపడి వున్నాను విజయ్ నువ్వుకాని వచ్చి వుండకపోతే నేనీపాటికి హంతకుడిగా కటకటాల వెనక వుండేవాణ్ణి అన్నాడు గాఢంగా నిట్టూరుస్తూ

భలేవాడివే చాల పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నావ్ ఇందులో నువ్వు నాకు ఋణపడాల్సిందేమీ లేదు నేరస్థుల్ని పట్టుకోడం నిర్దోషుల్ని రక్షించడం మా విధి నిర్వహణలో ఒక భాగం అన్నాడు విజయ్

జరిగినకథ–4 అర్జంటుగా ఏదో మాట్లాడాలని రాసిన కల్యాణ్ ఆ విషయం ఏం చర్చించక పోవడం విచిత్రంగా ఉంటుంది విజయ్‌కి మర్నాడు ప్రొద్దున నిద్ర లేచేటప్పటికి డాక్టర్ ఆనంద్ దుర్మరణం పాలయి ఉంటాడు ఆనంద్ పని చేసే హాస్పిటల్‌కి లోకల్ పోలీస్‌స్టేషన్‌కి ఈ విషయం ఫోన్ చేసి చెప్పమని కల్యాణ్‌తో చెప్తాడు విజయ్ పోలీసు లొచ్చేలోపల తన ఇన్వెస్టిగేషన్ మొదలు పెడతాడు మైత్రేయి తనకి కల్యాణ్‌కి మేరేజ్ ఏ పరిస్థితులలో జరిగిందో చెప్పింది డా ఆనంద్ మైత్రేయి ప్రేమించుకున్నారని తెలుసుకున్న కల్యాణ్ వారిద్దరికి పెళ్ళి జరిపిస్తానని చెప్పినట్లు విజయ్‌కు చెపుతుంది మైత్రేయి తరువాత విజయ్ ప్రకాష్‌ని, శామ్యూల్‌ని కూడా ప్రశ్నలు వేయసాగాడు ఇంతలో పోలీసులు హాస్పిటల్ స్టాఫూ వచ్చారు వాళ్ళు తమ పని పూర్తి చేసుకొని వెళ్ళారు ఈ హత్య ప్రకాషే చేసాడని ఆరోపించడమే గాక అందుకు తగిన సాక్ష్యాదారాలతో సహా నిరూపి[illegible]

కాని యింకెవరైనాఅక్కడ వుంటే దొరికిన ఆధారాల్నిబట్టి నన్నే అనుమానించేవారు ప్రకాష్ ఒప్పుకోబట్టి సరిపోయింది కానీ లేకపోతే యిప్పటికీ ఆ అధారాల్నిబట్టి అతనే హంతకుడని చెప్పడం కష్టం నువ్వెలా వూహించావో నా కర్ధం కావడంలేదు అన్నాడు కల్యాణ్

విజయ్ నవ్వేడు

వెరీ సింపుల్ ఆనంద్‌ని ఎవరు హత్య చేసారో వాళ్ళు ఖచ్చితంగా కొద్దిగానైనా వర్షంలో తడిసి వుంటారు ఉదయం పోలీసుల్తో కలిసి మీ ముగ్గురి బెడ్ రూమ్సూ చెక్ చేసాన్నేను నువ్వూ, శామ్యూల్ యిద్దరూ తలకింద పెట్టుకున్న దిళ్ళు పొడిగా వున్నాయ్ శామ్యూల్ డాబా మీదకి వెళ్ళినా అతను గుమ్మం దగ్గరే నించున్నాడు కాబట్టి వర్షంలో తడిసే అవకాశంలేదు ఎందుకంటే గుమ్మంపైన మూడడుగుల సన్‌షేడ్ వుంది ప్రకాష్ తలదిండు మాత్రం కొద్దిగా చెమ్మగిల్లింది అంతేకాదు ఉదయం తలుపు తెరిచినప్పుడు అతను వేసుకున్న నైట్ డ్రస్‌ని పరిశీలించాను నేను అది ఆరబెట్టి వేసుకున్నట్టనిపించింది నాకు

ప్రశంసాపూర్వకంగా విజయ్ వంక చూసాడు కల్యాణ్ అతని మనసుని మరో రెండు ప్రశ్నలు కూడ వేదించసాగాయి కాని వాటి విషయమై అతను విజయ్‌ని అడగదలుచుకోలేదు అందులో మొదటిది ప్రకాష్ మైత్రేయిని ప్రేమిస్తున్నట్లు విజయ్‌కి ఎలా తెలిసింది? రెండు ప్రకాష్ హత్య చేస్తుండగా చూసిన శామ్యూల్ ఆ విషయం దాచిపెట్టడానికి ఎందుకు ప్రయత్నించాడు? నిజానికి శామ్యూల్‌కి ప్రకాష్ కంటే ఎక్కువ పరిచయం తనతో వుంది అయినా ఈ విషయం తన దగ్గర దాచడానికి ప్రయత్నించాడు ఎందుకు? కారణమేదయినా శామ్యూల్ వంటి వ్యక్తులను యికముందు నమ్మకూడదు అని నిర్ణయించుకున్నాడు కల్యాణ్

మిస్టర్ విజయ్ ఇన్నాళ్ళూ నా స్నేహితులందరూ ఆదర్శవంతులూ నమ్మకస్తులూ అనుకునేవాణ్ణి కాని హంతకులూ హత్యా రహస్యాల్ని దాచడానికి ప్రయత్నించేవారూ అని మాత్రం అనుకోలేదు నాకున్న భ్రమలన్నీ తొలగిపోయాయి ఈ రోజునించి నాకు ప్రాణమిత్రుడంటూ ఎవరైనా వుంటే అది నువ్వే నిన్ను తప్ప మరెవ్వరినీ దగ్గరికి రానివ్వను అన్నాడు ఉద్వేగంగా

శామ్యూల్ ఉలిక్కిపడ్డాడు కల్యాణ్ ఉద్దేశమేమిటో అతనికి అర్ధమయింది

క్షమించండి మీ ఉద్దేశమేమిటో నాకర్ధమయింది కాని కొన్ని పరిస్థితుల ప్రభావం వల్ల నేను బలహీనుణ్ణయాను మీకు ద్రోహం చేద్దామనే ఉద్దేశం నాకు లేదు అన్నాడు భయం భయంగా

అసహనంగా తల విదిల్చాడు కల్యాణ్

మిస్టర్ శామ్యూల్ మీరెన్ని సంజాయిషీలిచ్చినా వినే పరిస్థితిలో లేను నేనిప్పుడు దిసీజ్ అవర్ లాస్ట్ మీటింగ్ ఇక మీదట టేబిల్ దగ్గర మనమిద్దరం కలవకూడదని కోరుకుంటున్నాను అన్నాడు నిష్కర్షగా

అవమానంతో శామ్యూల్ తల వాలిపోయింది

మీరలా అంటారని నాకు తెలుసు మిమ్మల్ని క్షమించమని అడిగే అర్హత కూడ నాకు పోయిందని తెలుసు నేను చేసిన నేరం సంజాయిషీలతో కడిగేసుకున్నంత మాత్రాన పోయేది కాదని కూడ తెలుసు కాని నేను చెప్పబోయే నాలుగు మాటలూ నా గుండె బరువు దించుకుందికి మాత్రమే చెబుతున్నాను అంటూ ఎవరైనా ఏమైనా అంటారేమోనని సంశయంగా కొంతసేపాగాడు ఎవర్నించీ ఎటువంటి రెస్పాన్స్ రాకపోయేసరికి తిరిగి తన ధోరణిలో కొనసాగించాడు


నాకు అయిదుగురాడ పిల్లలు ప్రకాష్‌తో పరిచయం కాకముందు నాకు ఎటువంటి వ్యసనాలూ వుండేవికావు అతనితో పరిచయమయ్యాక అన్ని వ్యసనాలకి బానిసనైపోయాను మొదట్లో పార్టీలకయ్యే ఖర్చంతా ప్రకాషే భరించేవాడు అయితే అతనెందుకలా భరించేవాడో యిప్పుడర్ధమయింది నన్ను తరచూ పార్టీలకి ఆహ్వానించడం ద్వారా నన్ను ఆబ్లిగేషన్‌లో పెట్టాడతను ఆ ఆబ్లిగేషన్ వల్లే ఎవరికి అనుమతించనంత మొత్తంలో అతనికి ఓవర్‌డ్రాఫ్ట్ యిచ్చేను అదే కాక కొన్ని పెర్సనల్ లోన్సూ కొన్ని బిజినెస్ లోన్సూ కూడ శాంక్షన్ చేసాను అన్నీ కలిపి లక్షరూపాయలపైనే వున్నాయ్ ప్రకాష్ చెబుతుండే చలాకీ మాటలు విని అతనేదో పెద సమరవంతుడైన బిజినెస్‌మేన్ కాబోలని అన్ని లోన్సూ శాంక్షన్ చేసాన్నేను కాని కాలం గడుస్తున్నకొద్దీ అతనెలాంటివాడో అర్ధమవసాగింది సంవత్సరాలు గడుస్తున్నా ప్రకాష్ ఆ లోన్స్ తీర్చే ప్రయత్నం చేయలేదు నాకు ఆడిటర్స్ నుంచీ పై అధికారుల నించి తాఖీదులు రాసాగాయి నామీద పై అధికారులకి కంప్లైంట్స్ కూడ వెళ్ళసాగాయి చివరికి ఉద్యోగం వూడే పరిస్థితి కూడ వచ్చింది ఏం చెయ్యాలో తోచక ప్రకాష్ కాళ్ళు పట్టుకుని బ్రతిమిలాడాను .. ఎలాగైనా ఆ రుణాలన్నీ తీర్చెయ్యమని తనుకూడ ఆ విషయమే సీరియస్‌గా ఆలోచిస్తున్నానన్నాడు ప్రకాష్ అలాంటి పరిస్థితుల్లో మీరు మైత్రేయి చిత్రం గియ్యమనడం అతని కొక వరంలా కలిసొచ్చింది మైత్రేయి చిత్రం పూర్తిచేసి దానికి ప్రతిఫలంగా మీ వద్ద నుండి దండిగా సొమ్ము తీసుకుని బాకీలన్నీ తీర్చేస్తానన్నాడతను ఆ ఆశతో నే మీరిచ్చిన పార్టీకి హాజరయ్యాను కాని అనుకోని విధంగా కథ మలుపు తిరిగింది డాక్టర్‌ని హత్య చేశాడు ప్రకాష్ నేనది చూసాను దడ దడలాడే గుండెలతో రూంకొచ్చి మంచం మీద వాలిపోయాను ప్రకాష్ చేసిన హత్య గురించి అప్పుడే మిమ్మల్నందర్నీ లేపి చెప్పేద్దామనుకున్నాను కాని మళ్ళీ ఆలోచించుకున్నాను అలా చేస్తే దాని పర్యవసానమేమిటి? ప్రకాష్ జైలుకెళ్తాడు అతను తీర్చవలసిన బాకీలు అలానే వుండిపోతాయి

ఆ తర్వాత మీరు కూడ జైలుకెళ్తారు అంతేనా? శామ్యూల్ మాటలకి అడ్డొస్తూ సూటిగా ప్రశ్నించాడు కల్యాణ్

ఇబ్బందిగా అవునన్నట్లు తలూపాడు శామ్యూల్ కల్యాణ్ మొహం జేవురించింది

మిస్టర్ శామ్యూల్ ఒక నేరం కప్పిపుచ్చుకుందికి మరో నేరం చేసారు మీరు చట్టరీత్యా హత్య చేయడం అతి పెద్ద నేరం అటువంటి నేరం జరుగుతూండగా సాక్షిగా నిలచిన మీరు చట్టంతో సహకరించాల్సింది పోయి ఆ





సాక్షి

నేరాన్ని మరుగుపరచటానికి ప్రయత్నించారు మీరు చేసింది కూడ చట్టరీత్యా నేరమని మీకు తెలీదు కాబోలు విజయ్ జోక్యం చేసుకోబట్టి సరిపోయింది కాని లేకపోతే మీరు కూడ ఈపాటికి కటకటాల వెనక్కి వెళ్ళి వుండేవారు తెలుసా? అన్నాడు తీవ్రంగా

శామ్యూల్ వంచిన తల ఎత్తలేదు

ఓ కే జరిగిపోయిందేదో జరిగిపోయింది మీ ప్రాబ్లమ్ సాల్వ్ చెయ్యడానికి నేనేదైనా మార్గాంతరం ఆలోచిస్తాను డోంట్ వర్రీ అంటూ భరోసా యిస్తూ తిరిగి కల్యాణే మాట్లాడేడు

నమ్మలేనట్టు తలెత్తి అతని వంక చూసాడు శామ్యూల్ అభయమిస్తున్న వాడికి మల్లే దరహాసం చిందిస్తున్నాడు కల్యాణ్ ఎంతలో ఎంత తేడా! మాటలు వాడి తూపులైతే మనసు నవనీతం! మండు వేసవిలో మంచు వర్షం కురిసినట్టుగా వుంది అతని మాటలు వింటూంటే

కల్యాణ్‌కి కృతజ్ఞతలు తెలుపుకుని అక్కడ్నించి నిష్క్రమించాడతను

నువ్వు కూడ చిన్న అబద్ధమాడేవుగా? శామ్యూల్ వెళ్ళిపోయాక నవ్వుతూ అన్నాడు విజయ్ కల్యాణ్‌తో

ఏమిటి" చిత్రంగా చూసాడు కల్యాణ్

మార్నింగ్ వాక్‌కి వెళ్ళినప్పుడు ఆనంద్ శవం చూసానని చెప్పావు నువ్వు, కాని నీ కసలు 'మార్నింగ్ వాక్'కి వెళ్ళే అలవాటేలేదని చెప్పింది మైత్రేయి ఎందుకలా అబద్ధమాడేవ్?" అనుమానం బయటపెట్టాడు విజయ్

కల్యాణ్ మైత్రేయి వంక ఓ మారు చూసి భారంగా నిట్టూర్చాడు

నిజమే నాకు మార్నింగ్ వాక్ చేసే అలవాటు లేదు కాని నిన్న ఉదయం ఎందుకో త్వరగా తెలివొచ్చేసింది మరో కొద్దిగంటల్లో మైత్రి నాకు దూరమైపోతుందన్న భావనతో నా మనస్సదోలా అయిపోయింది గదిలో ఇలో చిస్తూ కూర్చుంటే మరింత చిరాగ్గావుంటుందని పెరటి తలుపు తెరచుకుని బయటికి వెళ్ళాను అక్కడ మొదలయింది కథ విషాదంగా ముగించాడు కల్యాణ్

ఇక మీదట ఆ అవసరం వుండదు రేపు విమానంలో కూర్చున్నాక ఈ విజయ్

* * * * *

మర్నాడుదయం హైదరాబాద్ వెళ్ళే విమానంలో విజయ్ కలకత్తా మీదుగా డార్జిలింగ్ వెళ్ళే విమానంలో కల్యాణ్ మైత్రేయిలిద్దరూ ఒకే సమయంలో ప్రయాణం చేస్తున్నారు విజయ్ యిచ్చిన ఉత్తరాన్ని విప్పి చదివాడు కల్యాణ్

డియర్ కల్యాణ్ మైత్రేయి ద్వారా విషయమంతా విన్నాను నువ్వు పార్టీకెందుకు రమ్మని పిలిచావో నాకిప్పుడర్థమయింది ఓ స్నేహితుడా! నువ్వింత పిచ్చివాడివని అనుకోలేదు మైత్రికి నాకూ గల అనుబంధం ఉత్తరాల వరకే పరిమితమయ్యా! మీ వివాహం జరిగిననాటి నుండి ఆమె నాకు సోదరితో సమానం కాబట్టి వెర్రిమొర్రి ఆలోచనలు మాని మీ వైవాహిక జీవితాన్ని సుఖవంతం చేసుకోండి అన్నట్టు మరో విషయం నేను రెండ్రోజుల్లో అమెరికా వెళ్ళిపోతున్నాను అప్పుడే టిక్కెట్ కూడ తీసేసుకున్నాను ఎందుకో తెలుసా? నీ కేసు విజయవంతం కావడంతో అక్కడి కేన్సర్ యిన్స్టిట్యూట్ వాళ్ళు రీసెర్చి నిమిత్తం ఓ ఏడాదిపాటు నన్నక్కడికి ఆహ్వానించారు ఇప్పుడు నువ్వు నాకెంత రుణపడి వున్నావో, నీక్కూడా నేనంతే రుణపడి వున్నాను, నాకింత పేరుప్రఖ్యాతులు సంపాదించి పెట్టినందుకు! నా సోదరినిచ్చి వివాహం చేయడం ద్వారా నీ రుణం నేను తీర్చేసుకున్నాను కాని నీ రుణం మాత్రం నాకు మేనల్లుణ్ణి బహూకరించేదాక చెల్లుబాటు కాదు

త్వరగా నీ రుణం తీర్చడానికి ప్రయత్నించు!

మరో ముఖ్యమైన విషయం

ఈ ఉత్తరం నీకందేసరికి నేను నీకు దూరంగా వెళ్ళిపోవచ్చు ఈ విషయంలో కూడా నువ్వనవసరంగా మనసు పాడు చేసుకోకు

చిరకాలం నీ స్నేహాన్ని వాంఛించే
నీ ఆనంద్

ఉత్తరం చదివి మౌనంగా మైత్రేయి కందించాడు కల్యాణ్

* * * * *

అక్కడ హైద్రాబాద్ వెళ్ళే విమానంలో 'ఇండియన్ మేడ్' సిగరెట్ వెలిగించాడు విజయ్ 'సిగరెట్ స్మోకింగ్ ఈజ్ యింజూరియస్ టు హెల్త్' అని చిన్న చిన్న అక్షరాల్తో పెట్టె మీద రాసి వున్న వార్నింగ్' చూపించింది ఎయిర్‌హోస్టెస్ నవ్వుతూ విజయ్ కూడా ఆమె నవ్వుతో శృతి కలిపాడు 'మైత్రీ మై లవ్ ' అని చిన్న చిన్న అక్షరాల్తో చిత్రం దిగువున రాసి వుండకపోతే ప్రకాష్ కూడ తనకి దొరికేవాడు కాదు కదా! మైత్రేయిని అతను ప్రేమిస్తున్నాడనడానికి ఆ

శ్రీరస్తు – శ్రీ త్రిపురసుందరీ వరశివాఖ్యాంనమః

వెలువడినది

వెలువడినది

ఆంధ్రపత్రిక

శ్రీ క్షయ నామ సంవత్సర పూర్ణశాస్త్రీయ పంచాంగము



'దైవజ్ఞచిన్తామణి' శ్రీ పిడపర్తి చినకృష్ణమూర్తిశాస్త్రి,


'భాషాప్రవీణ' శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి సిద్ధాన్తి సోదరులచే గుణింపబడినది.

రిజిస్టర్డు బుక్ పోస్టు ద్వారా ప్రతి 1 కి రు. 9.00

ఆంధ్రపత్రికా కార్యాలయము ప్రతి 1-కి రూ. 5-00

గాంధీనగరం, విజయవాడ - 3. బషీర్‌బాగ్, హైదరాబాద్-29.

"శ్రీ కూర్మనాధ క్షేత్రం"




శ్రీ కూర్మనాధుని నిజ స్వరూపం

శ్రీ మహావిష్ణువు దశావతారములలో శ్రీ కూర్మావతారం మిక్కిలి ప్రాముఖ్యత కలది దేవ దానవుల సాగరమటనం సమయంలో భూబారాన్ని మెరుపర్వతాన్ని తన వీపుపై మోసి సురామృతాలు అష్టనిదులు శ్రీ లక్ష్మి సహోతర అప్సరసలు కామదేనువు కల్పవృక్షం మున్నగువాటి ఆవిర్భావమునకు తోడ్పడిన శ్రీ కూర్మావతార ం హిందువులకు పవిత్రమయినది.

శ్రికాకుళంజిల్లా శ్రికూర్మం గ్రామంలో వెలసిన శ్రీ కూర్మనాదుని గూర్చి తెలియని వారుండరంటె అతిశయోక్తి కాదేమో సృష్టికర్త బ్రహ్మచే ప్రతిష్ఠింపబడెనని చెప్పబడుతున్న శ్రీ కూర్మనాదునికి నలు దిక్కులందు క్షేత్రంలోనూ పంచ శివులు క్షేత్రపాలకులుగా వుండి కుదురుగా ఇరు మతస్థులను ఆకర్షిస్తున్న ఈ క్షేత్రానికి కుదురుకు కూర్మం అన్న నానుడి బహుళ వ్యాప్తిలో నుండి

స్థలపురాణం

పూర్వం శ్వేత చక్రవర్తి అనే మహారాజు ఏకాదశీ వ్రత దీక్షలోనున్న మహారాణిని కామవాంచా ప్రేరితుడై వ్రతబంగం చేయుటకు ప్రయత్నించగా మహసాధ్వి ప్రార్ధనపై శ్రీహరి వారిరువురుమద్య గంగను సృష్టించెనని (అదియె నేటి వంశదారా నదిగా చెప్పబడుతోంది) వెంటనే తన తప్పు తెలుసుకున్న మహారాజు శ్రీహరి కరుణాకటాక్షాలకై ఘోర తపస్సు చేయగా శ్రీ నాదుడు ప్రత్యక్షమై బక్తుని కోరిక మేరకు కూర్మ రూపం లో ఆ తావున వెలసెనని చెప్పబడుతోంది స్వామివారు ఆ తావున వసించ నిశ్చయించి చక్ర ప్రయోగంతో నిర్మించిన క్షీర సమమైన సుదాగుండం నుండి శ్రీ మహాలక్ష్మి ఆవిర్భవించి స్వామిని చేరెను అనంతరం శ్వేత చక్రవర్తి కోర్కెపై బ్రహ్మదేవుడు స్వయంగా శ్రీ కూర్మనాదుని ప్రతిష్ఠించి నలు దిక్కులందు పుష్కరిణి దగ్గర పంచ శివులను ఆలయ ముఖద్వారాన కాల భైరవుని ఆలయ ప్రాకారంలో అష్ట దిక్పాలకులను వైష్ణవీమాతను క్షేత్ర పాలకులుగా నిర్దేశించెనని చెప్పబడుతోంది.



ఆలయంపై శిల్ప కళ

చరిత్ర

కొన్ని వేల సంవత్సరాలక్రితం నిర్మింపబడినదిగా బావింపబడుతున్న ఈ దేవాలయం ముఖ్యంగా 10 వ శతాబ్దంలో కళింగాంధ్ర పాలకులు 'గంగరాజులచే అబివృద్ధి చెయ్యబడినది ప్రస్తుతం విజయనగర రాజవంశంవారు వంశ పారంపర్య దర్మకర్తలుగా వున్నారు

విశేష ప్రాముఖ్యతలు

ఆలయం పూర్వాబిముఖంగావున్నా మూలవిరాట్ శ్రీ కూర్మనాదులు మహాలక్ష్మి పశ్చిమాభి ముఖులై వెలసివుండడం గమనార్హం అందుకే ఈ ఆలయానికి రెండు ద్వజస్తంబాలు వున్నాయెమో

తూర్పున కళింగపట్నంలో కర్పూరేశ్వరుడు ఉత్తరాన సింగుపురంలో హరకేశ్వరుడు పశ్చిమాన శ్రికాకుళంలో రుద్ర కోటీశ్వరుడు దక్షిణాన ఇప్పిలిలో సుందరేశ్వరుడు సుధాగుండం సమిపాన పాతాళ సిద్దేశ్వరుడు క్షేత్రపాలకులైన పంచ శివులు అష్టదిక్పాలకులను కాలభైరవుని పాతాళ సిద్ధేశ్వరుని, వైష్ణవీమాతను ఆలయ ప్రాంగణంలో దర్శించవచ్చు

దేశంలో ఎక్కడా కానరాని నారదగుండము సుదాగుండము చక్రతీర్థము మాదవ తీర్థము కౌటిల్య తీర్థము వక్రతీర్థము నరసింహ తీర్థము మహోదధి అను అష్ట తీర్థాలు ఈ క్షేత్రంలో వుండడం ప్రత్యేకత

క్షీరసమమైన సుధాగుండం (పుష్కరిణి) ఎప్పుడూ ఎండక స్వచ్ఛమైన నీటితో భక్తులను పునీతం చేస్తుంది ఈ పుష్కరిణిలో స్నానమాడి, దేవాలయం నుండి సముద్రఘోష విని (1 కి మి దూరంలో వుంది) శ్రీ కూర్మనాధుని దేవాలయ విమాన శిఖరాన్ని దర్శిస్తే పునర్జన్మ వుండదని పెద్దల ఉవాచ అస్తికల నిమజ్జనం నిమిత్తం బక్తులు ఉత్తర బారతావని నుండి కూడా వచ్చి, ఈ సుధాగుండంలో కలుపుతారు సుధాగుండంలో వేసిన అస్తికలు రాళ్ళుగా మారుతాయని అంటారు

దక్షిణాథిలో ముఖ్యంగా తమిళ దేశంలోని ఆలయాలలో కన్పించే విశాలమయిన ప్రదక్షిణ మండపం ఈ ఆలయంలో కూడా ద్యోతకమవడం విచిత్రం

ఆలయ మండపంలోని స్తంబాలు పైనను ప్రదక్షిణ మండపంలోని స్తంభాలు పైనను గర్భగుడి వెలుపల గోడలపైననూ విభిన్న రీతులలో



సుందర లతా వృక్షాల నడుమ 'శ్రీ'నాధుని నెలవు

శిల్పకళ కన్పించి, భక్తులకు కళా హృదయులకు అహ్లాదాన్ని కల్గిస్తుంది


ఉత్సవాలు

ప్రతి సంవత్సరం ఫాల్గుణ శుద్ధ త్రయోదశి నుండి మూడు రోజులపాటు కామ దహనం పడియ డోలోత్సవం జరుగుతాయి

కోర్కెలపై విజయాన్ని సాధించి తిమిరాలకు మరణాన్ని కల్గించేదే కామదహనం సముద్ర స్నానాలు సూర్య నమస్కారాలూ పడియ ప్రత్యేకతలు స్వామివారు 'డోల లూగుతుండగా బక్తులు వారి పాదాలు స్పృశించి తరించడం డోలోత్సవం

ఆదాయ వ్యయాలు

స్వామివారికి సుమారు నూరు ఎకరాలు (మెట్ట పల్లం కలిపి) భూమి మాన్యంగా వుంది విజయనగర రాజులు అనువంశిక ధర్మకర్తలుగావున్న ఈ దేవాలయాన్ని 'శ్రీ సింహాచల క్షేత్ర దేవస్థానం వారు 1982 సం నుండి దత్తత తీసుకున్నారు స్వామివారికి బక్తుల ద్వారా సంవత్సరానికి సుమారు లక్షా డెబ్బై వేలు రూపాయలు అదాయం వుంటుంది స్వామివారి రాబడితో దేవాలయాన్ని మరింత పునరుద్ధరిస్తున్నారు స్వామివారికి వెండి పీఠం, దక్షిణ ఆలయ గోపురం నిర్మించేరు ఇంకా ఆలయానికి విశాలమయిన ప్రాకార నిర్మాణానికి



ప్రదక్షిణ మండపం (దేముని వాహన సామాగ్రి కూడా చూడొచ్చు)

ఎరిశీలనలు జరుగుతున్నాయి బక్తులకు టి టి డి వారి సత్రం అందుబాటులో వుంది

ఉపశృతి

శ్రీకాకుళానికి ఈ క్షేత్రం సుమారు 20 కి మి దూరంలోనే వున్నా బక్తులు సందర్శించి రావాలంటే విరివిగా బస్సు సౌకర్యాలు లేక కొన్ని గంటలు నిరీక్షణలోనే గడపవలసి వస్తోంది రవాణా అధికారులు ఈ విషయం గమనించి కనీసం సిటీ సర్వీసులైనా నడిపితే అటు స్వామి కార్యం ఇటు ప్రజావసారాలు కూడా తీరుతాయేమో

అలాగే ఆలయ నిర్వాహకులు కూడా అష్ట తీర్థాలు సుదాగుండం పరిసరాల శుభ్రతలో శ్రద్ధ వహిస్తే బాగుంటుందేమో

—నిడమర్తి ఆదిలక్ష్మి ప్రసాద్

శక్తికి మించిన పరుగు

లక్ష్మీశ్రీనివాసన్

పచ్చని మామిడి తోరణాల పందిట్లో పురోహితుడి మంత్ర పఠనాలతో మంగళ వాద్యాల మార్మోగుతూండగా, మల్లెపూల సువాసనలు గుబాళిస్తున్న కళ్యాణ వేదిక మీద మల్లిక పెళ్ళయి పోయింది

ఆ దృశ్యం కన్నులారా గాంచిన ఆదెమ్మ మనసు ఆనంద పారవశ్యంలో తేలియాడింది

మల్లి పెళ్ళి బ్రహ్మాండంగా చేశావు ఆదెమ్మా!

గొప్పవాళ్ళ ఇళ్ళల్లోకూడా ఇంత ఘనంగా జరగదు పెళ్ళి!

పెద్ద ఉద్యోగస్థుడైన అల్లుడు దొరికాడు నీ కోరిక ఫలించింది!!!


పెళ్ళికొచ్చిన బంధువులంతా అదేపనిగా తనను అభినందిస్తూంటే సంతోషంతో ఆదెమ్మ కన్నులు చెమ్మగిల్లాయి కొన్ని క్షణాలపాటు కళ్ళు మూసుకొని తన ఇష్టదైవాన్ని మనసారా స్మరించుకొని కళ్ళు తెరిచింది ఆదెమ్మ

–ప్రక్క మంచం మీద ప్రశాంతంగా నిద్రపోతోంది పందొమ్మిది వసంతాల మల్లి మరో మంచంమీద ఇద్దరి పిల్లల్ని ఇరికించుకొని పడుకొని వున్నాడు ఆమె భర్త ఆదినారాయణ

గుడిసె ముందున్న వేప చెట్టు మీది నుంచి ఒకటేగోలగా అరుస్తున్నాయి కాకులు ఆ చుట్టుప్రక్కల గుడిసెల్లోంచి ఒకదాని కొకటి పోటి పడ్డట్టు కోళ్ళు కూస్తున్నాయి అప్పుడే తూర్పుదిశ తెల్లబడుతోంది

'ఇదంతా కలన్నమాట' ఇంత అందమైన ఆలోచిస్తూ పడుకోవటమేనేమో! రేపు మల్లిని చూడ్డానికి మళ్ళీ ఎవరో వస్తున్నారు తన కల నిజమవుతుందా? అనృకుంటూ పైకి లేచింది ఆదెమ్మ

కల నిజమవుతుందో లేదోగాని ఆ కలంత అందంగానే మల్లి పెళ్ళి చెయ్యాలని చూస్తోంది ఆదెమ్మ ఆమె భర్త ఆదినారాయణ కూలి పని చేస్తూంటాడు నాలుగిళ్ళల్లో తనూ పనిచేసి అతడికి సాయపడుతోంది ఆదెమ్మ



భర్తను నిద్రలేపి తను పనికెళ్తున్నట్టు చెప్పి–పావు గంటలో మహాలక్ష్మి గారింటికి వచ్చింది ఆదెమ్మ

అప్పటికే నిద్రలేచి దైవపూజ కూడా ముగించుకొని టీ త్రాగుతున్న మహాలక్ష్మిగారు ఆదెమ్మ రావడంతో నే టీ ఇచ్చారు టీ త్రాగి గబ గబా తన పనంతా చక్కబెట్టుకొని వంట గదిల్లోవున్న మహాలక్ష్మిగారి దగ్గరకొచ్చింది ఆదెమ్మ వెళ్ళిపోతున్నావా ఆదెమ్మా? అడిగారు మహాలక్ష్మిగారు

ఔ నమ్మగారూ! రేపు నేను పన్లోకి రానండి! అంది ఆదెమ్మ

ఆమె మాటలు వింటూనే మహాలక్ష్మిగారి గుండెల్లో రాయిపడింది పని మనిషి రాకపోతే ఎంత అవస్థపడాలో ఆమెకు బాగా తెలుసు చాలా ఏళ్ళ క్రితం ఆ అలవాటు తప్పిపోవడంవల్ల ఇంటి చాకిరి చెయ్యాలంటేనే ఆమెకు భయంవేస్తుంది

పదిహేను రోజుల క్రితమేగా మానేశావు! మళ్ళీ ఇంతలోనే ఏమైంది? అంత అవసరమా? అన్నారు కొన్ని క్షణాలు తర్వాత మహాలక్ష్మిగారు

అవసరమే నమ్మగారూ! లేకపోతే నేను రాకుండా వుండనని శ్రీమరికి తెలుసుకదా! అంది ఆదెమ్మ

ఏమిటో అంత అవసరం? నాతో చెప్పకూడ నిదా? నవ్వుతూ అడిగారు

మా గురించి సర్వమూ తెలిసిన మీకు చెప్పకూడనిదేముంటుందమ్మగారూ! రే పొద్దున్న మా మల్లిని చూడ్డానికొస్తున్నారు వాళ్ళకేదో కొస్త మంచి చెడ్డా చూడటం వుంటుందికదా రే పొక్క రోజుకి సర్దుకోండి! అంది ఆదెమ్మ

అదా సంగతి ఈ మాట ముందు చెప్పవేం? ఇంతకి పెళ్ళి చూపుల కొస్తున్న దెవరు? దగ్గర వాళ్ళేనా?

కాదమ్మా పైసంబందమే! వాళ్ళది వుయ్యూరట!

ఇదేనా కుదిర్చేసుకోండి ఆదెమ్మా! వెళ్ళు ఎల్లుండి మాత్రం తప్పక వచ్చెయ్యి అన్నారు మహాలక్ష్మిగారు

అలాగే అమ్మగారూ' అని మరో ఇంటివైపు నడిచింది ఆదెమ్మ

మల్లికిది రెండో సంబంధమన్నమాట అనుకున్నారు మనసులో మహాలక్ష్మిగారు వెళ్ళున్న ఆదెమ్మను చూస్తూ

ఆదెమ్మ వారింట్లో ఎంతో కాలంనుండి పని చేస్తోంది అక్కడి మాటిక్కడా ఇక్కడి మాటక్కడా చెప్పే మనిషి కాదు ఆదెమ్మ విలువైన వస్తువు కళ్ళెదురుగా వున్నా విషప్రాయంగా చూస్తుందే తప్ప ముట్టుకోదు ఆ నమ్మకమే ఆదెమ్మ విలువను పెంచి ఆ ఇంట్లో ఒక ఆత్మీయురాలిలా కలిస పోయేందుకు తోడ్పడింది అప్పుడప్పుడూ తమ స్వవిషయాలు కూడా ఆదెమ్మకు చెబుతుంటారు మహాలక్ష్మిగారు అలాగే తన కష్ట సుఖాలన్నీ ఆమెతో చెప్పుకుంటుంది ఆదెమ్మ

పదిహేను రోజుల క్రితం మల్లికి ఓ సంబంధం వచ్చిందని చెప్పింది ఆదెమ్మ వాళ్ళది వెంకట పాలెం అబ్బాయి అందగాడే అయినప్పటికీ కూలి పని చేస్తాడట కుర్రాడి కెలాంటి చెడు అలవాట్లు లేవు తెచ్చిన కూలి డబ్బులు తల్లి తండ్రుల కిచ్చేస్తాడు అతని డబ్బుతో నే గవర్నమెంటు వారిచ్చిన స్థలంలో చిన్న యిల్లు కట్టుకున్నారు కట్నం రెరేడు వేలకు మించి అడగలేదు అయినా తనకా సంబంధం ఇష్టం లేదన్నది ఆదెమ్మ

అన్నివిధాలా బాగున్నట్టుందే ఎందుకు ఇష్టం లేదు? అన్నారు మహాలక్ష్మిగారు

చూస్తూ చూస్తూ కూలి పనివాడి కేమిస్తాం అమ్మగారూ! ఏదో మా బతుకులిలా పోతున్నాయి దాన్నేదో చిన్న ఉద్యోగం చేసుకునే అయ్య చేతిలో పెడదామను కుంటున్నాడు మీ ఆదినారాయణ' అంది ఆదెమ్మ

నీ భర్త ఆలోచన బాగానే వున్నది కాని అదెమ్మా నాదో సందేహం ఇప్పుడెంత చిన్న ఉద్యోగం చేస్తున్న వాడికైనా పెద్ద ఎత్తున కట్నం కావాలి కాస్తో కూస్తో వున్నవాళ్ళే కట్నాలిచ్చి పెళ్ళి చెయ్యడానికి సతమతమైపోతున్నారు అంతదాకా ఎందుకు మా లలిత విషయమే చూడు దాని గురించి మేం బాధపడని రోజు లేదు శక్తికి మించిన పరుగు పెట్టామని ఇప్పుడు చింతిస్తున్నాం అలాగని మీకు ఆశలుండ కూడదని నేననటంలేదు ఒకమాదిరి ఉద్యోగం చేసుకుంటున్నవాడైనా ఇప్పుడు నేలమీద నడవటం లేదు అందుకని నీ భార్తా నువ్వూ బాగా ఆలోచించుకోండి' అన్నారు మహాలక్ష్మిగారు


ఆలోచన కేముందమ్మా దాని పెళ్ళి కోసం తినీ తినక అయిదు వేల వరకూ కూడ బెట్టాం ఆ తర్వాత మీ వంటివారు నలుగురూ సాయం చెయ్యకపోతారా అని మా ధైర్యం అదిగాక అమ్మగారూ నా మనసులోని మాట చెబుతున్నాను మీకు నేను సెకండ్‌ఫారం వరకూ చదువుకన్నాను నాకంటే ఎక్కువ చదువుకున్నవాణ్ణి ఏదో చిన్న ఉద్యోగం చేసుకుంటున్నవాణ్ణి పెళ్ళి చేసుకోవాలని మనసులో కోరికగా వుండేది కానీ మా నాన్న పోవడంతో నా కోరిక ఫలించలేదు ఇప్పుడు నా కూతుర్నయినా ఓ ఉద్యోగస్థుడికిచ్చి పెళ్ళి చెయ్యాలని ఆశ పడుతున్నానమ్మగారూ' అంతమాత్రాన మీ ఆదినారాయణ నన్నేదో కష్టపెడుతున్నాడని మీరనుకోవద్దు' అంది ఆదెమ్మ

నీ ఆశ ఫలించాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ఆదెమ్మా' అన్నారు ఇకా విషయం గురించి తనంతగా మాట్లాడ్డం బాగుండదని మహాలక్ష్మిగారు

ప్రతి మనిషి ఒక మెట్టెక్కాలనుకోవడం సహజం' అది వాళ్ళ ఆత్మ స్థయిర్యాన్నిబట్టి వుంటుంది ఆర్థిక పరిస్థితినిబట్టి కూడా కొంత వుంటుందేమో

ఆ విదంగాచూస్తే మహాలక్ష్మిగారి పెద్దమ్మాయి పద్మ; రెండో అమ్మాయి రమ చాలా అదృష్టవంతు లని చెప్పాలి వాళ్ళ పెళ్ళిళ్ళు జరిగేనాటికి ముకుందయ్యగారు భాగస్వామిగా వుంటున్న చిట్‌ఫండ్ కంపెని మంచి లాభాలతో నడుస్తుం డేది పద్మ వివాహం ఓ యింజనీరుతోను రమ వివాహం ఓ లెక్చరర్‌తోనూ ఎంతో ఘనంగా జరిపించారు ఆఖరమ్మాయి లలిత పెళ్ళి మరింత ఘనంగా చెయ్యాలనుకునే సమయానికి ఆయన అదృష్టం తిరగబడింది మిగతా భాగస్వాములు మోసం చెయ్యడంతో ఆమున ఆస్థి చాలామటుకు పోయింది

అయినా ఎక్కిన మెట్టు దిగలేక పట్టుదలగా లలిత పెళ్ళి కూడా ఓ కాలేజి లెక్చరర్‌తో జరిపించారు ఏదో బాదపడి అల్లుడి కివ్వాల్సిన కట్నం వగైరాలు ఇచ్చేశారు గాని అన్నమాట ప్రకారం స్కూటరు కొనివ్వలేకపోయారు ఆ స్కూటరు



సమస్య ఇప్పుడు లలిత జీవితానికి సుఖం లేకుండా చేస్తోంది తనకూ భర్తకూ ఆ విషయమ్మై ఈమధ్య తరచూ ఘర్షణ జరుగుతోందని ప్రతి ఉత్తరం లోనూ వ్రాస్తోంది లలిత ఆ ఉత్తరాలు మహలక్ష్మి ముకుందయ్యగార్లకు మనశ్శాంతి లేకుండా చేస్తున్నాయి

ఆదెమ్మ వెళ్ళిపోయాక ఇదంతా తలపుకొచ్చి ఆలోచిస్తూ అలాగే కూర్చుండిపోయారు మహలక్ష్మి గారు ఎది ఏమైనా కట్నం ఇచ్చి పెళ్ళి చెయ్యటమే ఒక సమస్య అనుకుంటే ఆ తర్వాత అల్లుడికివ్వాల్సిన కానుకలు మరో పెద్ద సమస్య అనిపించిందామెకు

* * * * *

మల్లికి పెళ్ళిచూపులైన మరుసటిరోజు మహలక్ష్మి గారింటికి వస్తూనే అమ్మగారూ నిన్న వచ్చిన సంబంధం మా అందరికీ నచ్చింది! అంది ఆదెమ్మ ఆమె ముఖంలో తన కోరిక ఫలించబోతూందన్న తృప్తి ఆనందమూ తొణికిసలాడుతున్నాయి

శుభవార్త చెప్పావు ఆదెమ్మా! నువ్వు కోరుకుంటున్నట్టు అబ్బాయి ఉద్యోగస్తుడేనా? అన్నారు మహలక్ష్మిగారు

ఔనమ్మా ఎదో కాలేజీలో ప్యూనుగా పని చేస్తున్నాడట జీతం అరొందలుపైనే వస్తుందన్నారు అబ్బాయి చాలా అందమైనవాడమ్మా! అంది మురిసిపోతూ ఆదెమ్మ

కట్నం వగైరాలన్నీ మాట్లాడుకున్నారా ఆదెమ్మా?

అది అయిందమ్మా! వాళ్ళు ఎనిమిది వేలడిగారు అందరూ చెప్పగా చెప్పగా ఆరు వేలకు

శక్తికి మించిన పరుగు

ఒప్పుకున్నారు ఆరొందలు ఆడపడుచు కట్నం అబ్బాయికి ఉంగరం వాచి సైకిలు ప్యాను ఇలాంటివన్నీ కొనివ్వాలన్నారు పెళ్ళయ్యాక నెమ్మదిమీద ఒకటొకటి కొనిస్తామని చెప్పానమ్మగారు! అంది దృఢంగా ఆదెమ్మ

కట్నాన్ని మించిపోయి వున్నాయి కోరికలు ఇవన్నీ ఎలా నెరవేరుస్తుందో ఆదెమ్మ? మనసులో అనుకొని పోన్లే నీ ఆశ ఫలించింది ఆదెమ్మా! నాకు చాలా ఆనందంగా వుంది నిశ్చయ తాంబూలాలు కూడా పుచ్చేసుకున్నారా? అన్నారు మహలక్ష్మిగారు

ఇంకా లేదమ్మగారూ! మంచిది చూపించుకొని పది పదిహేను రోజుల్లో వచ్చి ఖాయం చేసుకుందామన్నారు వాళ్ళు ఏదో మీరంతా దయ చూపిస్తే తొందరగా మల్లికి పెళ్ళి చేసేద్దామనుకుంటున్నాం అమ్మగారూ!

మేము మాత్రం పెద్ద సహాయం చెయ్యగలిగిందేముంది ఆదెమ్మా యాభయ్యో- వందో సర్దటం తప్ప! అన్నారు నవ్వేస్తూ మహలక్ష్మిగారు

అదే చాలమ్మగారు ఆ మాత్రమైనా ఇచ్చే వాళ్ళుండొద్దూ! అని గదులు తుడవటానికి లోపలికెళ్ళిన ఆదెమ్మ- పడగ్గదిలో ఎడుకొనివున్న లలితను చూసి నువ్వెప్పుడొచ్చావు చిన్నమ్మలూ? అంది ఆశ్చర్యపోతూ

లలిత వదనం వాడిపోయి వుంది ఏదో బాధ ఆమె ముఖంలో స్పష్టంగా ద్యోతకమవుతోంది ఆదెమ్మకు సమాధానంగా నిన్న సాయంత్రం వచ్చాను అంది ముక్తసరిగా లలిత

అదేం చిన్నమ్మలూ అలా వున్నావ్? తిరిగి అడిగింది ఆదెమ్మ లలిత మాట్లాడలేదు

గది తుడుస్తూందే కాని అంత అకస్మాత్తుగా లలిత ఎందు కొచ్చేసిందో ఆదెమ్మ కర్థం కాలేదు ఆ ఇంట్లో అందరి కంటే ఎంతో హుషారుగా ఎప్పుడూ నవ్వుతూండే పిల్ల లలిత మాత్రమే అలాంటిది పెళ్ళయ్యాక లలితలో ఆ నవ్వూ హుషారు మాయమై పొయ్యాయి ఏ విషయమైనా మహలక్ష్మిగారు దాపరికం లేకుండా చెబుతారు గనక పనంతా అయ్యాక ఆమె దగ్గర కొచ్చి లలితమ్మకు ఒంట్లో బాగుండలేదా అమ్మగారూ? అంది ఆదెమ్మ

ఒంట్లో బాగుండక పోవడం కాదు ఆదెమ్మా దాని బతుకే బాగుండలేదు పెళ్ళి టైములో అల్లుడిగారికి స్కూటరు కొనిస్తామన్న సంగతి నీకు తెలిసిందే కదా అదివ్వలేదని లలితను బాధ పెట్టడం అల్లుడిగారికి పరిపాటై పోయింది అలా బాధ పెట్టినంతలో స్కూటరు రాదనుకున్నారేమో- ఈసారి ఇకంగా- మీ నాన్న చేత స్కూటరు కొనిపించి ఉత్తరం వ్రాయి అప్పుడొచ్చి తీసుకెళ్తానని దాన్ని పంపేశారు బాధాపూరిత కంఠంతో అన్నారు మహలక్ష్మిగారు

ఇవ్వాళ కాకపోతే రేపైనా కొనిస్తారు కాని మాటన్నాక మానేస్తారేమిటమ్మా! అంది ఆదెమ్మ

ఇంత ఆలస్యం చెయ్యడం మనదే తప్పులే ఆదెమ్మా ఇప్పటికిప్పుడు స్కూటరు కొనివ్వటం

సాద్యం కాదు గనుక ఆ ఎమౌంటు ఇచ్చేద్దామని అప్పుకోసం ప్రయత్నిస్తున్నారు మి అయ్యగారు' పద్మకు రమకు కూడా కొంత డబ్బు అప్పుగా ఇవ్వమని ఉత్తరాలు వ్రాశాం వాళ్ళేం చేస్తారో చూడాలి? అన్నారు బరువెక్కిన హృదయంతో మహాలక్ష్మిగారు

ఎంత కష్టం వచ్చిందమ్మగారు మికు? చదువు కున్నాయన కూడా ఇలా చెయ్యడం బాగుండలేదు' అని తనూ కొన్సేపు బాదపడి మరో ఇంట్లో పని చెయ్యాల్సి వుండటంతో వెళ్ళిపోయింది ఆదెమ్మ

ఎంత చదివితే మాత్రం ఏమిటి ప్రయోజనం సంస్కారం లేకపోయాక కావాలంటే అరడజను స్కూటర్లు కొనుక్కోగల శక్తి అల్లుడికున్నా తమను పీడించటమే అతడి ధ్యేయం' అసలు తమ పరిస్థితి మారినప్పుడే తమకు తగ్గ సంబంధం చూసి లలితకు పెళ్ళి చేసివుంటే ఈ బాదా ఆవేదనా లేకపోయేది అనుకున్నారు దు ఖం ముంచుకురాగా మహాలక్ష్మిగారు

* * * *

ప్రతిరోజూ పన్లోకి రావటంతోనే లలిత సంగతి ఏమైంది అడుగుతోంది ఆదెమ్మ అందుకు మహాలక్ష్మిగారి పెదవి విరుపే సమాదానమవుతూంది పద్మనుంచిగాని రమ నుంచి గాని ఎలాంటి సహాయం అందదని మహాలక్ష్మిగారి మాటల వల్ల తేట తెల్లమైంది

పది రోజుల తర్వాత డబ్బు సర్దుబాటైందిలే ఆదెమ్మా అల్లుడిగారికి రమ్మని ఉత్తరం వ్రాసేశాం నిన్న' అన్నారు నవ్వు మొహంతో మహాలక్ష్మిగారు

చల్లని మాట చెప్పారమ్మగారు' ఈ పది రోజులుగా లలితమ్మ గురించి నేనెంత బాదపడ్డానో మీకు తెలియదు అంటూ తన సంతోషాన్ని ప్రకటించి గబగబా పని పూర్తి చేసుకొని — వెళ్ళేముందు మహాలక్ష్మిగారితో —

అమ్మగారూ నేను రేపు పన్లోకి రాను' అంది ఆదెమ్మ

మళ్ళి ఏమైందట?

ఏం లేదమ్మగారు , రేపు మల్లికి సంబందం ఖాయపర్చుకుంటున్నాం' అందుకని మీకు శ్రమివ్వక తప్పటం లేదు'

ఎవరు ఆ వుయ్యూరు వాళ్ళేనా?

కాదమ్మగారూ ఇంతకు ముందు కూలిపని చేసుకుంటున్నాడని చెప్పానే వాళ్ళు' అంది నవ్వుతూ ఆదెమ్మ.

ఆదేమిటి మొన్న వచ్చిన వాళ్ళు కాదన్నారా ఆదెమ్మా?

వాళ్ళు కాదన లేదమ్మగారూ' నేనే ఆ సంబందం కాదన్నాను మల్లి పెళ్ళి గురించి ఎన్నో కలలు కన్నాను కానీ కలలంత అందంగా వాస్తవం వుండదని బోధ పడింది ఏ మనిషైనా పరుగెత్త గలిగే వేగంతోనే పరుగు పెట్టాలి తప్ప శక్తికి మించిన పరుగు పెట్టకూడదని మీనుంచే తెలుసు

ఈ వేమన పద్యాలు



సాధుసజ్జనులను సంతరించినవాడు
ప్రజల సంతసంబు పరచువాడు
కదిసి శాస్త్రములను కడకు జూచినవాడు
పాదుకొన్న ముక్తిపరుడు వేమ

కున్నా నమ్మగారూ' అప్పో సప్పో జేసి ఉద్యోగం చేసుకుంటున్న ఆ అబ్బాయికి కట్నం ఇచ్చి పెళ్ళి చేసినా— తర్వాత అతగాడి కోరికలన్నీ తీర్చలేకపోతే నా కూతురి బతు కేమవుతుందో నన్న బయం పట్టుకుంది చిన్నమ్మల్ని చూశాక నాకు మీరు గనక ఏదో చేసి లలితమ్మ జీవితాన్ని వెంటనే చక్కదిద్ద గలిగారు మా లాంటి వాళ్ళకది సాద్యం కాదు కదమ్మగారూ' అంది ఆదెమ్మ

నువ్వు పని మనిషివైనా శక్తికి మించిన పరుగు పెట్టకూడదన్న నిజాన్ని చాలా చక్కగా గ్రహించావు ఆదెమ్మా' మా పరిస్థితి మారిపోయిన రోజున ఈ మాత్రం ఆలోచించ గలిగి వుంటే ఈ రోజున లలిత జీవితాన్ని చక్కదిద్దడానికి ఇల్లు తనఖా పెట్టే దుస్థితి మాకు సంభవించకుండా వుండేదని పిస్తోంది అన్ని సంబంద బాంధవ్యాలు డబ్బుతోనే ముడివడివున్న ప్రస్తుత పరిస్థితుల్లో - ఆర్థిక బలంలేని మనుషులంతా ఇంత లోతుగా ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటే కష్టాలు కొని తెచ్చుకునే పనుండదు కూలివాడైనా ఆ అబ్బాయి మల్లిని మల్లె పువ్వులా చూసుకుంటాడని మల్లి జీవితం

మూడు పువ్వులు ఆరుకాయిలుగా సాగిపోవాలని ఆ సర్వేశ్వరుణ్ని మనసారా కోరుకుంటున్నాను' అన్నారు నిండు మనసుతో మహాలక్ష్మిగారు

ఆమె అనురాగపూరితమైన మాటలకు ఆదెమ్మ కన్నులు ఆనందంతో చెమ్మగిల్లాయి ☐

సీరియల్



మనసుకు సంకెళ్ళు

ప్రమీలా జనార్దన్

(గత సంచిక తరువాయి)

దేవకి జీవితంలో నవోదయం అయినా బైటి ప్రపంచంలోకి రాలేకపోయింది.

తన గురించి ఎవరేం అడుగుతారోనన్న బయం ఆమెను ఒంటరితనాన్ని చేసింది

పనివాళ్ళతో గూడా అవసరానికి మించి ఒక్క మాట కూడా మాట్లాడేది కాదు

దేవకి నీకి ఒంటరితనం బయంకరమనిపించడం లేదూ! అడిగాడు ఆనందరావు

మి సన్నిదిలో లబ్యమయ్యే ఆనందం అలాగే వుండాలంటే నేనిలాగే వుండాలి నాకు బయం బాద ఏమిలేవు

దేవకి కొడుకు పుట్టాక కాస్త సంతోషంగా కనిపిస్తోంది

బాబును పెద్ద చదువులు చదివించాలి వాడి గురించి బోలెడు ఆలోచన్లు

బాబు పెద్దయ్యాక తనను అసహ్యించుకుంటాడేమో! తన అనుమానం భర్తకు చెప్పింది

అర్థం చేసుకోలేని వాళ్ళు అసహ్యించుకుంటారు రవి అలాకాదు అన్నాడు ఆనందరావు

దేవకి తత్వం కొడుక్కి ఆమె మీద అభిమానం జాలి కలిగేలా చేస్తాయే కాని అసహ్యించుకోనివ్వదని అతడి నమ్మకం

దేవకి మళ్ళీ పెండ్లి చేసుకున్నా సంతోషంగా వుంటున్నదిలేదు

లక్ష్మిలో మార్పు తనతో పాటు ఆమెనూ బాద పెడుతోంది

దేవకి నాలుగ్గోడల మధ్యే వుంటోంది తనతో కూడా ఎక్కడికీ రాదు

మానసిక ఒంటరితనం పోగొట్టారు జీవితంలో అంధకారాన్ని తరిమారు ఇంతకన్నా నేను కోరుకొనేదేది లేదు బాహ్యంగా వుండే ఒంటరితనం నన్ను బాదించడంలేదు అందో సారి దేవకి

తను భర్తతో ఎక్కడికి వెళ్లాలన్నా వెళ్ళలేక పోతోంది తను వేసే ప్రతి అడుగు లక్ష్మి జీవితంలో సుఖాన్ని దోచేస్తుందేమోననిపిస్తుంది అడుగుపెట్టలేదు

రవికి వ్యూహ తెలిశాక తండ్రి తననూ తల్లిని వదిలి రోజుల తరబడి ధూరంగా వుండడం విసుగు పుట్టించేది అతడు వెలుతోంటే అతడితో వెళ్లాలని గోల పెట్టేవాడు కష్టం మిద ఓదార్చేది దేవకి

వయసు పెరిగాక తల్లిదండ్రుల గురించి తెలిసింది తండ్రి ప్రేమ తనకు తన తల్లికే పరిమితం కాదని బాదపడేవాడు

తనలా అక్కడ ఆమె పిల్లలు అతడి ప్రేమ తమకే దక్కలేదని బాధపడుతుంటారు లక్ష్మి పిల్లల గురించి ఆలోచించేవాడు

అక్కడ రాణి వినోద్ కూడా రవి గురించి ఆలోచించేవాళ్ళే అయితే రవిలా కాదు

అతడు అతడి తల్లి తమకు అన్యాయం చేస్తున్నారన్న ద్వేషంతో కోపంతో

ఆవిడగారికి కొడుకు పుట్టాడని అమ్మకెలా చెప్పగలిగాడో రాణికి తండ్రి మిద గొంతు వరకు కోపం వుంది

పెండ్లి చేసుకున్నానని చెప్పలా! ఇదో లెఖ్ఖా? వినోద్‌కు అక్క కంటే రెండాకుల కోపం ఎక్కువే వుంది

తండ్రి అక్కడికి వెళుతున్నాడంటే మండిపడేవాళ్ళు

ఊర్లో పేరున్న పెద్ద లాయర్ ఈయన చేసిన పనేమిటో రాణి కోపంగా అంటే నువ్వలా మాట్లాడగూడదు లక్ష్మి కోప్పడింది

అక్క అన్న దాన్లో తప్పేముంది? ముఖం చిట్లించాడు వినోద్

ఎవర్నో వుద్ధరించాలని మళ్ళీ పెండ్లి చేసుకుంటారా? తండ్రి క్షమకు అర్హుడే కాదంటుంది రాణి

నేనే దానికి బాద్యురాలిని తప్పు తనమీదే వేసుకోవాలనుకుంది లక్ష్మి

ఏం బార్య ప్రవర్తన నచ్చని వాళ్ళందరూ మళ్ళీ పెండ్లి చేసుకుంటారా? రాణి ఆగ్రహపూరితమైన ప్రశ్న

అందరి మనసు లోకేలా వుండవు కోరుకున్నది లబ్యమయ్యే వరకు శాంతి వుండదు కొందరికి మీ నాన్న ఆ కొందరిలాంటి వాళ్ళలో ఒకరు ఆయన పెండ్లి చేసుకున్నట్లు చెప్పకుండా నేను తెల్సుకొని వుంటే అతడి మిద నాకు అసహ్యం పుట్టేది ఆయన ఆ మాట చెప్పాకే నాకు అయన మిద గౌరవం పెరిగింది

పిల్లల కోపాన్ని తగ్గించాలన్న లక్ష్మి ప్రయత్నం ఆ క్షణం వరకే ఫలించేది

తండ్రి మిద కోపం వున్నా అతడి ఎదుట నోరు విప్పేవారు కాదు రాణి వినోద్

వాళ్ళ ముఖ బావం చిటపటలే వారి మనసులను తెలుపుతున్నాయి

* * * * *

రవి హైస్కూలు చదువు పూర్తికాగానే రవిని దేవకిని కూడా హైదరాబాదులో వుంచే ఎర్పాటు చేశాడు ఆనందరావు

రవి హాస్టల్లో వుండి చదువుతానంటే అమ్మ ఒక్కతే వుండాల్సి వస్తుంది అన్నాడు ఆనందరావు

హైదరాబాదుకు వచ్చాక కొడుక్కి చూడవలసిన ప్రదేశాలు చూపిస్తూ దూరం నుండి తన ఇల్లు గూడా చూపించాడు

జరిగిన కథ–11 సుధ చంద్రం స్నేహంగా ఉంటున్నారు ప్రతిమ గర్భవతయింది రవికి భార్యంటే పెద్దగా అబిమానం లేదని అతని హృదయంలో ఇప్పటికీ తనకే స్థానం ఉందని ఊహించుకుని తృప్తి పడసాగింది సుధ ప్రతిమలో అనుమానం మొదలయ్యింది ప్రతిమకు కొడుకు పుట్టాడు ప్రతిమకు రవి తను సుధను ఎందుకు వివాహం చేసుకోలేదో చెప్తుంటే గోడ కవతల నుంచి సుధ అంతా వింటోంది ఆనందరావ్ దేవకిని పెళ్లిచేసుకోవటంతో లక్ష్మిలో మార్పు వస్తుంది.

బాబూ నిన్ను అక్కడికి తీసుకెళ్ళి వాళ్ళకు పరిచయం చెయ్యలేను నీకక్కడికి వెళితే దక్కేది అవమానం నా స్వార్థం ఇందర్ని బాధిస్తుందని వూహించలేకపోయానురా అన్నాడు వ్యధాపూరిత స్వరంతో

బాధపడకండి డాడీ వాళ్ళు ద్వేషించడం సహజం తండ్రి ప్రేమలో భాగం సంతోషంగా ఎవరూ ఇవ్వలేరు పెద్దవాడిలా అన్నాడు రవి

రవి ఇప్పుడే కాదురా ఎప్పుడూ నువ్వా ఇంట గడప త్రొక్క కూడదు వాళ్ళకు నువ్వెవరో తెలియకూడదు

నేను మీ కోసం అక్కడికి వస్తానని భయపడుతున్నారా డాడీ' అన్నాడు రవి

బాబూ ఎడం చేత్తో కొడుకును దగ్గరికి తీసుకుని భుజాన్ని కౌగించుకున్నాడు

నా కోసం వస్తావని కాదురా నువ్వెవరో తెలిస్తే వాళ్ళు నిన్నేం అంటారోనని భయం దేవకి మళ్ళా పెండ్లి చేసుకున్నదే గాని ఎంతో ఎంగా వున్నది లేదు ఆమె పిల్ల దృష్టిలో సీతాకోకచిలుక నిట్టూర్చాడు

మా పెండ్లి ఆవేదనకు దారితీస్తుందని తెలిస్తే నేనా మాట అనుకునేవాణ్ని కాదు లక్ష్మిలో మార్పు రానట్లయితే ఈ బాధ వుండేదికాదేమో! ఆమెకు అన్యాయం చేశాననిపిస్తోంది ఇక ఏ విషయంలోనూ ఆమెను బాధపెట్ట కూడదనుకున్నాను క్షణమాగి అన్నాడు

రవి నేను మరణించానని తెలిసినా నువ్వి ఇంటికి రాగూడదు నిన్నుగాని మీ అమ్మనుగాని ఈ ఇంటివైపు కూడా రానివ్వనని లక్ష్మికి మాటిచ్చాను అది నిలుపుకోవాలనే కాదు నీవు మీ అమ్మ ఎవరితో మాటలనిపించుకోకుండా వుండాలని కూడా నీకలా చెబుతున్నాను

డాడీ ఏమిటా మాటలు? రవి ఏడుపు గొంతుతో అన్నప్పుడు కాని ఆనందరావుకు తెలియలేదు తను వాడితో పెద్ద పెద్ద విషయాలు మాట్లాడాడని

ఏమిటో రా ఏదో ఆలోచనతో ఏదో మాట్లాడేశాను అంటూ కారు ప్రక్కకు తిప్పుతూ గోల్కొండకెళదాము అన్నాడు

* * * * *

రవి బి ఏ మొదట సంవత్సరం చదువుతున్నప్పుడే దేవకి విష జ్వరం వచ్చి మరణించింది

అప్పుడే ఆనందరావుకి తనలో శక్తంతాపోయినట్లనిపించింది ఒక్కసారిగా ఎదేళ్ళు పైబడ్డ వాడిలా అయ్యాడు

రవి నేనిక ఎక్కువ రోజులు బ్రతకనురా నీ దగ్గర పోతే పరవాలేదు నీవు తెలిపితే లక్ష్మివాళ్ళు వస్తారు వాళ్ళ మీద నీకు అభిమానం వుంది నేను అక్కడ పోతే నీకు తెలిపినా నువ్వు రావద్దు వాళ్ళు నిన్ను అవమానిస్తారు అనరాని మాటలు అంటారు

డాడీ మీకేం కాదు పది కాలాలపాటు ఆయురారోగ్యాలతో వుంటారు అన్నాడు రవి

విరక్తిగా నవ్వాడు ఆనందరావు

నాకింక బ్రతకాలన్న ఆశలేదు బాబూ

రవి ఫైనలియర్‌కు వచ్చినప్పటి నుండే అతడి ఇష్ట ప్రకారం అతడి బిజినెస్‌కు కావలసిన ఏర్పాట్లు చెయ్యడం మొదలుపెట్టాడు ఆనందరావు రవి తండ్రి రావుగారనే తప్ప ఆనందరావనే పేరు ఎవరికి తెలియనివ్వలేదు

'పేరు ప్రఖ్యాతులు ఒక్కొక్కసారి మనిషినెంత బాధిస్తాయో అనుభవం మీద తెలుసుకున్నాను బాబు ఈ మహానగరంలో నేను పేరు ప్రతిష్ఠలు సంపాదించుకున్న వాణ్ని పేలవంగా నవ్వుతూ అన్నాడు

నిన్ను నా సంతానంగా గౌరవించినా దేవకి కొడుకుగా ఏహ్యత చూపుతారీ మనుషులు దేవకి అలా అందరి నోళ్ళలో నానకూడదు చచ్చినా బ్రతికినా అది నాకు ముఖ్యం బాబూ అన్నాడు

అర్థమయింది డాడీ మీ కొడుకునని నేనెవరికి చెప్పుకోను హైదరాబాద్‌కు వచ్చిన తొలి రోజు ఇచ్చిన మాట జీవితాంతం నిలుపుకోవాలనే తండ్రి మరణించాడని తెలిసి అక్కడికి వెళ్ళినా తనెవరో ఎవరికి తెలపలేదు తండ్రి పోగానే వినోద్ తనకు ఫోన్ చేశాడు

డాడీ కోరికమీద నీకీ వార్త తెలుపుతున్నాను వినోద్ తండ్రి మరణించాడన్న విషయం చెప్పి అన్న ఆ మాట తనెక్కడ వస్తాడోనని భయపడుతున్నట్లుగా అనిపించింది

తనేం జవాబివ్వలేదు ఇవ్వాలని అతడు ఆశించినట్లూ లేదు వెంటనే ఫోన్ పెట్టేశాడు

మనసు నిలవక తను ఆఫీసు నుండి హుటాహుటిన ఆ ఇంటికి వెళ్ళాడు

దూరం నుండే ఏమి కానివాడిలా తండ్రి నిర్జీవ రూపాన్ని చూశాడు

ఏడీ ఆ మహాతల్లి కొడుకు' బంధువు లెవరో తన తల్లిమీద కోపాన్ని కురిపిస్తూ మాట్లాడటం విన్నాడు

డాడీ చెప్పింది నిజమే తనెవరో తెలిస్తే మాటలతో పొడిచేస్తారు

అతడక్కడ లేడు వినోద్ వాళ్ళకు చెప్పాడు

వినోద్‌కు తన మీదెంత కోపం'

కొడుకుగా తనకూ బంధంవుందని తెలిసి అతడు తనను రావద్దన్నట్లు మాట్లాడాడు

రవి గుల్లు అక్కడికి గరవై మైళ్ళ దూరంలో వుండటం వల్ల అతడి ముఖం అక్కడున్న వారెవరికి చూసినట్లు గూడా లేదు

అతడు ఆనందరావు కొడుకంటే తెలిసినవాడో అనుకున్నారు కొందరు

శవం కదిలింది

రవి ఇంటికి వచ్చేశాడు

ముఖాలు తెలియక పోవడం గూడ మంచిదే అయింది బాధలో గూడా ఒక తృప్తి

ఆ తర్వాత ఎవరో చెప్పుకుంటుండగా విన్నాడు రవి బంధు మిత్రులతో పరిహాసంగా మాట్లాడించుకోడం ఇష్టంలేక అతణ్ని రమ్మనలేదట వినోద్ అసలు వ్యక్తే పోయాక ఎందుకీ మేళం? అన్నాడట గతాన్ని విపరిస్తుంటే మనసు తేలికౌతోంది రవికి

'ప్రతిమా నాలాంటి స్థితి ఏ కొడుక్కూ రాగూడదు కొడుకుగా అతడికి నేనేమి చేయలేక పోయాను కనీసం అతడు కోరిన విధంగా అతడి గురించి అమ్మ



మనసుకు సంకెళ్ళు

గురించి ఎవరికి చెప్పగూడదను కున్నాను సుదను ప్రేమించినా ఆమెతో గూడా చెప్పలేక పోయాను ఎప్పుడో యాదృచ్ఛికంగా తెలిసినా ఆమె అర్థం చేసుకుంటుందను కున్నాను అదృష్టవశాత్తు పెండ్లికి ముందే ఆమె తత్వం తెలుసుకున్నాను రవి మాటలు సుద గుండెలో గునపాలు చెక్కుతున్నట్లు వున్నాయి

రవి మీరు నన్ను అర్థం చేసుకోలేదు మీ కోసమే మీ ప్రేమ తెలుసుకోవాలనే నేనలా అన్నది హృదయం ఆక్రోశిస్తోంది

సుదకు నామీద ఆశ తొలగాలంటే నేను పెండ్లి చేసుకోడమే మార్గమనుకున్నాను రవి మాటల మధ్యలో నే అడ్డు పడింది ప్రతిమ

కాని మీరు మరో మనిషికి ఆశ పెరుగుతుందని తెలుసుకోలేక పోయారు ఆ మనిషికి మనసు మమత వుంటాయని మరిచారు మీరు పెండ్లి చేసుకోడం వల్ల ఆమె ఆశ తెగలేదు మీ మనసు బంధించబడలేదు అనుకోకుండా ఆమె గొంతులో అతి దీనత్వం చోటు చేసుకుంది పేదరికం ఎదవులు కదల్చ నివ్వదను కున్నారు నన్ను చేసుకున్నారు

ప్రతిమా! బాధగా చూశాడు రవి

నాకా ఆలోచనే రాలేదు తొందరగా పెండ్లి చేసుకోవాలను కున్నాను చేసుకున్నాను

ఇప్పటికి మించిపోయింది లేదు సుదకు నిజం చెప్పండి ఆమె నిజంగా ప్రేమిస్తే మిమ్మల్ని కాదనదు ఆనందంగా స్వీకరిస్తుంది

ప్రతిమా కోపంగా అన్నాడు రవి

నకు మతిపోయిందా? సుద దూరం కావాలని నిన్ను ఏ అగ్రిమెంట్ పెళ్ళో నాటక మాడాలనో చేసుకోలేదు

కాని మీ మనసు సుదది

ఇన్ని తెలిసిన నవు అది తెలుసుకోలేక పోయావు ప్రతిమ మనువు మమతను రేపుతుంది ఆత్మీయత అభిమానం కరువైతే ఆ బంధం బాధ్యతను మరిపిస్తుంది మనిషిని దూరం చేస్తుంది

కావచ్చు కాని మనసొకచోట వూగుతుంటె మరోచోట మమతల పంట పండదు మెల్లని స్వరాన అంది ప్రతిమ

నీ వనేదేమిటో నాకు తెలుసు సుదను ప్రేమించానన్నది ఎంత నిజమో ఇప్పుడు ఆమెను స్నేహితురాలిగా అభిమానించడం తప్ప ఆమెను కావాలనుకోడం లేదన్నది అంత నిజం ఆమె గురించి ఆలోచిస్తూ నలో నువ్వే బాధపడుతున్నావని తెల్సుకున్నాను ఆ బాధ తగ్గాలంటె నేను సుదతో సన్నిహితంగా వుండగూడదు కాని ఆమె మళ్ళ నా కారణంగా మనస్శాంతం కోల్పోతుందేమో నన్న భయం నన్ను ఆమెకు దూరంగా వుండనివ్వడం లేదు ఆమెకు పెండ్లయితే ఆమె దూరమౌతుంది ఈ మాటే ఈ రోజు మోహనరావు గారికి చెప్పాను సుద పెండ్లికి ఒప్పుకోకపోతే ఈ ఆస్పత్రిని నిర్వహించి నేనదేశం నుండే వెళ్ళి పోవాలనుకున్నాను శాంతిలేని జీవితం సాగించే ఓపిక లేదిక నాలో సుదకు సుఖ జీవితం లేకున్నా నాకు అశాంతే రవి మాటలకు ప్రతిమ నిర్లిప్తంగా నవ్వుకుంది


సుదకు ఏడుపే వచ్చింది

రవి తనకోసం నరకాన్నే సృష్టించుకున్నాడు ఇంకా తనకోసం త్యాగం చేస్తానంటున్నాడు ఏడుపు పైకి వుబకకుండా ఆపుకుంటోంది సుద

రవి మీరు నా గురించి ఆలోచించకండి రేపే బాబును తీసుకొని నేను వెళ్ళిపోతాను మీరు సుదను చేసుకోండి నచ్చ చెబుతున్న దానిలా అంది ప్రతిమ

ప్రతిమా! నీకెలా చెప్పాలో తెలియడం లేదు విసుగు ధ్వనించే గొంతుకతో అన్నాడు రవి

మీరేం చెప్పక్కర్లేదు మీరు సుదనెంత అభిమానిస్తున్నారో నాకు తెలుసు నావల్ల మీ జీవితం శూన్యం కాగూడదు ప్రతిమ అర్థింపు స్వరంతో



కారు తలుపు తీసి వేసిన చప్పుడు విన్న అన్నపూర్ణమ్మ గారు గబ గబ మేడదిగి వచ్చి

మీ నాన్నగారు యింకా యింటికి రాలేదురా' అన్నారు గుమ్మంలో అడుగు పెట్టిన కొడుకుతో బేలగా ఫేక్టరి నించి అలసిపోయి ఆలస్యంగా వచ్చిన బాస్కర్ తల్లి మాట విని ఆశ్చర్యంగా

ఎక్కడికి వెళ్లారు? అని అడిగాడు

కుప్పుస్వామి గారిని కలిసి చాలా రోజులైంది వెళ్లి చూసి వస్తానని సాయంత్రమనగా బయలుదేరారు డ్రైవర్ని అడిగితే కుప్పుస్వామి గారి యింటి గేటు దగ్గర దిగిపోయి గంట పోయాక రమ్మని చెప్పేరట గంట తర్వాత వెళితే కుప్పుస్వామి గారిల్లు తాళం వేసి వుందిట' డ్రైవర్కి యేం చెయ్యాలో తెలీక కాస్సేపు చూసి వచ్చేశాడట అన్నారు అన్నపూర్ణమ్మ గారు ఆందోళనగా బాస్కర్ అలసటగా సోఫాలో వాలిపోతూ

నారాయణా' అంటూ డ్రైవర్ని కేక వేశాడు అన్నపూర్ణమ్మ చెప్పిన విషయాన్నే డ్రైవర్ మళ్లీ చెప్పాడు బాస్కర్ తండ్రి రామచంద్రం గారిది చాలా నియమబద్ధమైన జీవితం' అంతా టైము ప్రకారం జరగవలసిందే' ఒక యేడాదిగా ఆయన స్వంత ఫేక్టరిని కొడుకుకి అప్పచెప్పి రిటైర్డ్ జీవితాన్ని గడుపుతున్నారు రంచనుగా ఆరు గంటలకి లేవడం ఒక మైలు నడవడం ఏడు గంటలకి ఒక కప్పు కాఫీ తర్వాత పేపరు చదువుకోవడం సరిగ్గా పదయే సరికి బోజనం చేసెయ్యడం మళ్లీ మధ్యాహ్నం టిఫిను తర్వాత సాయంత్రం వాకింగ్' ఇలా రాత్రి బోజనం రాత్రి పడుకోవడం వగైరా విషయాల్లో యింతదాకా టైము తప్పడం అంటూ జరగలేదు అలాంటిది సాయంత్రం స్నేహితుడిని చూసి వస్తానంటూ బయలు దేరి రాత్రి పదైనా ఆయన యిల్లు చేరక పోవడం అన్నపూర్ణమ్మకే గాక బాస్కర్కి ఆందోళనని కలిగించింది బాస్కర్కి వెంటనే యేం చెయ్యాలో తోచలేదు ఆలోచిస్తూ కూర్చున్న కొడుకుతో అన్నపూర్ణమ్మ గారు

కుప్పుస్వామిగారింటికి ఫోన్ చేసి చూడు' నాకు నెంబరు తీలీలేదు అన్నారు బాస్కర్ లేచి వెళ్లి డైరెక్టరి తీసి పోన్ నెంబరు వెతికి ఫోన్ చేశాడు రెండు నిముషాలు రింగ్ అయిన తర్వాత యెవరో పోన్ యెత్తి హల్లో అన్నారు బాస్కర్ ఆతృతగా

కుప్పుస్వామి గారు వున్నారా? అని అడిగాడు అవతల్నించి

లేరండి నాలుగు రోజుల క్రితం వాళ్ల మేనకోడలు పెళ్లికి అందరూ డిల్లీ వెళ్లారు అని సమాదానం వచ్చింది బాస్కర్ ఆశ్చర్యంగా

మరి మీరు ? అన్నాడు

నేను వాళ్ల పక్కింటి వాళ్ల అబ్బాయిని' రోజూ రాత్రిళ్లు వచ్చి కాస్త పడుక్కో మని తాళం యిచ్చి వెళ్లారు వాళ్లు ఆదివారం బయలు దేరి వస్తారనుకుంటాను

బాస్కర్కి అతనితో మాట్లాడ వలసిందింకేమి లేదనిపించి

థాంక్స్ ' వస్తే రామచంద్రం గారి అబ్బాయి పోన్ చేశాడని చెప్పండి అంటూ పోన్ పెట్టేశాడు అన్నపూర్ణమ్మ గారు ఆతృతగా కొడుకు వైపు చూశారు బాస్కర్

బయపడకమ్మా' కుప్పుస్వామిగారు వూళ్లో లేరట ఆ విషయం తెలిసి ఏకృష్ణమూర్తి గారింటికో శ్యామ సుందర్ గారింటికో వెళ్లి వుంటారు అక్కడే బోజనం చేసేసి వస్తూ వుండి వుంటారు అన్నాడు ఓదార్పుగా ఆ మాటలు తల్లిని వూరడించడానికి అన్నాడు గాని అలా జరిగి వుండదని యిద్దరికీ తెలుసు రామచంద్రం చెప్పాపెట్టకుండా అలా స్నేహితుల యిళ్లకి వెళ్లేరకం కాదు ఒక వేళ అలా వెళ్లాల్సి వచ్చినా బోజనానికి వుండరు ఆయన నియమిత మైన వేళల్లో నియమిత మైన ఆహారం తీసుకునే మనిషి' అన్నపూర్ణమ్మ కళ్లల్లో నీళ్లొక్కటే తక్కువగా వున్నాయి ఆవిడ కొడుకు చేతి మీద చెయ్యి వేస్తూ

బాస్కర్ నాకేమిటో బయంగా వుంది మీ నాన్న అలా యెక్కడికీ వెళ్ళే మనిషి కారు' ఒక వేళ అలా వెళ్లాల్సివచ్చినా నాకు పోన్ చేసి చెప్పకుండా వుండరు అంది బాస్కర్కి బయంగానే వుంది ఇంతదాకా అతనికి యిలాంటి పరిస్థితి

యెదురవలేదు అతను చాలా కాలం తండ్రిచాటు బిడ్డగానే పెరిగాడు తను అధైర్యపడితే తల్లి మరి బెంబేలెత్తి పోతుందని

అమ్మా! ఇవాళ నాకు నువ్వు యింతదాకా కాఫీ యివ్వలేదు అన్నాడు తల్లిని మాటల్లో మరిపించడానికి పేక్టరినించి యే వేళకి వచ్చినా వస్తూనే తల్లి చేతి కాఫీతాగడం బాస్కర్‌కి అలవాటు బాస్కర్ అలా అనగానే అన్నపూర్ణమ్మ

అయ్యో! మరిచేపోయాను ఇవాళేమిటో నా మనసు మనసులో లేదు అంటూ వంటింటి వైపు నడిచింది ఎంత అయిశ్వర్యమున్నా పనివాళ్ళున్నా ముగ్గురికే గదా అంటూ వంటా వార్పూ ఆవిడే స్వయంగా చేస్తుంది తల్లి అటు వెళ్ళగానే బాస్కర్ నిట్టూరుస్తూ డైరెక్టరీలో కృష్ణమూర్తి గారి నెంబరు వెతికి ఫోన్ చేశాడు క్లబ్బు పక్కే అయిన కృష్ణమూర్తిగారు అదృష్టవశాత్తూ యింట్లోనే వున్నారు విషయం తెలియగానే

డోంట్ వర్రీ మై బాయ్! నేనిప్పుడే వస్తాను వచ్చేటప్పుడు శ్యామ్ వాళ్ళింటికి వెళ్ళి చూసి వస్తాలే! వాళ్ళకి ఫోన్‌లేదు అమ్మని కంగారు పడవద్దని చెప్పు అన్నాడు ఆయన ఆ మాట అనగానే బాస్కర్‌కి కొంచెం ధైర్యం వచ్చినట్లనిపించింది ఎందుకో అతనికి ఆ పరిస్థితికి తను వంటరిగా యెదుర్కోలేననిపించసాగింది కృష్ణమూర్తిగారు రామచంద్రంలాగ లక్షాధికారి కాకపోయినా వూళ్ళో చాలా పలుకుబడి కల వ్యక్తి అవతల పోలీసు కమీషనరు దగ్గర్నుంచి ఇవతల స్మగులర్ల దాకా ఆయన పరిచయస్తులేనని చెప్పుకుంటూ ఉంటారు అన్నపూర్ణమ్మ కాఫీ తసుకు వచ్చి కొడుకు చేతికి అందిస్తూ వుండగా గడియారం పదకొండు గంటలు కొట్టింది ఆ శబ్దం వింటూనే అన్నపూర్ణమ్మ వెక్కి వెక్కి ఏడుస్తూ సోఫాలో కూలబడిపోయింది

* * * *

కృష్ణమూర్తిగారితో పాటు శ్యామసుందర్ ఆయన బార్య వచ్చారు పనివాళ్ళు గూడా యిళ్ళకి వెళ్ళకుండా గుస గుసలాడుతూ అక్కడే తచ్చాడుతున్నారు తల్లిని ఓదార్చడానికి శ్యామసుందర్ భార్య రావడం చేత బాస్కర్‌కి కాస్త మనసు కుదుటపడినట్లయింది పైగా కృష్ణమూర్తిగారు వస్తూనే పరిస్థితిని తన అదుపులోకి తీసుకున్నారు రాగానే డ్రైవర్ని తెలిసిన వాళ్ళిళ్ళకి పంపించి ఫోన్‌లు వున్న స్నేహితులకి చుట్టాలకి ఫోన్‌లు చేసి రామచంద్రంగారు యెక్కడికి యెవరింటికి వెళ్ళలేదని ఖచ్చితంగా నిర్ధారించుకుని కృష్ణమూర్తిగారు ఆఖరి ప్రయత్నంగా పోలీసు కమీషనర్‌కి ఫోన్ చేశారు ఆయన విషయమంతా విని తను యెంక్వయిరీ చేయిస్తాననీ మరో గంటలో పలతనే ఫోన్ చేస్తాననీ చెప్పాడు పోలీసువాళ్ళ విషయం తెలిసేదాకా వూరికే కూర్చోవటం ఎందుకని కృష్ణమూర్తిగారు శ్యామసుందర్ని ఫోన్‌కి కాపలా పెట్టి ... [illegible]

"ఆఖరి క్షణాలు"

తీసుకుని కుప్పుస్వామి గారింటికి బయలుదేరారు కుప్పుసామిగారింటికి వెళ్ళి వాళ్ళు కొత్తగా తెలుసుకున్నదేమి లేదు అక్కడ కాపలా పెట్టుకున్న ఎక్కింటి అబ్బాయే కళ్ళు నులుముకుంటూ తలుపు తీశాడు ఆ కుర్రాడు రాత్రి ఎనిమిది తర్వాతవచ్చి వుండటం చేత సాయంత్రం రామచంద్రంగారు అటు వచ్చారో లేదో అతనికి తెలియలేదు కుప్పుస్వామి గారింట నించి ఓ అర కిలో మీటరు నడిస్తే గాని షాపులూ గట్రా వున్న సెంటరు రాదు ఒకవేళ రామచంద్రంగారు టాక్సీ కోసం అంత దూరం నడిచి వచ్చి యే యెక్సిడెంట్‌కో గురవలేదు గదా? అన్న ఆలోచన వచ్చి కృష్ణమూర్తిగారు చుట్టూ చూశారు కాని అర్థరాత్రి అవటం చేత వీధులన్నీ నిర్మానుష్యంగా వున్నాయి చేసేది లేక ఇద్దరూ యింటికి తిరిగి వచ్చేసరికి శ్యామసుందర్ కమీషనర్‌గారు ఫోన్ చేశారని రామచంద్రంగారి ఫోటో కావాలంటే డ్రైవర్ చేతికియిచ్చి పంపించానని చెప్పాడు బాస్కర్‌కి తల్లిలాగ గట్టిగా, యేడవాలనుంది దుఃఖం గుండెల్లోంచి యెగదన్నుకు వస్తోంది గాని అతనికి యేడుపు రావటం లేదు అందరూ యేవో తోచిన మాటలు చెప్పి తల్లీకొడుకులని

ఓదారుస్తున్నారు శ్యామసుందర్ బార్య కాఫీలు కలిపించి అందరికి సప్లై చేసింది కాఫీలు తాగుతుండగా మళ్ళీ ఫోన్ రింగ్ అయింది కృష్ణమూర్తిగారు కాఫీ కప్పును పక్కకి పెట్టి వెళ్ళి ఫోన్ తీశారు అందరూ ఆతృతగా ఆయన వైపు చూడసాగారు ఆయన

హల్లో! ఆఁ! ఆహా! అలాగ! ఇప్పుడే బయలుదేరుతాం! అంటూ పొడి మాటలు మాట్లాడుతూ వుండటం చేత అవతలివాళ్ళు యేం చెప్తున్నారో యెవరికి తెలియలేదు కృష్ణమూర్తిగారు ఫోన్ క్రెడిల్ చెయ్యగానే బాస్కర్ ఆతృతగా

అంకుల్! ఏమైనా ఇన్ఫర్మేషన్ తెలిసిందా? అని అడిగాడు కృష్ణమూర్తిగారు తల అడ్డంగా వూపుతూ

ఏం తెలియలేదట మనం పోలీస్ స్టేషన్‌కి వెళ్ళాలి ఆయన గురించి యింకా వివరాలు కావాలట బయలుదేరు బాస్కర్! అంటూ బాస్కర్‌ని తొందరపెట్టాడు తమతో డ్రైవర్ని గూడా ఆయన రానివ్వలేదు కారు ఎందుకైనా అవసరం వస్తుంది అంటూ బాస్కర్‌వాళ్ళ కారుని అక్కడే వదిలి ఆయన తన కారులో బయలుదేరారు కారు డ్రైవ్ చేస్తున్న ఆయన యిల్లు దాటి కొంత దూరం వెళ్ళేదాకా మౌనంగా వుండిపోయారు కారుని అనువుగా వున్న ఒక చోట తసుకువెళ్ళి రోడ్డు వారగా ఆపుతూ ఆయన

బాస్కర్! ఒక్కొక్కసారి చిన్నవాళ్ళైనా పెద్దవాళ్ళకి ధైర్యం చెప్పాల్సిన పరిస్థితులు వస్తూ వుంటాయి ఇప్పుడు నీకు అలాంటి పరిస్థితే యెదురైంది మనం పోలీస్ స్టేషన్‌కి వెళ్ళటం లేదు మార్చురీకి వెళుతున్నాం మనం యిచ్చిన ఫోటో ని బట్టి మీ నాన్నగారి శవాన్ని గుర్తుపట్టారట నువ్వు గుండె రాయి చేసుకుని మీ అమ్మగారిని ఓదార్చాలి అన్నారు బాస్కర్ మెదడు మొద్దుబారి నట్టయిపోయింది అంతదాకా కంఠంలో సుళ్ళు తిరుగుతున్న దుఃఖం ఆనకట్ట తెంచుకున్న నదిలా బయటపడిపోయింది అంకుల్! అంటూ భోరున యేడుస్తూ కృష్ణమూర్తిగారి భుజం మీద వాలిపోయాడు అతనిఆవేగం తగ్గేదాకా కృష్ణమూర్తిగారు ఏం మాట్లాడలేదు ఓదార్పుగా అతని భుజం తడుతూ మౌనంగా వుండిపోయారు రెండు నిముషాల తర్వాత తేరుకుని కళ్ళు తుడుచుకుంటూ బాస్కర్

కాని అంకుల్! నాన్నగారు సాయంత్రందాకా బాగానే ఉన్నారు ఎవైనా ఏక్సిడెంటు అయి ? అంటూ మాట పూర్తిచెయ్యలేనట్లు ఆగిపోయాడు

కాదు హార్ట్ యెటాక్ అని డాక్టర్ అన్నాడట ఏం జరిగింది, ఎలా జరిగింది అన్నది మనం అక్కడికి వెళితేగాని తెలియదు అంటూ కృష్ణమూర్తిగారు కారు స్టార్ట్ చేశారు మార్చురీకి వెళ్ళి తండ్రి శవాన్ని చూడగలనా చూసి తట్టుకోగలనా అనుకున్న బాస్కర్ చిత్రంగా యెటువంటి స్పందనా లేని మనసుతో తల్లిని బట్ట కప్పివున్న తండ్రి శవాన్ని చూశాడు గుర్తుపట్టి సంతకాలు పెట్టమన్న కాగితాల మీద సంతకాలు పెట్టాడు నేలమీద పడి పొర్లి పొర్లి ఏడుస్తున్న తల్లిని చూసేదాకా మొద్దుబారి పోయిన అతని మనసు తేరుకోలేదు రెండు చేతులతో మొహం కప్పుకుని సోఫాలో కూలబడిపోయిన అతని చెవులకి

కుప్పుస్వామి గారింటికి వెళ్ళి ఆయన వూళ్ళో లేడని తెలుసుకుని టాక్సీ కోసం సెంటర్‌కి వస్తూ దారిలో గుండె నెప్పి వచ్చి పడిపోతే చెప్పులు కుట్టుకునే కుర్రాడెవరో నోట్లో నీళ్ళు పోశాడట దురదృష్టం కాకపోతే యెప్పుడూ జేబులో పర్సు పెట్టుకు తిరిగే మనిషి యివాళ పర్సు యింట్లో మరిచిపోవాలా? ఆఖరికి అలా రోడ్డు మీదచెప్పులు కుట్టుకునే వాడి చేతిలో ప్రాణాలు వదిలిన ఆయన శవం యెవరిదో తెలియక వీళ్ళు పోలీసులకి తెలియజేసేదాకా అనాధ శవంలాగ ఆస్పత్రి శవాల గదిలో పడుందట! పార్వతీదేవిలాంటి బార్య శ్రీరామచంద్రుడంతటి కొడుకు కుబేరుడంతటి అయిశ్వర్యంవున్నా అనాధలాగ నడిరోడ్డు మీదమరణం ఆయనకి తప్పిందికాదు చూశావా? అందుకే మనిషి జీవితం అంతాగడవటం ఒక ఎత్తూ ఆఖరి క్షణాలు గడవటం ఒక ఎత్తూ అన్నారు ఈలగా ఎవరి మాటలో వినిపించసాగాయి ☐

ప్రశ్నావళి



-కె.రామలక్ష్మి

బి ఎల్ రాజమండ్రి

★ రామలక్ష్మిగారూ ఆంధ్రలో ఇన్ని రేడియో స్టేషనులు ఉన్నాయి కదా? వీటివల్ల ఉపయోగం ఏమిటి?

● మీరు విన్నా వినకపోయినా అవి ప్రభుత్వానికి ప్రచారం చేస్తాయి రాబడి తెస్తాయి అయినా ఆంధ్రలో సినిమా పాటలు వినడానికేగా చెవి కోసుకుంటారు! ఎందుకని అడుగుతారేం?

కె ఆర్ ఆర్ సికింద్రాబాదు

★ కాలాన్ని నెట్టుకు రావడమే గగనమై పోతూంది

● కాలాన్ని నరక గలది పని మాత్రమేనని వినలేదా ఏదో పని చేస్తూంటే - సరి

జి ఆర్ నారాయణపేట

★ అఖండ భారతదేశం అమెరికాను అధిగమించేదెప్పుడు?

● దేల్లో? జనాభారిత్యానా? యితరత్రానా?!

ఎస్ ఎస్ నాగర్‌కర్నూలు

★ అక్కయ్యా కళాశాలలో కో ఎడ్యుకేషన్ చదివే విద్యార్థినీ విద్యార్థులపైమి అభిప్రాయం?

● ఒకరినొకరు అర్థం చేసుకుంటూ సహ జీవనాన్ని సదవగాహనని పెంపొందించుకోడానికి కో ఎడ్యుకేషన్ నిజానికి నాంది కాని మన దురదృష్టం సినిమాల ధర్మంవల్ల విద్యార్థినీ విద్యార్థులని అసహజ కలాపాలతో అసహ్యంగా చూపిస్తున్నారు

డి హెచ్ ఆర్ సికింద్రాబాదు

★ మహిళలు మెచ్చిన చిత్రం అంటే ఏమిటి?

● ఆడదాన్ని బానిసగానో బానిస మనస్తత్వం కల దానిగానో అందుకు భిన్నంగా ప్రవర్తిస్తే సక్కుబాయి కష్టాలు పడి తీరే దాని లాగానో చిత్రీకరించే చిత్రాలన్న మాట భర్తని పొమ్మన్నా వుస్తెలు గౌరవించే ఉదాత్త శీలవతి కథలన్న మాట!

రాజు, నారాయణపేట

★ ప్రతిమగవాడు జీవితాంతం బ్రహ్మచారిగా వుంటానని నిర్ణయించుకుంటే అప్పుడు ఆడపిల్లల గతి ఏమవుతుంది?

● బాగుపడుతుంది - స్వంత కాళ్ళ మీద నిలబడడానికి ప్రయత్నం చేస్తారు

★ మీ ప్రశ్నావళి విలువ ఎంత?

● అమూల్యం అన్నమాట విన్నారా?!

రామనాద్, పెదకాకాని

★ కొందరి దుష్ప్రవర్తన వల్ల గాని, కొందరి చెప్పుడు మాటలు విని గాని భర్తలను వదిలి వెళ్ళే ఆడవారిని ఏమనాలి?

● అంత ధైర్యం కూడానా?! నిజంగా బ్రతకడానికి కాస్త ధైర్యం వుంటే యీ సంసారాల్లో నూటికి అరవై మందికి పైగా యిళ్ళు వదిలి పారిపోతారు!!

కె బి ఆర్ టాటానగరు

★ చదువుకుందామంటే డబ్బులేదు ఎక్కడైనా పని చేస్తే అది తిండికే చాలడం లేదు నేను చదువుకోవడం ఎలా?

● మనసుంటే మార్గం అదే దొరుకుతుంది సంపాదించుకుంటూ చదువుకోడం యీ రోజుల్లో అంత కష్టం కాదు సాయంత్రం కాలేజీలున్నాయి కరస్పాండెన్సు కోర్సులున్నాయి ఉద్యోగులివేం అక్కర లేకుండా ప్రయివేటుగా కట్టుకుందుకు అవకాశాలున్నాయి నిజంగా చదువుకోవాలని వుంటే - కాస్త కష్టమైనా భరించే ఓర్పు అలవాటు చేసుకోవాలి

ఎన్ ఎస్ పి పొద్దుటూరు

★ చిన్నతనంలో అన్నదమ్ముల మధ్య ప్రేమ, అనురాగం వుంటుంది పెద్దవాళ్ళయాక అవి కనిపించవేం?

● పెద్దయ్యాక - ఎవరికి వారి బాధ్యతలు పెరిగిపోతాయి తేడాలు వస్తూండడం సహజమే సంస్కారం కొన్ని చోట్ల వీటి లేమిని కప్పుతుంది అది లేనిచోట్ల - కొట్లాటలు బయటపడతాయి

ఎ వి ఓ ఆర్ కొమరగిరి

★ కె రా గారూ మీ కలం పోటు విలువ ఎంత?

● నేను కలంతో రాయను చేతినిండా ఇంకూ గట్రా అవడం నా కసహ్యం

ఎమ్ సి సి నల్గొండ

★ మిమ్మల్ని గౌరవంగా పిలవాలో చనువుగా పిలవాలో తెలియదు సమాధానాలు యిస్తున్నారు వ్యక్తిగతంగా సమాజానికి ఏం చెయ్య దల్చుకున్నారు?

● ఎలా పిలిచినా ఫరవాలేదు

ఇక సమాజాని కేం చెయ్యను? నేను సహితం ఒక బర్డెనై బాద పెట్టను - చాలదా?

★ మీకు అంత విజ్ఞానం ఎలా వచ్చింది?

● విజ్ఞానమా? దాని స్పెల్లింగే యింకా రాలేదు అజ్ఞానం ఒప్పుకోవడమేనే విజ్ఞానం అంటే అనేవాడు మా పెద్ద మామయ్య అందుకే బ్రతికి పోయానని ధైర్యంగా వుండకల్గుతున్నా

కె ఎస్ హైదరాబాద్


★ నేను బి ఎస్ సి చదువుతున్నాను యింకా చదవాలని వుంది మా వాళ్ళు పెళ్ళి చేయాలంటున్నారు

● మీకు నిజంగా పై చదువులపై అంత మక్కువ వుంటే ఆ సంగతే మీ వాళ్ళకి గట్టిగా చెప్పండి సంబంధం కుదిరేదాకా చదువు సాగిస్తానన్ దోరణిలో పడకండి

డి వి ఆర్ సికింద్రాబాదు

★ కష్టాలు ఎందుకంత కృంగతీస్తాయి?

● సుఖాల మెరుపులు మరిచిపోతాం - అతి తొందరగా కాని కష్టాలు - శాశ్వతంగా వున్నట్టనిపిస్తుంది యివి తరగవా అన్న బాధ కృంగ తీస్తుంది అంతే సుఖాల్లాగే కష్టాలూ వెళ్ళిపోతాయన్న ధైర్యం తెచ్చుకోవడం అవసరం □



సీరియల్

చైతన్య స్వరూపం

కంచుమర్తి వెంకటేశ్వర రావు

(గత సంచిక తరువాయి)

హారిత చాలా తెలివైంది

గోపాలరావు నవ్వుతూ చూడు హరితా ఆమె ఈ హత్య చేయలేదని నీ నమ్మకం ఇంతవరకూ నీవు సేకరించిన వివరాలను కోర్టుకు తెలియజేసి నీ తెలివి తేటలతో ఆమె హత్య చేయలేదని నిరూపిస్తే నీ పెళ్ళి ఖర్చంతా నేను భరిస్తాను మీ డాడి చేత ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టించకుండా నా కోడలుగా తెచ్చుకుంటాను

హరితకూడా నవ్వేసింది

ఎలాగూ నిశ్చయం చేసారు కదా సింపుల్‌గా దండలు వేయిస్తారేమో!

నో నో గ్రాండ్‌గా చేస్తాను ఒకే!

థాంక్ యూ వెరీమచ్ అంకుల్ రేపు ఉదయం మీరు నన్ను గాయత్రి దగ్గరకు తీసుకెళ్ళాలి

ఎందుకని అడగలేదు

సరే అన్నాడు గోపాలరావు

హరిత ఆంటీకి చెప్పి బయటకు వస్తుంటే గేటువరకు వచ్చిన గోపాలరావు హరితా ఈ రోజు నీకొక కొత్త విషయం తెలుస్తుంది అది తెలియగానే నువ్వెలా ఫీలవుతావో మరి

హరిత ఆగి వింతగా చూసింది

గోపాలరావు నవ్వుతూ ఇంటికెళ్ళు తెలుస్తుందన్నాడు

* * * *

ఇంట్లోకి అడుగు పెట్టగానే ఎదురుగా కనిపించిన దృశ్యం కలా? నిజమా అనిపించింది హరితకు డాడీ సోఫాలో కూర్చుని తదేకంగా ఆల్బమ్‌నే చూస్తున్నాడు అతని కళ్ళల్లో నీళ్ళు

డాడీ

హరిత పిలుపుతో ఉలిక్కిపడ్డాడు

ఆల్బమ్ మూసేసాడు

డాడీని ఎప్పుడూ ఆ స్థితిలో చూడలేదు హరిత

డాడీ మీరెందుకో బాధపడుతున్నారు

లాలనగా అడిగింది హరిత

హరితా నేను చెప్పేది వింటే నువ్వు భరించగలవా? భరించి నన్ను అసహ్యించుకుంటావా?

డాడీ నా గురించి మీరు అహర్నిశలూ కృషి చేసారు తల్లిలేని లోటును కనిపించకుండా కంటికి రెప్పలా చూసుకుంటున్నారు అటువంటిది మిమ్మల్ని ఎలా అసహ్యించుకుంటాను చెప్పండి డాడీ మీరు ఎందుకంతగా బాధపడుతున్నారు?

నువ్వు నన్ను క్షమించవేమోనని భయపడుతున్నాను హరితా

డాడీ పిల్లలు తప్పు చేస్తే పెద్దలు దండిస్తారు కానీ పెద్దలు తప్పు చేస్తే వాళ్ళ పశ్చాత్తాపమే క్షమిస్తుంది

హరితా ఏ స్వరూపగారి గురించి నువ్వింతగా కృషి చేస్తున్నావో ఏ స్వరూపగారినైతే శిక్షనుండి తప్పించాలని ప్రయత్నిస్తున్నావో ఆమె ఎవరో కాదమ్మా నిన్ను కన్నతల్లి నీకు జీవితాన్ని ప్రసాదించిన మాతృమూర్తి ఈ మూర్ఖుడి భార్య!

కొయ్యబారి పోయింది హరిత

డాడీ చెప్పేది నిజమా అబద్ధమా?

స్వరూపగారి కథలోని భార్గవ అమ్మాయిల జీవితాలతో ఆడుకున్న రాక్షసుడు

నో నో నేను నమ్మను డాడీ నా తండ్రి భార్గవమూర్తి మనుష్యుల్ని ప్రేమించి అభిమానించే సహృదయం గలవాడు

అంది వెక్కి వెక్కి ఏడుస్తూ

చెప్పాను కదమ్మా నువ్వు భరించలేవని ఆ భార్గవను నేనే భార్యను మానసికంగా అనేక రకాల బాధలకు గురి చేసిన దుర్మార్గుడైన భర్తను నేనే వయసులో అమ్మాయిల శీలాలతో ఆడుకున్న ఆ రాక్షస భార్గవను నేనే

అని ఆల్బమ్ చూపించాడు

ప్రతి ఫోటోలోను భార్గవ ప్రక్కన స్వరూప

భార్గవమూర్తి - స్వరూప

ఇన్నాళ్ళూ నీకు చెప్పకుండా గుండెల్లోనే దాచుకున్నాను చెప్పితే నన్ను నీవు కూడా అసహ్యించు కుంటావేమోననే భయంతో చెప్పలేక పోయాను ఎప్పటికైనా నా భార్య నా దగ్గరకు వస్తుందనే ఆశతో బ్రతుకుతున్నాను ఆ రోజే నీకంతా చెప్పాలనుకున్నాను కానీ మరోలా జరిగింది ఈ రోజు నీ తల్లి దోషిగా అందరిముందు నిలబడింది నీకు తెలియకుండానే నీ తల్లికి శిక్షపడకుండా చేయాలనే పట్టుదలతో కష్టపడుతుంటే ఈ నిజం చెప్పకుండా ఉండలేక పోతున్నాను

డాడీ నాకంతా అయోమయంగా ఉంది

హరిత డాడీను హత్తుకు పోయింది

భార్గవమూర్తి లాలనగా తల నిమిరాడు

అతను ఇలా చెప్పాడు

డబ్బు మదంతో ఆడపిల్లల వెంట పడడం వాళ్ళను నా దార్లోకి తెచ్చుకోవడం ఇవీ నా దురలవాట్లు సీత జీవితంలో ప్రవేశించడంతో నా పతనానికి దారి నేనే చూసుకున్నాను

మీ అమ్మ రంగంలోకి దిగడంతో నేను జైలు పాలయ్యాను ఒక విధంగా మంచికే అయింది మీ అమ్మ అలా ప్రవర్తించి ఉండకపోతే నేను మనిషిగా మారేవాడిని కాదు అయితే నన్ను జైలుకు పంపిస్తూనే విడాకులిచ్చింది

జైలులో ఉన్న కొద్ది రోజుల్లోనే నాలో మార్పు వచ్చింది

మనిషిగా బ్రతకాలి

నా స్వరూపను క్షమించమని అడగాలి

పిల్లలతో సుఖమయ జీవితం గడపాలి

ఇలా ఎన్నో

కానీ మీ అమ్మలో ఎటువంటి మార్పు రాలేదు

విడాకులను ఉపసంహరించుకోమని ఎన్నో విధాలుగా బ్రతిమాలేను ప్రాధేయపడ్డాను ఎవరు ఎవర్ని ఎలా తీర్చి దిద్దుతారని పందెం వేసాను చాలెంజ్‌గా తీసుకోమని లెటరు రాసాను

నీ కోసమైన పట్టుదల తగ్గించుకుంటదనే ఆశతో అలా చేసాను కానీ మీ అమ్మ కూడా ఆ చాలెంజికి నిలబడింది

జరిగిన కథ–10 స్వరూప కొడుకు కిరణ్‌కి తల్లి అంటే ప్రాణం పరాంకుశం కిరణ్‌కి త్రాగుడు అలవాటు చేస్తాడు త్రాగుడేకాక అమ్మాయిలతో షికార్లు కూడా ప్రారంభిస్తాడు కిరణ్ కొడుకు చేత ఒక ఫ్యాన్సీ షాపు తెరిపిస్తుంది స్వరూప ఆ ఫ్యాన్సీ షాపులో సేల్స్ గర్ల్‌గా చేరుతుంది గాయత్రి. ఆ అమ్మాయంటే స్వరూపకి అభిమానం ఒక రోజు గాయత్రి వచ్చి షాపులో పని మానివేస్తున్నానని చెప్పిన మాట విని స్వరూప ఆశ్చర్యపోతుంది కిరణ్ గాయత్రిని మానభంగం చేయడానికి ప్రయత్నిస్తున్న సమయంలో చూసిన తను కిరణ్‌ని చంపేశానని హరితతో చెప్తుంది స్వరూప కాని హరిత నమ్మదు

నీతో మరో ఊరు మజిలీ

ఎప్పుడయితే మీ అమ్మ నన్ను కాదని దూరంగా ఉండిపోడానికి నిశ్చయించుకుందో అప్పటి నుండి మా అమ్మా నాన్న నన్ను మళ్ళీ పెళ్ళి చేసుకోమని బలవంతం చేసారు అయితే నేనా పని చేయలేకపోయాను ఎప్పటికైనా మీ అమ్మ నా దగ్గరకు వస్తుందనే ఆశ

రెండు నెలలకొకసారయినా మీ అమ్మను చాటుగా చూసేవాడిని ఇది మీ అమ్మకు తెలియని నిజం

నా ధ్యేయం ఒక్కటే

నిన్ను బాగా చదివించి ఆ తల్లికి సమానురాలిగా తీర్చిదిద్దడం ఎప్పుడో ఒకప్పుడు తెలిస్తే నిన్ను చూసి మీ అమ్మ గర్వంతో పొంగి పోవాలన్నదే నా కోరిక

నీవు ఎమ్మే ఎల్ ఎల్ బి పాసయింతర్వాత ఈ ఊర్లో ప్రాక్టీసు పెట్టమన్నాను ఎందుకని అడిగావు తెలిసిన వాళ్ళుంటారని చెప్పాను అది ఒక కారణమయితే మరొకటి ఉంది కొందరి ద్వారా తెలుసుకున్నాను కిరణ్ అంటే మీ తమ్ముడు వలన మీ అమ్మ మానసికంగా బాధపడుతుందని హిమాలయ పర్వతమంత వ్యక్తిత్వం ఔదార్యం పట్టుదల ఉన్న మీ అమ్మ రోజు రోజుకి బెంగతో చిక్కిపోతుంది చాటుగా చూసి ఎంతో బాధపడితిని

మీ అమ్మను దగ్గరకు తీసుకుని ఓదార్చాలని నా మనసెంతో తొందరపడినా నిగ్రహించుకున్నాను

ఒక రోజు ఓ పెళ్ళికి వెళ్ళాను

అక్కడ మీ అమ్మ కనిపించింది

ఆ సమయంలో నన్ను చూసి మీ అమ్మ సంతోషిస్తుందను కున్నాను కానీ ఛాలెంజ్‌కు కట్టుబడిపోయిన మీ అమ్మ ఒకే ఒక్క మాట అడిగింది నిన్ను చూపించమని

పాపను చూడాలని నా మనసు తపిస్తుంది ఒక్కసారి చూపించండి అని ఏడుస్తూ అడిగింది

స్వరూపా! పాప నీలా బుద్ధిమంతురాలిలా చదువుతుంది లా చదివింది పెద్ద లాయరయింది అని గర్వంగా చెప్పాలనుకున్నాను

అయితే చెప్పలేక పోయాను

మా మధ్య ఛాలెంజ్ వారధిగా ఉంది

గెలుపు ఓటమి

కానీ జరిగిందేమిటి?

నిన్ను చదివించి అందరిచే మెప్పు పొందే స్థాయికి తీసుకొచ్చి గెలిచానని తృప్తి పడ్డా నా కొడుకు నా మార్గంలో నే నడిచి తల్లిని మానసిక క్షోభకు గురి చేసాడనే విషయం తెలుసుకుని కృంగిపోయాను

బాబు అలా తయారు కావడానికి నేనే కారణమంది మీ అమ్మ మా నాన్నగారు బాబును మచ్చిక చేసుకుని త్రాగుడు అలవాటు చేయించారు నా గెలుపుకోసం నేను మా నాన్నగారితో ఈ నాటకం ఆడించానని దెప్పి పొడిచింది నిజానికి మా నాన్నగారు అలా చేసారన్న సంగతి మీ అమ్మ చెప్పేవరకు తెలియదు ఇది చెప్పినా వినే స్థితిలో లేదు

ఒకప్పుడు నేను

ఇప్పుడు కొడుకు

మీ అమ్మను హింసిస్తూనే ఉన్నాం

జీవితంలో ఎన్నో ఎన్నో ఎదురు దెబ్బలు తింది

ఇలా జరగడానికి కారణం నేనే

ఇప్పుడు నా కొడుకు చనిపోయాడు

భార్య జైలుపాలయింది

హరితా ఇదంతా విని నన్ను అసహ్యించుకోవద్దు పిల్లల భవిష్యత్తు కోసం ఇద్దరం అటూ ఇటూ విడిపోయాం మమ్మల్ని మీరే కలపాలి నువ్వు నీ తెలివి తేటలతో నా స్వరూపను శిక్షనుండి తప్పించు హరితా

హరిత చేతులు పట్టుకుని ఏడ్చేసాడు భార్గవమూర్తి చిన్న పిల్లాడిలా

* * * *

ఆ మర్నాడు

హరిత గోపాలరావుగారిని తీసుకుని గాయత్రి ఇంటికి వెళ్ళింది ఆ సమయంలో గాయత్రి తండ్రి చిన్న కొడుక్కి లెసన్స్ చెబుతున్నాడు పెద్ద కొడుకు పేపరు చదువుతున్నాడు అతను డిగ్రీ సెకండియర్‌లో ఉన్నాడు

రాఘవేంద్ర తలెత్తి చూసాడు

డిఎస్‌పి గోపాలరావు గురించి రాఘవేంద్రకు తెలుసు

రెండ్రోజుల క్రితమే గాయత్రి జరిగిందంతా చెప్పింది ఏ సమయంలోనైనా స్వరూప కేసు గురించి వివరాలు సేకరిస్తున్న లాయర్ హరిత వస్తుందనీ తెలుసు

రాఘవేంద్ర గారూ మా హరిత గాయత్రితో మాట్లాడాలని వచ్చింది అన్నాడు గోపాలరావు

ఇంతలో గదిలోంచి వచ్చింది గాయత్రి

గాయత్రి హరితకు నమస్కారం పెట్టింది

గాయత్రి హరితను లోపలకు తీసుకెళ్ళింది

ఖరీదైన వస్తువులు లేకపోయినా గది నీటుగా ఉంది టేబిలు ముందు రెండు కుర్చీలు టేబిలు మీద పుస్తకాలు

హరితను కూర్చోమని చెప్పి గాయత్రి వంట గదిలోకి వెళ్ళి కాఫీ చేసి బయట ఉన్న గోపాలరావుగారికి నాన్నకు ఇచ్చి రెండు కప్పులతో లోపలకు వచ్చింది

కాఫీ తీసుకున్న తర్వాత అసలు విషయానికి వచ్చింది హరిత

మీతో ఒక ముఖ్యమైన విషయం మీద మాట్లాడ్డానికి వచ్చాను మీకు బాధ కలిగించే సంగతయినా అడగడం తప్పనిపించడం లేదు తప్పడం లేదు కూడా

స్వరూపగారి కేసు గురించేనా?

అవును

గాయత్రికి అంతా అర్థమైంది

కోర్టులో సాక్ష్యం లేకుండా ఏ కేసుకూ బలం ఉండదు తనే హత్య చేసా నని స్వరూపగారు చెబుతున్నారు అయితే ఎలా జరిగింది చెప్పలేదు హత్య జరిగిన



చైతన్య స్వరూపం

సమయంలో మీరున్నారు అంటే అక్కడ జరిగిందంతా మీకు తెలుసు హత్య స్వరూపగారే చేసారా ? అని ఆగింది హరిత

గాయత్రి మాట్లాడ లేదు

చెప్పండి గాయత్రిగారూ మీరేం భయపడవద్దు మీకు ఎటువంటి ప్రమాదం రానియ్యను అంది

గాయత్రి కళ్ళముందు ఆనాటి సంఘటన మెదిలింది

ఆ హత్య స్వరూపగారు చేయలేదు

ఆ ఒక్క ముక్కే అంది గాయత్రి

అదే కావాలి హరితకు

ఎవరు చేసారు ఎందుకు చేసారు?

చూడండి హరితగారూ రేపు కోర్టులో కదా నేను చెప్పవలసింది అప్పుడు చెబుతాను మీ ప్రశ్నకు జవాబు

సరేనంది హరిత

బయటకు వస్తుంటే అడిగింది గాయత్రి

స్వరూపగారి గురించి మీరెందుకంత ఇంట్రెస్టు చూపిస్తున్నారో తెలుసుకోవచ్చా

ఆ తల్లికి కూతురును గనుక

అనేసి గబగబ బయటకు వచ్చింది గోపాలరావుతో

*　　*　　*　　*

కొడుకును హత్య చేసిన తల్లి!

తాటికాయంత అక్షరాలతో పేపర్లు పబ్లిసిటి చేయడం ఆ కేసు పూర్తి వివరాలకు జడ్జిగారు వారం రోజులు గడువివ్వడం చాలా మందికి తెలిసింది

జడ్జిమెంటు ఈ రోజు

కోర్టు కిటకిట లాడుతుంది

బోనులో నిలబడింది స్వరూప

జడ్జిగారు ఆమె వైపు చూసారు

చూడమ్మా మీ కొడుకును మీరే హత్య చేసినట్లు చెప్పారు అయితే అందుకు కోర్టువారికి తెలియ జేయవలసిన వివరాలను తెల్పడానికి వారం రోజుల గడువు పూర్తయింది మీరు చెప్పగలరా? లేదా మీ తరపున లాయరుతో చెప్పిస్తారా?

ఆ మాటకు హరిత లేచింది

యువరానర్ మీ పర్మిషనుపై స్వరూపగారి గురించి వివరాలను సేకరించాను వాటిని కోర్టువారికి తెలియ జేయడానికి అనుమతి ఇవ్వవలసిందిగా కోరుతున్నాను

యస్ ప్రొసీడ్

హరిత స్వరూపగారు చెప్పిన కదంతా పూర్తిగ చెప్పింది అందరూ ఆసక్తిగా విన్నారు

అప్పటికే స్వరూపను జాలిగా చూడడం మొదలు పెట్టారు రియల్లీ గ్రేట్ మదర్ అనుకున్నారు చాలా మంది

యువరానర్ పిల్లల భవిష్యత్తు కోసం దేశానికి ఉత్తమ పౌరులను అందివ్వాలనే ఆశయం కోసం భర్తకే విడాకులిచ్చి ఒంటరిగా బ్రతికారు ఈ స్వరూపగారు భర్త దుర్మార్గుడు ఆడపిల్లల జీవితాలతో ఆడుకునే నయవంచకుడని తెల్సుకుని అతని నీడ కూడా పిల్లల మీద పడరాదని శాసించింది ఈ తల్లి

భార్యను తన దారిలోకి తీసుకు తెచ్చుకోవాలనే ఆశతో స్వరూపగారి అమ్మాయిని తీసుకొనిపోయి ఎవరు దగ్గర ఎలా పెరుగుతారనే ఛాలెంజి చేసి ఆమెను మరింత క్షోభపెట్టాడు ఈమె భర్త

కొడుకును పెద్ద చదువులు చదివించి అందరూ మెచ్చుకొనేలా చేయాలని కలలు గన్న కన్నతల్లి కొడుకును చంపిందంటే ఎవరు నమ్ముతారు?

కోర్టువారికి ముందుగా తెలియజేసిన స్వరూపగారి కథ ప్రకారం కిరణ్ డిగ్రీవరకు ఎంతో బుద్ధిగా పెరిగాడు. యూనివర్శిటి మెట్లు ఎక్కగానే డ్రింక నేర్చుకున్నాడు ఆ సొసైటీలో త్రాగుడొక పేషను డ్రింక్ తీసుకోకపోతే చిన్నతనం త్రాగుడు జూదం మనిషి పతనానికి దోహదమయ్యేవి కానీ నాగరికత సొసైటి హైక్లాస్ పేషన్ అనే పేర్లతో వాటకి అలవాటు పడుతున్నాడు కిరణ్ రెండు మూడుసార్లు సరదాగానే తీసుకున్నాడు తల్లి మందలింపుతో దారి కొచ్చాడు అయితే ఇదే అదననుకుని తన కొడుకును గెలిపించాలనే కుళ్ళు బుద్ధితో భార్గవ తండ్రి పరాంకుశంగారు కిరణ్‌ను మచ్చిక చేసుకుని కంప్లీట్ డ్రింకర్‌గ తయారు చేసాడు కిరణ్ దారి తప్పడానిక ముఖ్య కారకులు పరాంకుశం

కేవలం త్రాగుడుతోనే సరిపెట్టుకుంటె స్వరూపగారు ఇంతగా బాదపడేవారు కాదు కానీ కిరణ్ అమ్మాయిలతో తిరగడం సహించలేక పోయారు గతంలో తన భర్త ఆడపిల్లల జీవితాలతో ఆడుకునే రాక్షసుడు ఇప్పుడు ఆ బుద్ధులు కొడుక్కి వస్తున్నాయని కలత చెందింది

ఇక్కడొక అసలు విషయం చెప్పాలి

స్వరూపగారు చదువుకున్నప్పటి నుండి ఆశయాలకు అనుగుణంగా మసిలేవారు ఎక్కడ ఏ స్త్రీ హింసింపబడినా అలా జరగడానికి వీల్లేదని వాదించేవారు అందరూ ఎదురు తిరగాలన్నారు అలా చెప్పడమే కాకుండా ఆచరించి చూపేవారు అందుకు ఉదాహరణ తిరుగుబోతు భర్తను జైలుకు పంపడం తన కాళ్ళమీద తను నిలబడడం అదే పరిస్థితి తన కొడుక్కి కూడా రాకూడదని చాలాసార్లు మందలించింది కొడుకును ఓ దార్లోకి తీసుకురావాలని పాన్సుస్టోరు ఓపెన్ చేయించారు

అదే షాపులో సేల్సుగర్ల్‌గ పని చేసిన గాయత్రి విషయంలో అల్లరిగా ప్రవర్తించిన కొడుకును మందలించింది

ఇలా ఇన్ని రకాలుగా కొడుకు భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషి చేసిన స్వరూపగారు ఆ కొడుకునే హత్య చేసిందంటే ఎలా నమ్మడం

డిఫెన్సు లాయరు అడ్డు తగిలాడు

యువరానర్ తమ క్లయింటు స్వరూపగారిని శిక్షనుండి తప్పించాలని చాలా పెద్ద కట్టుకథ చెప్పారు అయితే చిన్న విషయం హత్య తనే చేసినట్లు ముద్దాయి ఒప్పుకున్నప్పుడు ఇంత వాదన అనవసరం అన్నాడు

హరిత మళ్లీ యువరానర్ ఇక్కడొక ముఖ్యమైన పాయింటు ఉంది అక్కడకు వెళ్ళిన ఇన్‌స్పెక్టర్‌గారిని కొన్ని ప్రశ్నలడిగేందుకు అనుమతి ఇవ్వవలసింది

ఇన్‌స్పెక్టర్ బోనులో నిలబడ్డాడు

ఇన్‌స్పెక్టరుగారూ హత్య జరుగుతుందని మీకు ఎవరు చెప్పారు మీరు వెళ్ళింతర్వాత అక్కడ మీరు గమనించిన విషయాలు ఏమిటి

సరిగ్గా తొమ్మిదిన్నర పది గంటలకు మధ్య ఒక స్త్రీ ఫోన్‌చేసి చెప్పింది ఫలానా షాపులో హత్య జరిగింది వెంటనే రమ్మని వెళ్లాను వెళ్లేసరికి స్వరూపగారి చేతిలో కత్తి ఉంది హత్యచేయబడిన వ్యక్తి రక్తపు మడుగులో ఉన్నాడు అక్కడే ఉన్న గాయత్రి అనే అమ్మాయికూడా చెప్పింది హత్య స్వరూపగారే చేసారని

ఇన్‌స్పెక్టర్‌గారూ అయితే హత్య చేసిన స్వరూపగారి బట్టల మీదగాని అక్కడే ఉన్న గాయత్రి మీదగాని రక్తపు మరకలుగానీ లేవన్నారు రక్తం చాలా వరకు చిమ్మిందని రిపోర్టులో రాసారు రక్తం చిమ్మింది రక్తపు మడుగులో హతుడున్నాడు కానీ ఎవరికీ ఒక్క రక్తపు బొట్టుకూడా అంటలేదు ఈజిట్ పాసిబుల్

ఇన్‌స్పెక్టర్ జవాబు చెప్పలేక పోయాడు

యువరానర్ ఇన్‌స్పెక్టరుగారు చెప్పినట్లు హత్య జరిగిన ప్రాంతంలో రక్తం చాలా వరకు చిమ్మింది కానీ ఎవరి బట్టలమీద అంటలేదు ఇలా జరగడానికి అవకాశం ఏమాత్రంలేదు పోతే హత్యజరిగింది వెంటనే రమ్మని ఎవరో స్త్రీ ఫోన్ చేసినట్లు చెప్పారు స్వరూపగారు ఫోన్ చేసారా? అక్కడే ఉన్న గాయత్రిగారు చేసారా అన్నదే ప్రశ్న

కోర్టు మర్నాడుకు వాయిదా పడింది (ఇంకా ఉంది)


చిరునవ్వుల మురిపాలవెల్లి
సోయగాలు నేసిన పోచంపల్లి
ఆప్కో
చేనేతలు
దాచిన దాగని అందాలు మీ సౌందర్యాలకు వేసిన
బంధాలు పోచంపల్లి చీరలు కట్టుకున్న కళ్లలో
కలవరింతలు రకరకాల డిజైన్ల పలకరింతలు.
చూపరుల ఊహల్లో పులకరింతలు పోచంపల్లి చీరలు.
APSHWCSL
ది ఆంధ్రప్రదేశ్
స్టేట్ హేండ్లూం వీవర్సు
కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
హైదరాబాద్-500029
kiron/apco/86

హైదరాబాద్ నోట్‌బుక్

చైతన్య కవితా వేదిక

ఫిబ్రవరిలో ఇద్దరు కర్నాటక రాష్ట్ర తెలుగు విద్వాంసులను కలుసుకున్నాను వారిలో ఒకరు డాక్టర్ తంగిరాల వెంకటసుబ్బారావు ఈయన బెంగళూరు విశ్వవిద్యాలయం జ్ఞానభారతిలో ఆచార్యులు రెండవవారు డాక్టర్ ఆర్ వి ఎస్ సుందరం ఈయన మైసూరు విశ్వవిద్యాలయం మానస గంగోత్రిలో ఆచార్యులు వీరిద్దరూ సంచాలకులుగా మంచి ఉద్యమ మొకటి ఆరంభించారు ఆ ఉద్యమం వివరాలు విన్న తరువాత చచ్చిన పెద లపైన చావనున్న పెద్దలపైన చేటిడు బురద విసరడం దొషేకదృక్కనే వదాన్ని సారకం చేయడం వంటి అసుర ప్రవృత్తి ప్రజలిన ఈ సమయంలో ఇంత మంచి పని తలపెట్టేవారూ ఉన్నారు సుమా దైవీ ప్రవృత్తికి ఇంకా ఉన్నది అనే ఊరట కలిగింది వారు ప్రారంభించిన ఉద్యమం పేరు చైతన్య కవితా వేదిక దాని లక్ష్యాలలో కొన్ని ఇవి (1) కులతత్త్వాలతో మత మౌఢ్యాలతో రాజకీయ కక్షలతో విదేశీయ బిక్షలతో చిన్నాభిన్నమై జీవం కోల్పోయిన తెలుగు కవితకు ప్రాణం పోయడం (2) యువతలో కవితా చేతన రగుల్కొల్పి 21వ శతాబ్దంలోకి నడిపించడం (3) ఉద్దండ కవిత్రయం నుంచి నిద్దుర వదలించే గద్దర్ వరకూ గల నవచైతన్యాన్ని పిండి సాహిత్య యాత్రలలో ప్రచారోపన్యాసాల ద్వారా తరుణ తరానికి పంచడం (4) ఆధునిక పరికరాలతో కవుల కమ్మని గళాల ధ్వనితరంగాలను పట్టి ప్రసారంచేసి ప్రజలను స్పందింపజేయడం (5) మహాకవుల రూప చిత్రాలను ముద్రించి అందరికి అందించి కవితారంగం మీద ఆసక్తిని పెంచడం (6) పద్యం గేయం వచన కవిత పల్లె పదం అనే బేదం లేకుండా సమచిత్తంతో సమస్త కవిత్వాన్ని సమాదరించి చైతన్య కవితాపత్రిక ద్వారా ఒక నివేదికను ఏర్పరచడం (7) కవితా వసంతం కవితా శరత్తుల పేరిట సాహిత్య పాఠశాలలు నిర్వహించి విశాలాంధ్రలో ప్రవాసాంధ్రుల్లో చైతన్య కవితా కేతనాలను ఎగురవేయడం (8) పోల్సర్ కవితలు పోస్టర్ కవితలు కార్డు కవితలు నోటీసు బోర్డు కవితలు ఇత్యాదుల ద్వారా యువతలో కవితాసక్తి పెంపొందించడం (9) కావ్యరాత్రి కవన విజయం భువన విజయం అష్టావధాన శతావధానాలు ఆశుకవిత్వం ద్వారా యువకుల తరంలో సాహిత్యాభిరుచిని కలిగించడం (10) మహాకవుల రచనల మూల ప్రతులనూ బిరుదులు సత్కారాలు గౌరవాలు ప్రతిబింబించే వస్తువులనూ భద్రపరిచే చైతన్య కవితా ప్రదర్శనాలయాన్ని స్థాపించడం దీనికి వార్షిక సభ్యులు ప్రత్యేక సభ్యులు జీవిత సభ్యులు పోషకులు అనే చతుర్వర్గం ఉంటుంది మొదటి ఇద్దరికి చైతన్య కవితా పత్రిక మాత్రమే అందుతుంది తర్వాతి ఇద్దరికీ పుస్తకాలు క్యాసెట్లతో సహా అన్నీ అందుతాయి కవులలాగే పరిశోధకులు చరిత్రకారులు విద్వాంసులు కూడ సంస్కృతికి మూలస్తంభాలు వారి విషయంలోను చైతన్య కవితా వేదిక మార్గదర్శినిగా వుండగలదని ఆశిస్తున్నాను రాష్ట్రేతరాంధ్రుల ఈ సదుద్యమం రాష్ట్రాంధ్రులకూ లాభదాయకం కాగలదని నమ్మినాను

డాక్టర్ నటరాజ రామకృష్ణ నుంచి బిరుద పలకం అందుకుంటున్న కుమారి జొన్నలగడ్డ అనూరాధ



బాలానందం మ్యాజిక్ స్కూలు నాల్గవ వార్షికోత్సవం -

ప్రఖ్యాత ఇంద్రజాలికులు ప్రొఫెసర్ బి వి పట్టాభిరాం డైరెక్టరుగా వున్న బాలానందం మ్యాజిక్ హిప్నాటిజం స్కూలు నాలవ వార్షికోత్సవం (నాల్గవ జట్టు స్నాతకోత్సవం ఐదవ జట్టు ప్రారంభోత్సవం) ఫిబ్రవరి 12న ఇందిరాప్రియదర్శిని ఆడిటోరియంలో జరిగినప్పుడు పలువురు బాలేంద్రజాలికులు తమ నైపుణ్యంతో ప్రేక్షకులను ముగ్ధులను చేశారు ఈ ఉత్సవానికి రిటైర్డ్ ఐ ఎ ఎస్ శ్రీ ఎన్ హెచ్ లక్ష్మిపతి అధ్యక్షతవహించారు నెహ్రూ బాలభవన్ డైరెక్టర్ శ్రీ బుద్దిగ సుబ్బరాయన్ సమయం దినపత్రిక అసోసియేటెడ్ ఎడిటర్ శ్రీ పన్యాల రంగనాథరావు ఆంధ్ర మహిళాసభ కార్యదర్శిని శ్రీమతి కె సుగుణమణి శ్రీ తిరుమల రామచంద్ర బాలానందం మ్యాజిక్ స్కూలులో శిక్షణపొంది యోగ్యతా పత్రాలు పుచ్చుకొన్న బాలబాలికలను ఆశీర్వదించారు ప్రొఫెసర్ పట్టాభిరాం తమ బాలానందం మ్యాజిక్ పాఠశాల ప్రపంచంలోనే మొట్టమొదటిదని బాణామతి శాతబడి వంటి మూఢ విశ్వాసాలను తొలగించడానికే తాము ఈ విద్యను బాలబాలికలకు నేర్పుతున్నామన్నారు ఈ పాఠశాల కన్వీనర్ శ్రీ వి సూరిబాబు బాలబాలికల మ్యాజిక్ ప్రదర్శనం వ్యాఖ్యాతగా వ్యవహరించారు

విద్యార్థుల మనస్సును కలుషితం చేస్తున్న రాజనీతిజ్ఞులు

స్వామి శ్రీ దయానంద సరస్వతిస్వామి శ్రీ చిన్మయానంద శిష్యులు గొప్ప సంస్కృతి విద్వాంసులు పత్రికా రచయితలు హృషీకేశంలో నివసిస్తారు దాదాపు ముప్పై సంవత్సరాలుగా భారతీయ తత్త్వశాస్త్రం బోధిస్తున్నారు ఆయన శిష్యులలో ఒకరు హైదరాబాదులో ఆర్ష విద్యాశ్రమం నిర్వహిస్తున్నారు స్వామిజీ పెక్కు వేదాంత గ్రంథాలు రచించారు ప్రస్తుత రాజకీయవాదులు విద్యార్థుల మనస్సులను పాడు చేస్తున్నారని స్వామిజీ ఆవేదన విశ్వవిద్యాలయాలు అధ్యయనానికి చింతనకు స్థానాలుగాని రాజకీయాలకు స్థానాలు కావు రాజకీయ నాయకులు విశ్వవిద్యాలయాలను తమ సిద్ధాంతానుయాయులను తయారు చేయడానికి తర్ఫీదు కేంద్రాలుగా ఉపయోగించుకుంటున్నంత వరకు విద్యార్థులకు విముక్తిలేదు రాజకీయ నాయకులు విద్యార్థులను తమ లక్ష్యాలకు వాడుకొని పాడు చేస్తున్నారు అని స్వామిజీ విచారం ప్రకటించారు భగవద్గీతలోని పది ముఖ్య శ్లోకాలు అనే విషయమై ఆయన జంటనగరాలలో ఫిబ్రవరి చివరి వారం పెక్కు ప్రసంగాలు చేశారు విద్యార్థులు రాజకీయ నాయకుల ఎత్తుగడలను గ్రహించి వారి వలలో పడక జాగ్రత్త వహించాలని